కారు గుర్తు కే
ఓటేద్దాం
జై తెలంగాణ! జై జై తెలంగాణ!

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
మహబూబ్‌నగర్ : fb.com/vaartha
PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
5-11-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 276 పేజీలు : 10+4 వెల : 8.00

కారు గుర్తు కే
ఓటేద్దాం
జై తెలంగాణ! జై జై తెలంగాణ!



# వరి కోతల వేళ.. కూలీల కొరత



## అందుబాటులో లేని యంత్రాలు

## భారీగా అద్దె పెంచిన యజమానులు

## ఆర్థిక భారంతో ఆందోళనలో అన్నదాతలు

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త :** తెలంగాణలో వానాకాలం వరి కోతలు జోరందుకున్నాయి. ప్రస్తుతం వరి పంట చేతికి రావడంతో రైతులు పొలాల్లో బిజీబిజీగా ఉన్నారు. అయితే ఆరుగాలం శ్రమించి పండించిన పంట కోతకు వచ్చే దశలో కూలీల కొరతతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పంట కోతకొచ్చిన వారం రోజులు అయినా కూలీలు దొరకడం లేదు. దీంతో వరి కోత యంత్రాలకు, కూలీలకు గిరాకీ పెరిగింది. సాధారణ వరి కోతల సమయంలోనే కూలీల కొరత ఉంటుండగా, ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వీరికి మరింత కొరత ఏర్పడింది. రాష్ట్రంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ వరి కోతలు కోయడానికి కూలీలు దొరకడం లేదు. ఒక్కో కూలీకి 400 రూపాయలు, దావత్ ఇస్తామన్నా కూలీలు వరి కోతలకు రావడం లేదు. మరికొన్ని ప్రాంతాల్లో కోతలకు ఒక్కో కూలి రోజుకు 600 రూపాయల నుండి 800 రూపాయల వరకూ అడుగుతున్నారు. అదే హార్వెస్టర్‌తో కోయించుదామనుకుంటే వాటికి విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ఈ డిమాండ్‌ను చూసి యంత్రాల యజమానులు కూడా వాటి అద్దె రేట్లను భారీగా పెంచేస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ విధంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో కూలీల కొరతతో ఇబ్బందులు పడుతుండగా, వరి చేలు కోసేందుకు వినియోగించే హార్వెస్టర్ యంత్రాలు కూడా అందుబాటులో లేకపోవడంతో నానా అవస్థలు పడుతున్నారు. దీనికి తగినట్లుగా కూలీల కొరత కారణంగా యంత్రాల యజమానులు కూడా అద్దె రేట్లు భారీగా పెంచారు. తమిళనాడు, పంజాబ్, హర్యానా, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి వరి కోతలకు హార్వెస్టర్లను తెప్పిస్తూ వరి కోతలు జరుపుతున్నారు. దీంతో గత ఏడాది కంటే పెంచి రేట్లు వసూలు చేస్తున్నారు. వారం రోజుల క్రితం వరి చేలు కోయడానికి యంత్రానికి గంటకు 1,800 రూపాయలు నుండి 2,000 రూపాయల వరకూ తీసుకున్నారు. రాష్ట్రంలో వరి కోతలు జోరందుకోవడంతో వాటికి డిమాండ్ ఏర్పడి ప్రస్తుతం వరి కోయడానికి గంటకు 2,200 రూపాయల నుండి 2,800 రూపాయల వరకూ పెంచి వసూలు చేస్తున్నారు. అదే బురదతో కూడిన భూముల్లో గంటకు 3,500 రూపాయల నుండి 4 వేల రూపాయల వరకూ అవకాశాన్ని బట్టి వరి కోత యంత్రాలకు అద్దె తీసుకుంటున్నారు. గత ఏడాది 2,600 రూపాయల నుండి 2,800 రూపాయల వరకూ వరి కోత యంత్రానికి వసూలు చేశారు. సాధారణంగా కోత దశలో ఉన్న పంట పొలాలు పొడిగా ఉంటే హార్వెస్టర్‌కు గంటకు 2,200 రూపాయల లెక్కన ఎకరా విస్తీర్ణాన్ని దాదాపు 1.20 గంటల్లో కోస్తున్నాయి. అదే బురదమయంగా ఉన్న తడి పొలాల్లో చైన్ మిషన్ ట్రాక్ మిషన్, ఫోర్ వీలర్ సాయంతో గంటకు సుమారు 3,500 రూపాయల లెక్కన ఎకరా విస్తీర్ణాన్ని దాదాపు 1.30 గంటల సమయానికి పైగా నూర్పిడి జరుగుతోంది. డీజిల్ ధరలు, డ్రైవర్ల జీతాలు పెరగడంతో అద్దె పెంచ తప్పడం లేదని యంత్రాల యజమానులు చెబుతున్నారు. దీంతో కొందరు రైతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి సొంతంగా కోతలు కోసుకుంటున్నారు. దీంతో మరింత భారంగా తయారైందని రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోంది.

# 'నీళ్లు అడిగాం.. పొగ కాదు!'

## ఆప్ ప్రభుత్వంపై హర్యానా మంత్రి విసుర్లు

**చండీగఢ్, నవంబరు 4:** దేశ రాజధాని ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో వాయు కాలుష్యం తీవ్ర స్థాయికి చేరుకుంది. పంట వ్యర్థాలను తగుల బెట్టడం వంటి ఘటనలు పరిస్థితిని మరింత దిగజార్చుతున్నాయి. అయితే ఈ వ్యవహారం కాస్త ఆయా రాష్ట్రాల మధ్య వాదోపవాదాలకు కారణమవుతోంది. తాము పంజాబ్ నుంచి నీళ్లు అడిగామని, పంట వ్యర్థాల పొగ కాదంటూ హర్యానా మంత్రి జైప్రకాశ్ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. మరోవైపు ఆప్ నేతలు ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గత మూడు రోజుల్లో పంజాబ్‌తో పోలిస్తే తమ రాష్ట్రంలోనే అతి తక్కువ పంట వ్యర్థాల దహనం ఘటనలు నమోదైనట్లు హర్యానా వ్యవసాయ మంత్రి జైప్రకాశ్ తెలిపారు. ఆప్ అధినేత, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌ల నుంచి తాము నీళ్లను అడిగామని, పంట వ్యర్థాల పొగకాదని పేర్కొ న్నారు. మంత్రి ఉటంకించిన వివరాల ప్రకారం నవంబరు 1,2,3వ తేదీల్లో పంజాబ్‌లో మొత్తంగా 5,140 పంట వ్యర్థాల దహనం ఘటనలు నమోదు కాగా, హర్యానాలో కేవలం 175గా ఉన్నాయి. మంత్రి జైప్రకాశ్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆప్ ఆరోపించింది. 52 అత్యంత కాలుష్య భరిత జిల్లాల్లో 20 హర్యానాలోనే ఉన్నాయని, అయినప్పటికీ మనోహర్‌లాల్ ఖట్టర్ పంజాబ్‌పై నిందలు వేస్తోందని ఆప్ పంజాబ్ ప్రతినిధి నీల్ గార్గ్ విమర్శించారు.

# నామినేషన్ పత్రాలపై ఆలయంలో సంతకాలు

- కోనాయిపల్లి వెంకటేశ్వరుని సన్నిధిలో సిఎం కెసిఆర్ ప్రత్యేక పూజలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం కొనాయిపల్లిలో సెంట్‌మెంట్ అలయం శ్రీ వెంకటేశ్వర స్వామిని సిఎం కెసిఆర్ శనివారం దర్శించుకున్నారు. ఎర్రవెల్లి ఫాం హౌస్ నుంచి రోడ్డు మార్గన కొనాయిపల్లి వెంకటేశ్వర స్వామి అలయానికి చేరుకున్న సిఎం కెసిఆర్‌కు వేదాపండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అలయంలో గజ్వేల్, కామారెడ్డి నామినేషన్ పత్రాలను స్వామి వారి పాదాల ఎదుట పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదాపండితుల ఆశీర్వాదం తీసుకొని నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు.

ఈనెల 9న సిఎం కెసిఆర్ గజ్వేల్‌తో పాటు కామారెడ్డిలో నామినేషన్ పత్రాలు దాఖలు చేయనున్నారు. అలాగే మంత్రి తన్నీరు హరీష్‌రావు సైతం తన నామినేషన్ పత్రాలను స్వామి వారి పాదాల ఎదుట పెట్టి ప్రత్యేక పూజలు చేయించారు. మంత్రి హరీష్‌రావు సైతం ఈనెల 9న సిద్దిపేటలో తన నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నారు. కాగా సిఎం కెసిఆర్ 1985 నుంచి నేటి వరకు ఎక్కడ నామినేషన్ వేసిన కొనాయిపల్లి వెంకటేశ్వర స్వామి అలయంలో నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాతనే నామినేషన్ దాఖలు చేయడం అనవాయితీగా వస్తుంది. అయన వెంటన ఎంపి జి.సంతోష్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, ప్రభుత్వ సలహాదారులు వేణుగోపాలచారి, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సిద్దిపేట పట్టణ బిఅర్ఎస్ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటకకు తెలంగాణ పత్తి రైతుల క్యూ

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త :** కర్ణాటకలో పత్తి ధరలు అధికంగా పలుకుతుండడంతో తెలంగాణలోని పలువురు రైతులు ఆ రాష్ట్రానికి క్యూ కడుతున్నారు. రాష్ట్రంలో పత్తి ధర తక్కువగా ఉండటంతో కర్నాటకకు తలిస్తున్నారు. రాయచూర్ తదితర ప్రాంతాల్లో పత్తి ధర క్వింటాలుకు 7,800 రూపాయల నుండి 8,200 రూపాయల వరకూ ధర పలుకుతోంది. దీంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల రైతులు పత్తిని ఆయా ప్రాంతాలకు తీసుకెళ్లి అక్కడే అమ్ముకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. కాగా పత్తి చేతికి రావడంతో రైతులు దాన్ని అమ్ముకునందుకు కాటన్, జిన్నింగ్ మిల్లులను ఆశ్రయిస్తున్నారు. దీంతో వ్యాపారులు రేట్లు తగ్గించేశారు. దసరా పండగ ముందు పత్తి ధర క్వింటాలుకు 7 వేల రూపాయల లోపే పలికింది. గత వారం రోజులుగా 7 వేల నుండి 7,200 రూపాయల వరకూ పత్తి వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. తాజాగా క్వింటాలుకు మరో 170 రూపాయలు తగ్గించారని రైతులు వాపోతున్నారు. పెద్ద మొత్తంలో పంట దిగుబడి తగ్గడంతో గతం కన్నా పత్తి ధర పెరుగుతుందని ఆశించిన రైతులకు అంతకన్నా తక్కువ ధరలకు పడిపోవడంతో ఆందోళన చెందు తున్నారు. ఈ నేపథ్యంలో కర్ణాటకకు పలువురు రైతులు పత్తిని తరించి అమ్ముకుంటున్నారు.

# బిజెపి, బిఆర్ఎస్ ఎప్పటికీ ఒక్కటి కాదు

## కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్



**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త :** బిజెపి, బిఆర్ఎస్ ఎప్పటికీ ఒక్కటి కాదని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ అన్నారు. శనివారం ఒక హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. భారత్‌లో జరుగుతున్న క్రికెట్ వరల్డ్ కప్‌లో టీం ఇండియా అద్భుతంగా ఆడుతుందని, అదేవిధంగా తెలంగాణ ఎన్నికల సందర్భంగా తనను బ్యాట్స్‌మెన్స్‌గా అధిష్టానం పంపిచిందన్నారు. చత్తీస్‌ఘడ్, రాజస్థాన్‌లో కాంగ్రెస్ ఎంతో దోచుకుందన్నారు. రాజస్థాన్ సచివాలయంలో రూ.కోట్ల రూపాయలు, కిలోల కొద్ది బంగారం దొరికిందన్నారు. ఎన్నికల కోసం విదేశాల నుంచి డబ్బులు తెప్పిస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎలాగైన గెలవాలని ప్రయత్నాలు చేస్తుందన్నారు. మహాదేవ్ యాప్ పేరుతో కాంగ్రెస్ అవకతవకలకు పాల్పడుతుందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలు వర్కవుట్ కావడం లేదన్నారు. అబద్ధపు కాంగ్రెస్, అబద్ధపు గ్యారెంటీలు అన్నారు. తెలంగాణ ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ ఆలస్యం చేయడం వల్ల ఎంతో మంది మరణించారన్నారు. పార్లమెంటులో సోనియా, కాంగ్రెస్ నేతలు ఎలా వ్యవహరించారో నాకు తెలుసునన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ మంచి చేస్తారని అనుకుంటే ఆయన కూడా నిరుద్యోగులను మోసం చేశారన్నారు. 10 సంవత్సరాల తరువాత ఇప్పుడు పార్టీ పేరు మార్చి దేశ రాజకీయాలోన్లకి రావాలని చూస్తున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు బిగ్గెస్ట్ ఇంజనీరింగ్ బ్లండర్ అన్నారు. రాష్ట్ర పబ్లిక్, సీర్వస్ కమిషన్ పరివార్ సర్వీస్ కమిషన్‌గా మార్చారన్నారు.

# నేటి నుంచి ఎంఇడి, ఎంపిఇడి కౌన్సెలింగ్

## 8 వరకు దరఖాస్తుల స్వీకరణ

## 9 నుంచి 11 వరు వెబ్ ఆప్షన్లు

## సిపిజిఇటి కన్వీనర్ పాండురంగారెడ్డి

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లోని పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్ పీజీఎంట్రన్స్ టెస్ట్(సీపీజీఈటీ)-2023కు సంబంధించి ఎంఈడీ, ఎంపీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నేటి(ఆదివారం) నుంచి కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. దరఖాస్తులను ఈ నెల 8 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు సీపీజీఈటీ-2023 కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9 నుంచి 11 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. 11న వెబ్ ఆప్షన్లకు ఎడిట్ సౌకర్యం కల్పించారు. ఈ నెల 15న సీట్ల కేటాయింపు చేపడతారు. సీటు పొందిన వారు ఈ నెల 18 వరకు కాలేజీల్లో చేరడానికి అవకాశం కల్పించినట్టు ప్రకటనలో తెలిపారు.





# గాంధీభవన్‌పై పోలీసుల దాడి

## కెసిఆర్‌పై వ్యతిరేక నినాదాల ప్రచార వాహనం సీజ్

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ ప్రధాన పార్టీ కార్యాలయం గాంధీభవన్‌పై పోలీసులు శనివారం రాత్రి పెద్దసంఖ్యలో దాడిచేసి ప్రచారవాహనాలను సీజ్‌చేసి తీసుకెళ్లారు. గాంధీభవన్ ప్రాంగణంలో గులాబి రంగులో అంబాసిడార్ కారుపై బైబై కెసిఆర్ అంటూ నినాదాలతో ప్రదర్శకు పెట్టారు. గాంధీభవన్ ఉన్న కాంగ్రెస్ ప్రచారవాహనాలను కూడా ఆ వాహనంతో పాటు తీసుకెళ్ళారు. గాంధీభవన్ లోకి పెద్దసంఖ్యలో పోలీసులు దౌర్జన్యంగా చొచ్చుకొచ్చారని కాంగ్రెస్ నాయకులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. గాంధీభవన్ సిబ్బంది మొత్తం వెళ్లిపోయాక పోలీసులు అక్కడికి చేరుకున్నారు. పోలీసులు అక్కడికి చేరుకోవడంతో కొంత మంది గాంధీభవన్ సిబ్బంది వారిని లోనికి రాకుండా అడ్డుపడినారు. అయితే వీరి సంఖ్యాబలం తక్కువగా వుండటంతో పోలీసుల పని సులువైంది.

గాంధీభవన్‌లోకి పోలీసులు దౌర్జన్యంగా రావడం కిరన్‌కుమార్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. పోలీసులు బిఆర్ఎస్‌కు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో నుంచి తీసుకెళ్ళిన వాహానాలను వెంటనే అక్కడి తీసుకొని రావాలని కోరారు. లేకపోతే తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

# జనవరి 21న సి టెట్ పరీక్ష

## 23 వరకు దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** కేంద్రీయ విద్యాలయాలతోపాటు.. సీబీఎస్ఈ స్కూల్స్‌లో ఉపాధ్యాయుల నియామకం కోసం నిర్వహించే సెంట్రల్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(సీటెట్) పరీక్షను వచ్చే ఏడాది జనవరి 21న నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 23 వరకు స్వీకరించనున్నట్టు సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) ప్రకటించింది. సీటెట్ 18వ ఎడిషన్‌కు సంబంధించిన పరీక్షను జనవరి 21న నిర్వహించాలని నిర్ణయించినట్టు ప్రకటించింది. ఇందుకు సంబంధించిన వివరాలను సీటెట్ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరచినట్టు సీబీఎస్ఈ ప్రకటించింది. దేశవ్యాప్తంగా 20 భాషలోలన 135 నగరాల్లో సీటెట్ పరీక్షను నిర్వహించనున్నారు. సీటెట్ 18వ ఎడిషన్‌కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని వెబ్‌సైట్‌లో పొందుపరచినట్టు ప్రకటించింది. సిలబస్, లాంగ్వేజెస్, ఎలిజిబిలిటీ క్రైటీరియా, పరీక్ష ఫీజు వివరాలు, పరీక్ష కేంద్రాలు, ముఖ్యమైన తేదిలను వెబ్‌సైట్‌లో పొందుపరిచామని.. అభ్యర్థులు వెబ్‌సైట్‌ను చూసి దరఖాస్తులను అప్‌లోడ్ చేసుకోవాలని సీబీఎస్ఈ సూచించింది.

# కాళేశ్వరం వల్ల కెసిఆర్ కుటుంబానికే ప్రయోజనం

## పాత ప్రాజెక్టుకే రీడిజైన్

## సిఎల్‌పి లీడర్ మల్లు భట్టి విక్రమార్క

**ముదిగొండ, నవంబరు 4, ప్రభాతవార్త:** కాళేశ్వరం ఇంజినీరింగ్ అద్భుతమని, ఇంజినీరింగ్ మార్వెల్ అని, ప్రపంచవ్యాప్తంగా ప్రజలు వచ్చి చూడాలని బిఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలు చెప్పిందని ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండల పరిధిలోని ధనియాలగూడెంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క అన్నారు. కాళేశ్వరం డిజైన్ సక్రమంగా లేదని, నిర్మాణంలో అవకతవకలతో జరుగుతున్నదని కాంగ్రెస్ పార్టీ ముందుగానే చెప్పిందన్నారు. కాంగ్రెస్ చెప్పినట్లుగానే కాళేశ్వరం ప్లానింగ్, డిజైనింగ్, మెయింటెనెన్స్ క్వాలిటీ లోపభూయిష్టంగా ఉందని నేషనల్ సెప్టీ డ్యామ్ అథార్టీ నివేదిక ఇవ్వడం నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలో చేపట్టిన ప్రాణహిత చేవెళ్ల డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ సుజల స్రవంతి ప్రాజెక్టు సరైంది. దాన్ని అలాగే కొనసాగిస్తే రాష్ట్రానికి మేలు జరిగి ఉండేది. ఇంజినీరింగ్ అధికారులు చెప్పిన ముఖ్యమంత్రి వినకుండా వారి పనిని వారిని చేసుకొనివ్వని ఫలితమే కాళేశ్వరం కుంగుబాటని అన్నారు. రీడిజైన్ చేసి రూ. లక్ష కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం అదనంగా ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేదన్నారు.

కాళేశ్వరం రాష్ట్రానికి గుది బండగాద మారుతుందని కాంగ్రెస్ చెబితే రాజకీయం చేస్తున్నారని కాంగ్రెస్ మీద ఆరోపణలు చేశారు. మీడియాను వెళ్ళనివ్వలేదని భట్టి అన్నారు. మేడిగడ్డ నిర్మాణ విషయంలో నేషనల్ సేఫ్టీ డ్యావ అథార్టీ అధికారులు 20 అంశాలపై వివరాలు కోరగా 11అంశాలను మాత్రమే ఇచ్చి మిగతా వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు దాస్తున్నదన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుకు ఈ రాష్ట్రప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహించాలన్నారు. కాళేశ్వరం కుంగుబాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు దాని నిర్మా కాంట్రాక్టు సంస్థ కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. సెంట్రల్ విజిలెన్స్ మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు ఘటనపై వెంటనే స్పందించి బాధ్యతగా సమగ్ర విచారణ చేయాలన్నారు



శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

# టి.నాబ్‌కు చిక్కిన హాష్‌ఆయిల్ స్మగ్లర్

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త :** నగరంలో మరోసారి హాష్ ఆయిల్ విక్రయం వెలుగు చూసింది. తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) ఏర్పాటయ్యాక వరుస దాడుల నేపథ్యంలో కొంతకాలంగా పత్తా లేకుండా పోయిన హాష్ ఆయిల్ స్మగ్లర్లు మరోసారి గోల్‌మాల్ కార్యకలాపాలకు దిగారు. ఈ క్రమంలో మరో స్మగ్లర్ పట్టుబడ్డాడు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి 82 చిన్నసైజ్ బాటిళ్లలో వుంచిన హాష్ ఆయిల్‌ను, ఒక సెల్‌ఫోన్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టి.నాబ్ ఎస్‌పి గుమ్మి చక్రవర్తి శనివారం మీడియాకు వెల్లడించారు. ఎపిలోని గుంటూరు జిల్లా పెదకాకాని ప్రాంతానికి చెందిన రెడ్డిబత్తుల జగదీష్ రెడ్డి (30) కొంత కాలంగా నగరంలోని మాదాపూర్‌లో వుంటూ ప్రైవేటు ఉద్యోగం చేయసాగాడు. అయితే ఇందులో పెద్దగా లాభాలు లేకపోవడంతో ఇతను దారితప్పి హాష్ ఆయిల్ స్మగ్లర్‌గా మారాడు. ఎపిలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో తనకు తెలిసిన స్మగ్లర్ నుంచి తక్కువ ధరకు హాష్ ఆయిల్ కొంటూ దానిని హైదరాబాద్‌కు తరలించి ఇక్కడ చిన్నసైజ్ బాటిళ్లలో నింపి ఎక్కువ ధరకు బాగా నమ్మకంగా వుండే వ్యక్తులకు అమ్మ సాగాడు. కాగా ఇతని గురించి పక్కా సమాచారం అందుకున్న టి.నాబ్ అధికారులు శుక్రవారం రాత్రి జూబ్లీహిల్స్ వద్ద కాపుకాయగా 82 హాష్ ఆయిల్ బాటిళ్లతో వచ్చిన రెడ్డిబత్తుల జగదీష్‌రెడ్డి దొరికిపోయాడు. నిందితుడి వద్ద ఒక సెల్‌ఫోన్‌ను కూడా జప్తు చేసి, తదుపరి విచారణ కోసం జూబ్లీహిల్స్ పోలీసులకు అప్పగించారు. టి.నాబ్ ఇన్‌స్పెక్టర్ రమేష్‌రెడ్డి నేతృత్వంలో ఈ దాడులు జరిగాయి.



హాష్ ఆయిల్ బాటిళ్లతో టి.నాబ్‌కు చిక్కిన నిందితుడు

# కెసిఆర్ డిజైన్ వల్లే మేడిగడ్డ కుంగుబాటు

## బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్

## కాళేశ్వరం ప్రాజెక్టులో భారీదోపిడీలు

## 25 మందితో బిఎస్పీ మూడో జాబితా

**హైదరాబాద్ (నాంపల్లి), నవంబరు 4, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కెజిఆర్ చీఫ్ ఇంజనీర్‌లా అన్నీ తానై కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ నైపుణ్యం, భారీ దోపిడీలో, నాసిరకంగా కట్టడం వల్లే మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయాయని బహుజన్ సమాజ్ పార్టీ బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. బిఎస్పీ రాష్ట్ర కార్యాలయంలోని శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడిమా సమావేశంలో సదరు కాళేశ్వరం ప్రాజెక్టు ప్లానింగ్, డిజైన్, క్వాలిటీ కంట్రోల్, ఆపరేషన్ మెయింటెనెన్స్‌లలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని, నాసిరకంగా కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి లక్షలకోట్ల ప్రజాధనాన్ని గంగపాలు చేశారని ఆవేదన వ్యక్తపరిచారు. కాంట్రాక్టుల్లో కమిషన్లపై కెసిఆర్ కక్కుర్తితో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు రీడిజైన్ చేసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను ఎడారిగా మార్చారని, లక్షకోట్లు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌లో అప్పుతెచ్చి ప్రజాధనాన్ని లూటీ చేశారని దుయ్యబట్టారు.

ఈ సందర్భంగా విడుదల చేసిన 25మందితో కూడిన బిఎస్పీ అభ్యర్థుల జాబితాలో మహేశ్వరం కొత్త మనోహర్‌రెడ్డి; చెన్నూర్ ఎస్సీ డా. దాసారపు శ్రీనివాస్; ఆదిలాబాద్ ఉయక ఇందిర; ఆర్మూర్ గండికోట రాజన్న; నిజామాబాద్ రూరల్ మటమాల శేఖర్; బాల్కొండ పల్లికొండ నర్సయ్య; కరీంనగర్ నల్లాల శ్రీనివాస్; హుస్నాబాద్ పెద్దోళ్ల శ్రీనివాస్‌యాదవ్; నర్సాపూర్ కుతాడి నర్సింహులు; సంగారెడ్డి పల్పనూరి శేఖర్; మేడ్చల్ మల్లేపోగు విజయరాజు; కుత్బుల్లాపూర్ మహ్మద్ ఇమ్రాఅహ్మద్; ఎల్‌బినగర్ గువ్వసాయి రామకృష్ణ ముదిరాజ్; రాజేంద్రనగర్ రాచమల్లు జయసింహా (రివైజ్డ్); అంబర్‌పేట ప్రొఫెసర్ అన్వం ఖాన్ (రివైజ్డ్); కార్వాన్ ఆలేపు అంజయ్య; గోషామహాల్ మహ్మద్ కైరుద్దీన్ అహ్మద్; నారాయణ్‌పేట బొడిగెల శ్రీనివాస్; జడ్చర్ల శివ వుల్కుందఖర్; అలంపూర్ ఎస్సీ మాకుల చెన్నకేశవరావు; పరకాల ఆముదాలపల్లి నరేష్‌గౌడ్; భూపాలపల్లి గజ్జి జితేందర్‌యాదవ్; ఖమ్మం అయితగాని శ్రీనివాస్‌గౌడ్; సత్తుపల్లి ఎస్సీ సీలం వెంకటేశ్వరరావు; నారాయణ్‌ఖేడ్ మహ్మద్ అలావుద్దీన్ పటేల్ లు ఉన్నారు. ఇప్పటివరకు ప్రకటించిన మొత్తం 87 స్థానాల్లో సామాజిక వర్గాల వారీగా : జనరల్ 59; ఎస్సీలు 17; ఎస్టీలు 11 ఉన్నాయి. అందులో ఎస్సీ వర్గాలకు 32 స్థానాలు కేటాయించగా బిసి వర్గాలకు 33 స్థానాలు; ఎస్టీ 13, జనరల్ 4స్థానాలు, మైనార్టీ 5 స్థానాలున్నాయి. త్వరలో మరో 32 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించనున్నట్లు డా. ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ వెల్లడించారు.





మీడియా సమావేశంలో మాట్లాడుతన్న డా. ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ తదితరులు

### వచ్చే ఎన్నికల్లో కెసిఆర్‌ను పోటీకి అనర్హుడిగా ప్రకటించాలి

2018 ఎన్నికల్లో కెసిఆర్ దాఖలు చేసిన అఫిడవిట్‌లో కోటి రూపాయలకు పైగా ఆస్తులు ఉన్నట్లు చూపారు కానీ ఎర్రవల్లిలో తన పేరుపై ఉన్న భూముల వివరాలను ఎన్నికల అఫిడవిట్‌లో చూపకుండా ఉద్దేశపూర్వకంగా దాచారని, ఇలా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన కెసిఆర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసి తెలంగాణ శాసనసభకు నవంబరు 30 జరిగే ఎన్నికల్లో పోటీచేయకుండా అనర్హుడిగా ప్రకటించాలని కోరుతూ బిఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. ఈ మేరకు శనివారం కేంద్ర ఎన్నికల సంఘానికి ఆయన ఫిర్యాదు చేశారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951 ఉల్లంఘించినందుకు చట్టపరంగా కెసిఆర్‌పై చర్యలు తీసుకోవాలని ప్రవీణ్‌కుమార్ కోరారు.

అన్ని రకాల BIS HUID 916 బంగారు ఆభరణాల తరుగుపై FLAT 50% CMR శుభ ధంతేరస్ వేడుకలు

# వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

అన్ని రకాల BIS HUID 916 బంగారు ఆభరణాల తరుగుపై FLAT 50% CMR శుభ ధంతేరస్ వేడుకలు

epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

5-11-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 276 పేజీలు : 10+4 వెల : 8.00





తెలంగాణ రాష్ట్రసమితి పుట్టిననాటి నుంచి ఏదోఒక వివాద అంశం ఎన్నికల అస్త్రంగా మారింది. బీడీకట్టపై పుర్రెగుర్తును కూడా ముఖ్యమంత్రి కల్వకుంట్లచంద్రశేఖర్‌రావును ఇరుకునపెట్టేందుకు విరివిగా ఉపయోగించారు. ఇపుడురాహుల్‌గాంధీ మేడిగడ్డ బ్యారేజీపై ఉన్న ఎక్స్‌పాన్షన్ జాయింట్‌ను చూపిబ్రిడ్జీలో గ్యాప్‌లు వున్నాయని భయపెడుతున్నారు. ప్రతిబిడ్జీకి ఉష్ణోగ్రత సంకోచ వ్యాకోచాలకోసం ఇలాంటి గ్యాప్‌లుంటాయి. రైలు పట్టాల మధ్య కూడా గ్యాప్ వుంటుంది. తెలంగాణ ప్రభుత్వం కూడా స్వతంత్ర సంస్థచేత నిష్పాక్షికంగా కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంపరిధిలోని డ్యామ్‌ల సేఫ్టీపై విచారణ చేయించాలి. మేడిగడ్డ నదిలో వుంది కాబట్టి అది కుంగినాకూలినా ప్రమాదం తీవ్రత తక్కువగా వుంటుంది. కానీ మైదానా ప్రాంతాల్లో కాళేశ్వరం ఆధారితంగా నిర్మించిన మల్లన్న సాగర్, కొండపోచమ్మ, రంగనాయకీసాగర్, బస్వాపూర్ అన్నపూర్ణ రిజర్వాయర్లు మేకమేడల్లా కూలిపోతే 1970దశకంలో దివిసీమ ఉప్పెన కంటే భయంకరమైన దృశ్యాలు ఆవిష్కరించే అవకాశం వుంటుంది. అంతర్జాతీయస్థాయి నిపుణులతో ఏరాజకీయాలను ప్రభావితం చేయని వారితో కెసిఆర్ పాలనలో నిర్మించిన డ్యామ్‌ల భద్రతను మదింపు చేయాలినఅవసరం ఎంతైనా వుంది. తెలంగాణలో పున్నమి వేళలో రాత్రులు ప్రయాణిస్తున్నపుడు ఎటుచూస్తే అటూ నేలపైనే చంద్రబింబం కనపడుతూ మనతో సమానంగా ప్రయాణం చేసింది. రోడ్డుకు ఇరువైపులా జలకళతో సంతరించడంతో ఆకాశంలో నక్షత్రాలమధ్య ప్రయాణం చేసిన అనుభూతి చెందేలా గత పదేళ్లలో మార్పువచ్చింది. తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఆకాశం దించాడు నెలవంకను తుంచి భూమి సిగలో ఉంచాడు. కానీ నాణ్యత విషయంలో ప్రజలకు జవాబుదారితనంతో ఇప్పుడు సమాధానం చేప్పుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. బిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ బిఆర్ఎస్ వర్సెస్ బిజెపి బిఆర్ఎస్ వర్సెస్ బిఎస్‌పిగా ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు రాజకీయ వస్తువుగా చేయడం కూడా తగదు.

# రాజకీయ వివాదంగా మారిన కాళేశ్వరం

భాగ్యనగర్ భాస్కర్ కుమార్

"నిప్పు రగలి రేగుజ్వాల నీళ్ల వల్ల ఆరును నీళ్లలోనే జ్వాలా రేగా నిప్పు ఎటుల ఆరును" దాశరథి అన్నట్లుగా ఏ నీళ్ల ఓట్లు రాల్చుతాయనుకొన్నామో అదే ఇప్పుడు అధికార పార్టీకి గుదిబండగా మారింది. తెలంగాణ శాసనసభ ఎన్నికల వేళ మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి, అన్నారంపై బుంగ వదంతులు రాజకీయ వివాదంగా అవతరించి ప్రతిపక్షపార్టీలకు విమర్శనాస్త్రంగా మారింది. ప్రభుత్వ అవినీతికి ఇదే ప్రబల నిదర్శనం అంటూ ఎత్తి చూపుతుండటంతో అధికార బిఆర్ఎస్‌ను అనిశ్చితికి గురిచేస్తున్నది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మేడిగడ్డ బ్యారేజీ సందర్శించడంతో రాజకీయంగా జాతీయస్థాయిలో ప్రాధాన్యత ఏర్పడింది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ఏటిఎం మిషన్ పేరుతో కాంగ్రెస్ వినూత్న ప్రచారం చేపడుతూ ప్రజల్లోకి వెళ్లుతున్నది. కేంద్ర డ్యాం సేఫ్టీ అధికారులు మరోవైపు బ్యారేజీలో నీళ్లు నింపితే ప్రమాదం అంటూ హెచ్చరించింది. ప్లానింగ్, డిజైనింగ్, క్వాల్టీ, మేయిటనెన్స్ లోపాలు వున్నాయని కేంద్ర డ్యాం సేఫ్టీవింగ్ వెల్లడించింది. కాళేశ్వరం బారేజి ఏ మేరకు ఓటరును ప్రభావితం చేస్తాయనే అంశంపై అధికార ప్రతిపక్ష పార్టీలలో బెంగపట్టుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్ల గత ఐదేళ్ల తెలంగాణ భూభాగాన్ని తడిపిందనడంలో అతిశయోక్తి లేదు. వేసవిలో నీటిఎద్దడి తలెత్తకుండా చేసింది. కేంద్రప్రభుత్వం 1960దశకంలో డిక్లేర్ చేసిన కరవుపీడిత ప్రాంతాలు కూడా భూమికి పచ్చాని రంగేసినట్లు అని సంతోషంతో పాడుకున్నాయి. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ మేడిగడ్డ బ్యారేజితో ముగిసిపోకుండా అన్నారం సర్వసతి బ్యారేజి వద్ద బుంగ పడటంతో ఇపుడు ప్రజలు కూడా ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు నిజమేమో అని ఆలోచనలో పడ్డట్టుంది. మేడిగడ్డ మేడిపండుగా మారింది. తెలంగాణ ప్రభుత్వం బ్యారేజి నిర్మాణంలో రికార్డుల కోసం పాకులాడింది నాణ్యతా ప్రమాణాల విషయంలో ఉదాసీనంగా వ్యవహరించడంతో 20వ నెంబర్ పిల్లరు ఏడున్నర ఫీట్లవరకు కుంగిపోయి ప్రాజెక్టు భవిష్యత్‌పై నీలినీడలు ఆవరించాయి. మేడిగడ్డలో 25583 క్యూబిక్ మీటర్ల సిమెంటు పనులు ఒక్కరోజులో ఏ మాత్రం ఆగకుండా చేశామని ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు గొప్పలు చెప్పుకున్నారు కానీ, నాణ్యతా ప్రమాణాలకు భంగం వాటిల్లే పరిస్థితులు ముందుముందు తలెత్తే అవకాశం వుందా? అని చూసుకోలేదు. పిల్లరు కుంగుతున్నతీరు పరిశీలిస్తే అది మొత్తం కూడా కుంగి కూలిపోతుందేమో!? అనే అనుమానం వ్యక్తం అవుతుంది. అక్టోబర్ 21 తేదీన ఐదుఅడుగులు కుంగిన పిల్లరు తెల్లవారే వరకు ఆరు అడుగులవరకు కుంగింది. ఇలా రోజురోజుకు కుంగిపోతూనే వుంది. గోదావరినదిలో ఉప్పొంగే ప్రవాహాలను తట్టుకొని నిలబడే బీమ్‌లు, యాంకర్లు అదనపు మద్దతు కలిగించే సెకంట్ పైలింగ్ సరిగా నిర్మించకపోవడంతో ప్రాజెక్టు



పునాదులు లోపభూయిష్టంగా మారినట్లు నిర్మాణరంగం నిపుణులు భావిస్తున్నారు. బ్యారేజి పునాది పరిమియబుల్ (కప్ప చర్మం వలే ద్రవాలను అనుమతించురీతిలో) నిర్మాణం చేశారు. దీని కోసం ఎగువ ప్రవాహంలో దిగువ ప్రవాహంలో చేపట్టాల్సిన సాంకేతిక జాగ్రత్తలు తీసుకోలేదని ఈ కారణంగానే ఇసుక కొట్టుకొనిపోయి పీయర్స్ పగుళ్లుపడి ధ్వంసం అయినాయని నిపుణుల అభిప్రాయపడుతున్నారు. 20వ పిల్లరు స్ట్రక్చర్ డెక్ భాగాలుగా విడిపోతున్నట్లు తెలుస్తోంది. ఇనుప రాడ్లు సపోర్టు వేయకపోతే ఈపాటికి పీయర్ కూలిపోయి వుండేది. పీయర్ పొడుగున భారీ పగుళ్లుఏర్పడటంతో అక్కడ ఉన్న స్ట్రక్చర్ అంతాకూడా వీడిపోతుందని ఎప్పుడు ఏమవుతుందో అనే ఆందోళనలో ఇంజనీర్లు ఉన్నట్లు సమాచారం. 15 నుంచి 22 పియర్స్ వరకు క్రస్ట్‌గేట్లు కూడా దెబ్బతినే అవకాశాలున్నాయని నిపుణులు భావిస్తున్నారు. గోదావరిలో 1.60 కిలోమీటర్ వెడల్పుఉన్న ప్రదేశంలో బ్యారేజి నిర్మాణం ఎంపిక చేసుకోవాల్సివుండాల్సింది అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుత బ్యారేజి కట్టడం కంటే ఐదు వందల మీటర్ల ఎగువ లేదా దిగువన స్థలఎంపిక చేసి వుంటే ఇలాంటి సమస్యలు తలెత్తకపోయే అవకాశం వుండేదని కొంత మంది నిపుణులు వాదిస్తున్నారు. ప్రాజెక్టు వ్యయ నియంత్రణ కోసం చేసిన ప్రయత్నం పూర్తిగా ప్రాజెక్టు అస్థిత్వంపై ప్రభావం చూపింది. వ్యయ నియంత్రణ వేగంగా పనులు జరుపాలనే ఆతురత వల్ల ఇపుడు పెద్ద ఎత్తునఖర్చు చేస్తేకాని అది పునరుద్ధరణకు వీలుకాని పరిస్థితి నెలకొంది. సిడబ్ల్యుసి అధికారుల సమక్షంలో పీలర్లు తొలగించి కొత్తవాటిని మళ్ళీ వేయాల్సి వుంటుంది. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజిల పనులు అన్ని దాదాపు ఒకేరీతిలో చేశారు. అందుకే గత వర్షాకాలం కన్నెపల్లి పంపుహౌజ్ ఘటన కూడా ఇంజనీరింగ్ వైఫల్యాలకారణంగా జరిగాయి. కనెన్నపల్లి పంపుహౌజ్ పియర్స్ పంపుహౌజ్ గోడలు కౌంటర్‌పోర్డుడిజైన్ చేయడం కూడా గోడలు కూలిపోయాయి, కన్నెపల్లి పంప్‌హౌజ్ స్తంబాలు, గోడలు ఒకశిలరూపంలో మోనోలోథికల్‌గా కట్టలేదు. పీయర్స్ విడిగాగోడలు విడిగా కట్టినారు. గోదావరి నదిలోపల ఒర్రెలతో డొల్లగా ఏర్పడటం కూడా సహజంగా అక్కడ ఎక్కువగా జరిగే అవకాశం ఉంది. బొగ్గుగనులు పరిసర ప్రాంతాల్లో వ్యాపించి వుండటంతో భూమిపొరల్లో కదలిక కూడా తరుచుగా జరిగే అవకాశం వుంటుంది. గోదావరి ఉత్తర దిశగా ప్రయాణం చేస్తూ ప్రవాహ దిశను మార్చుకొని తూర్పుకు తిరగడం కూడా నీటిప్రవాహవేగం అక్కడ అధికంగా వుంటుంది. ఈ అంశాలపై సాంకేతిక నిపుణులు సరైన నిర్ణయం తీసుకోకపోవడం ఎంతలోతులో పిల్లర్లు వేయాలనే విషయంలో సరైన అంచనా వేయలేదని విమర్శలు వెల్లువెత్తున్నాయి. ప్రాజెక్టుకోసం తొలిదశ పనులు చేపడుతున్న సమయంలోనే మహారాష్ట్ర పోచంపల్లి వైపున భారీసైజులో ఒర్రె(గుంత) ఉందని దీనివల్ల బ్యారేజి నిర్మాణంకు ఆటంకం ఏర్పడుతుందని స్థానికులు ఇంజనీర్లకు తెలిపారు. స్థానికుల మాటను పెడచెవిన పెట్టారు. దీనితో అక్కడ చేపట్టిన నాల్గవబ్లాక్‌లో 11 పిల్లర్ వద్ద సమస్య ఎదురైంది. ఇంజనీర్లు ఆ సమస్య పరిష్కరించారని భావించారు కానీ నాల్గవ బ్లాక్ నుంచి ఏడవ బ్లాక్‌వరకు భూమిపొరల కింది ఈ సమస్యవుంటుందేమో అనే ఆలోచన చేయలేకపోయారు. వరద ప్రవాహం వేగంతో నీరు ఒరుసుకుపోయి పక్కన వున్న ప్రాంతాలు ఒర్రెలుగా డొల్లలుగామారి వుండవచ్చని అక్కడి స్థానికప్రజలు అంటున్నారు. అలాగే వరద ప్రవాహం కారణంగా పిల్లరు పిల్లరు కింద భాగంలో ఉన్న బెడ్ ఇతర నిర్మాణాలకు సంబంధించిన కాంక్రీట్ దెబ్బతినడంతో 20పియర్‌తోపాటు దాని పక్కనున్న పిల్లర్లు కుంగిపోయే అవకాశం ఏర్పడింది. 1847లో సర్‌ఆర్థర్ కాటన్ ధవళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించి 1852లో ధవళేశ్వరం ప్రాజెక్టు పూర్తిచేశారు. 130 ఏళ్ల వరకు ఎలాంటి చిన్న లోపాలు ఆ నిర్మాణంలో తలెత్తలేదు. ప్రకాశం బ్యారేజి 1954లో నిర్మించారు అది కూడా పెద్దగా సమస్యలు రాలేదు. కానీ ప్రపంచ రికార్డులు కైవసం చేసుకున్న మేడిగడ్డ కరిమింగి వెలగపండుగా మారింది. నిజామ్‌సాగర్ ప్రాజెక్టు 1923 మొదలు పెట్టి 1931లో పూర్తి చేసిన నిజామ్‌సాగర్ ప్రాజెక్టు డ్యామ్ నేటి సేఫ్టీ విషయంలో ఎవరికి అనుమానం లేదు. మేడిగడ్డబ్యారేజీ కుంగుబాటుకునిర్మాణ లోపాలతోపాటు భూభౌగోళిక అంతర్గస్వరూపంలో ఉన్నవైరుధ్యాలు కారణమంటూ భారతప్రభుత్వడ్యామ్ సేఫ్టీ అథారిటి నివేదిక వెల్లడించింది. గత నెల 21తేదీన మేడిగడ్డ బ్యారేజి కుంగిపోవడంతో భారతప్రభుత్వ జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని నేషనల్ డ్యామ్‌సేఫ్టీ అథారిటి కమిటీ గతనెల 24, 25తేదీలలో మేడిగడ్డ లక్ష్మీబ్యారేజిని సందర్శించింది. ఎన్‌డిఎస్‌ఏ 20అంశాలకు సంబంధించినదస్తావేజులు రాష్ట్రప్రభుత్వంనుకోరగా 11 అంశాల దస్తావేజులుఇచ్చింది. బ్యారేజ్ నిర్మాణానికి అవసరమైన భౌగోళికపరీక్షలు చేయకుండా, ప్రణాళిక రూపకల్పన సరైనరీతిలో చేయకపోవడంతోనే కుంగుబాటుకు కారణమంటూ ఎన్‌డిఎస్‌ఏ నివేదిక రూపొందించింది. బ్యారేజి పునాదికింద ఉన్న ఇసుక కొట్టుకుపోవడం వల్ల పియర్స్‌సపోర్టు బలహీనపడింది. బ్యారేజీలోడ్‌వలన ఎగువన వున్న మెల్‌సెకాంట్ ఫైల్ ఫిమేల్ సెకాంట్‌ఫైల్‌ను పట్టుకోవడంలో వైఫల్యం చెందడం జరిగింది. 2019లోబ్యారేజిని ప్రారంభించినప్పటి నుంచి డ్యామ్ నిర్వహకులు సిమెంట్‌కాంక్రీట్ దిమ్మెలను లాంచింగ్‌అప్రాన్‌లను సరిగా పరిశీలించలేదు, మోయింటెనెన్స్ కూడా చేపట్టలేదు. నిర్వాహకుల నిర్లక్ష్యంవలన బ్యారేజి బలహీనపడింది. తెలంగాణఅధికారులు నేషనల్‌డ్యామ్ అథారిటీసూచనలు పెడచెవినపెట్టారు. ●

మహారాష్ట్ర

# మరాఠా రగడ..

ఎ.వి.వి ప్రసాద్

మరాఠాల రిజర్వేషన్ ఉద్యమం మళ్లీ మరుగుతోంది. వారు ఆందోళనలు చేసిన ప్రతిసారి అధికారంలో ఉన్న పార్టీ ఏవో కొన్ని హామీలు ఇవ్వడం, తర్వాత విస్మరించడంతో ఈ ఉద్యమం తిరిగి అలజడి సృష్టిస్తోంది. గతవారం రోజులుగా ఆందోళనకారులు పలు ప్రాంతాలలో విధ్వంసకాండకు పాల్పడడంతో ఈసారి మరింత ఉద్రిక్తతలకు కారణమవుతోంది. బీడ్‌జిల్లా, ఛత్రపతి శంభాజీ జిల్లా, ఇంకా మరి కొన్ని ప్రాంతాలలో ఆందోళనకారు గతవారం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు సృష్టించారు. ప్రజారవాణా సౌకర్యాలకు తీవ్ర అంతరాయం కలగడమేగాక, కొన్ని చోట్ల జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. మరాఠాల ప్రత్యేక కోటా డిమాండ్ సాధ్యమా? కాదా? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పవలసిన ప్రభుత్వం ఏవో తాత్కాలిక చర్యలను సూచిస్తుంటడంతో ఆందోళనలు పెరుగుతున్నాయిగాని తగ్గే సూచనలు కనిపించడంలేదు. గతంలో కూడా ఇదే విధమైన ఆందోళనలు జరగడం, అప్పటికి ఏవో తాత్కాలిక చర్యలకు ప్రభుత్వం ప్రయత్నించడంతో ఆందోళనలు పునరావృతమవుతూనే ఉన్నాయి. మరాఠాలకు రిజర్వేషన్లు అక్టోబరు 24 నుంచి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమ నేతలు ప్రభుత్వానికి 40 రోజుల డెడ్‌లైన్ పెట్టడంతో పదిరోజులుగా అయిదారు జిల్లాల్లో ఆందోళనలు చెలరేగాయి. ముజల్‌గావ్‌లోని ఎన్సీపి ఎమ్మెల్యేలు ప్రకాష్ సోలంకి, సందీప్ క్షీర సాగర్ ఇళ్లకు ఆందోళనకారులు నిప్పుపెట్టడంతో ఆందోళన మళ్లీ హింసాత్మకంగా మారింది. తర్వాత గంగాపూర్‌లో బిజెపి ఎమ్మెల్యే ప్రశాంత్ బంబ్ కార్యాలయాన్ని ఆందోళనకారులు ధ్వంసం చేశారు. ఇలా ఉద్యమం హింసాత్మకం కావడంతో దానిని అణచివేయడానికి పభుత్వం కూడా భారీగానే అరెస్టులు చేయించింది. దానితో ఆందోళనకారులు మరింత రెచ్చిపోవడంతో కొత్తప్రాంతాలకు కూడా గతవారం ఆందోళనలు విస్తరించాయి. కోటా డిమాండ్‌కు మద్దతుగా సిఎం షిండే వర్గానికి నాసిక్, హింగోలి ఎంపిలు హేమంత్ గాడ్సే, హేమంత్ పాటిల్ తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు కూడా ప్రకటించారు. ఉద్యమ సారథి అయిన మనోజ్ జరంగె-పాటిల్ అక్టోబర్ 25 నుంచి జాల్నా జిల్లాలోని అంతర్వలి సరటి గ్రామంలో ఆమరణ దీక్ష ప్రారంభించడంతో వాతావరణం మరింత వేడెక్కింది. బంద్‌లు జరుగుతున్నాయి. ప్రజాప్రతినిధుల వాహనాలకు నిప్పుపెడుతున్నారు, ఇళ్లపై దాడులు చేస్తున్నారు. హైవేలపై ఆటంకాలు సృష్టిస్తున్నారు. ఎక్కడపడితే అక్కడ అలజడికి కారణమవుతున్నారు. అయితే వారి ఆందోళనలకు తగిన సమాధానమే లభించడం లేదు. కోటా అంశం తేలే వరకు తాను దీక్ష విరమించబోనని జరంగే చెప్పారు కానీ, ప్రభుత్వం అఖిల పక్ష సమావేశం నిర్వహించి కొన్ని ప్రతిపాదనలు చేయడంతో మళ్లీమెత్తబడ్డారు. రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో క్యూరేటివ్ పిటిషన్ దాఖలు చేసేందుకు సిద్ధంగా ఉందని సిఎం షిండే ప్రకటించినా, జరంగే దీక్షను కొనసాగించారు. మరాఠా సామాజికవర్గానికి రిజర్వేషన్లు వర్తించేలా 'కున్బీ' (వ్యవసాయ)సర్టిఫికెట్లు ఇస్తామని సిఎం షిండే చేసిన ప్రకటన మరాఠాలకు సంతృప్తిని కలిగించకపోవడంతో ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే గత శుక్రవారం రాత్రి జరంగే దీక్ష విరమించినట్లుగా వార్తలు వినిపించాయిగాని కోటా ఆందోళన కమిటీ నుంచి ఎలాంటి ప్రకటన రాకపోవడంతో పరిస్థితి మరింత గందరగోళంగా మారింది. కున్బీ సర్టిఫికెట్లు ఇవ్వడం వల్ల మరాఠాలకు లాభమా, నష్టమా? అనే సందిగ్ధంలో వారు ప్రస్తుతం కనిపిస్తున్నారు. వారిని కున్బీ (వ్యవసాయదారులు)లుగా పరిగణించి, ఆ ప్రయోజనాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని



మనోజ్ జరంగే

హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి సందేప్ షిండే కమిటీ నివేదిక కూడా పేర్కొంది. దానిపై ప్రభుత్వం అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి గతవారం చర్చించింది. ఆ నివేదికకు గత మంగళవారం(31 అక్టోబరు) ప్రభుత్వం ఆమోదం తెలిపి కున్బీ సర్టిఫికెట్ల జారీ గురించి అధికారికంగా ప్రకటించింది. రిజర్వేషన్లపై గతంలో చేసిన చట్టాన్ని 2021లో సుప్రీంకోర్టు కొట్టివేసింది. దానితో మరాఠా కమ్యూనిటీ ప్రజలకు ప్రభుత్వం కున్బీ సర్టిఫికెట్లు ఇవ్వాలన్న డిమాండ్ తెరపైకి వచ్చింది. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి చట్టాన్ని చేయాలని కూడా వారు డిమాండ్ చేస్తున్నారు. మరాఠాలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నందున, రాష్ట్రమంతా వర్తించేలా రిజర్వేషన్లు ప్రకటించాలని ఉద్యమ నేత జరంగే డిమాండ్ చేయడంతో ప్రభుత్వానికి ఏం చేయాలో పాలుపోని పరిస్థితి ఏర్పడింది. హింసకు పాల్పడకుండా శాంతియుత చర్చలకు వస్తే సమస్య త్వరగా పరిష్కారమవుతుందంటూ సిఎం షిండే గత వారాంతంలో ప్రకటన చేయడంతో చర్చలకు రావడం కోసం జరంగే తాత్కాలికంగా దీక్ష విరమించినట్లు చెబుతున్నారు. మరి కొంత వ్యవధి ఇవ్వాలని షిండే సూచనను జరంగే తిరస్కరిస్తూ తమతో తక్షణమే చర్యలు జరపాలని డిమాండ్ చేశారు. ఏదిఏమైనా, రిజర్వేషన్ల ఆందోళనకు షిండే ప్రభుత్వం ముగింపు పలకవలసి ఉంది. ఈ ఆందోళనలను తమకు అనుకూలంగా ఉపయోగించుకొనడానికి కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నట్లుగా కూడా కనిపిస్తోంది. ప్రస్తుతం రిజర్వేషన్లలో మరాఠాలకు భాగం ఇస్తారా, లేక ప్రత్యేకంగా ఇవ్వడానికి కేంద్రం నుంచి అనుమతులు కోరుతారా, అందుకు సుప్రీంకోర్టు అంగీకరిస్తుందా? అన్నది తేలవలసి ఉంది. మరాఠాలు రాజకీయంగా బలం కలిగినవారే కావడంతో ఉద్యమం వల్ల మరింత నష్టం జరగకుండా సరైన పరిష్కారాన్ని కనుగొనవలసి ఉంది. జరంగే ఇచ్చిన రెండు నెలల గడువు పూర్తయ్యేదాక ఆగకుండా ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలి. ●

పాలస్తీనా

# మరో ప్రాంతీయ యుద్ధం!

గన్ని మోహన్

నెలరోజులుగా అతి దారుణమైన రక్తపాతం. పదివేలు దాటిన మృతులు, వేలకొద్దీ నిరాశ్రయులు, అసంఖ్యాకంగా ధ్వంసమైన ఇళ్లు, కనీసం రొట్టెముక్క దొరకని ఊహకందని సంక్షోభం. గాయపడి రక్తాలు కారుతూ రోదిస్తున్న వారిని కనీసం పలకరించే నాధులు లేదు. ఎందుకంటే అందరిదీ అదే పరిస్థితి. సాయం అందదు. ఒకవేళ ఏదేశమైనా సాయం చేయడానికి ముందుకు వస్తే దానికి దారిలోనే అడ్డగింత. హెలికాప్టర్లలోంచి జారవిడుస్తున్న ఆహార పదార్థాలు ఏ కలుగుల్లోకి జారిపోతున్నాయో తెలియదు. కాలి సత్తువ కొద్దీ పరుగుపెడుతూ పక్క దేశాలకు పారిపోతున్న శరణార్థులే ఎక్కడ చూసినా కనిపిస్తున్నారు. నేటి గాజా పరిస్థితి ఇది. గాజాలోని హమాస్ మిలిటెంట్లు గతనెల ఏడవ తేదీన ఇజ్రాయెల్‌పై దాడి జరిపి ఎటువంటి తప్పు చేశారో, ఇప్పుడు నిత్యం వారిపై దాడులు జరుపుతూ ఇజ్రాయెల్ అంతకు పదిరెట్లు ఎక్కువ తప్పులు చేస్తోంది. హమాస్ అప్పుడు ఎందుకు దాడి జరిపిందో, ఆ తర్వాత ఇజ్రాయెల్ ఎందుకు దాడులు కొనసాగిస్తున్నదో గాని కొన్ని వేలమంది సాధారణ పౌరులు మృత్యువాత పడుతున్నారు. కొన్ని లక్షల మంది నిరాశ్రయులై శరణార్థులవుతున్నారు. ఆ రెండు ప్రాంతాలు జరుపుతున్న యుద్ధం మరో ప్రపంచ సమరానికి దారి తీస్తున్నదా? అనే సందేహం కూడా కలుగుతోంది. అమెరికా, బ్రిటన్ అధినేతలు వచ్చివెళ్లినా ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ హితబోధ చేసినా ఇజ్రాయెల్‌కు చీమకుట్టినట్లయినా లేకపోవడమే ఆశ్చర్యం కలిగించే విషయం. పాలస్తీనా పౌరుల రక్షణకు ప్రాధాన్యమివ్వాలనీ, మానవతాసాయం అందించేందుకు వీలుగా తాత్కాలిక కాల్పుల విరమణ పాటించాలనీ అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ గత శుక్రవారం ఇజ్రాయెల్‌ను సందర్శించి ఇచ్చిన సలహాను కూడా ప్రధాని నెతన్యాహు తిరస్కరించడంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతున్నదనే అనిపిస్తుంది. 'ప్రాంతీయ యుద్ధం' అనే మాట ఎక్కువగా ప్రచారం లోకి రావడాన్ని చూస్తే వచ్చే కొద్దిరోజులలో పరిస్థితి మరింత క్షీణించే అవకాశం కూడా కనిపిస్తోంది. లెబనాన్‌కు చెందిన షియా మిలిటెంట్ సంస్థ 'హెజ్బుల్లా' అధినేత అయిన హసన్ నస్రల్లా రెండు రోజుల క్రితం చేసిన ఓ హెచ్చరికల శాంతివాదులందరిలో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇజ్రాయెల్‌పై తొలుత దాడి చేసిన హమాస్‌ను ఆయన ప్రశంసిస్తూ 'ఇజ్రాయెల్‌పై జరిగే పవిత్ర యుద్ధంలో త్యాగాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన చేసిన ప్రకటన అందరిని కలవరపెడుతోంది. నస్రల్లా ఈ ప్రకటనను అజ్ఞాతం నుండే చేయడం గమనించవలసిన అంశం. హెజ్బుల్లానే కాదు, మరికొన్ని మిలిటెంట్ సంస్థలు కూడా హమాస్‌కు మద్దతు ఇస్తున్నాయి. అమెరికా, బ్రిటన్‌లు ఇజ్రాయెల్‌కు మద్దతు ఇస్తున్నా, ప్రాణ నష్టం పెరిగిపోతుండడంతో మళ్లీ కొంత తటస్థంగా కనిపిస్తున్నాయి. కాల్పుల విరమణ పాటించాలని బైడెన్ ఇజ్రాయిల్‌కు సూచిస్తున్నది అందుకే. ఈ యుద్ధాన్ని తమకు అనుకూలంగా మలచుకొనడానికి ఇజ్రాయెల్ ఎంతగా ప్రయత్నిస్తున్నదో, తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించడానికి ఇజ్రాయెల్ అనుకూల దేశాలు కూడా ప్రయత్నిస్తున్నాయి. పాలస్తీనా ప్రాంతాన్ని ఇజ్రాయెల్ కబంధహస్తాల నుంచి విడిపించడానికి కొన్ని దేశాలు ప్రయత్నిస్తుండగా, ఇదే అదనుగా పాలస్తీనాను పూర్తిగా ఇజ్రాయెల్‌లో విలీనం చేయడానికి మరికొన్ని దేశాలు ప్రయత్నిస్తున్నాయి. ఇజ్రాయెల్ వ్యతిరేక ప్రదర్శనలతో టర్కీ, ఇరాన్, యెమెన్, పాకిస్థాన్, మలేసియా హోరెత్తిపోతున్నాయి. హమాస్ మిలిటెంట్లు ఉగ్రవాదులు కాదనీ, వారు స్వాతంత్ర్య యోధులనీ టర్కీ అధ్యక్షుడు ఎర్డోగన్ ప్రశంసించడాన్ని బట్టి హమాస్‌కు పెరుగుతున్న మద్దతు విశదమవుతుంది. పాలస్తీనా, ఇజ్రాయెల్‌ను వేర్వేరు దేశాలుగా పరిగణించాలని హమాస్ అనుకూల దేశాలు చెబుతుంటే, ఇజ్రాయెల్‌లో పాలస్తీనా అంతర్భాగమనీ, అందువల్ల గాజా ప్రాంతంలోని హమాస్ మిలిటెంట్లు కూడా ఇజ్రాయెల్ ఆధిపత్యం కిందే ఉండాలనీ కొన్ని దేశాలు పేర్కొంటున్నాయి. ఇలా రెండు పక్షాలుగా చీలిపోవడంతో ఈ రెండు పక్షాల నుంచి కొన్ని సేనలు పరస్పరం దాడులు చేయడంతో హమాస్ ఇజ్రాయెల్ సమరం ఒక 'ప్రాంతీయ యుద్ధం'గా మారే సూచనలు కనిపిస్తున్నాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. మరో వారం రోజులలోగా ఇజ్రాయెల్ కాల్పుల విరమణ పాటించకపోతే, ఆ తర్వాత జరిగే పరిణామాలను ఎవరూ ఆపలేరని లెబనాన్ ఇప్పటికే హెచ్చరించింది. అదే దారిలో మరికొన్ని దేశాలు కూడా కనిపిస్తున్నాయి. శరణార్థులు వెల్లువతో ఇరుగు పొరుగు దేశాలలో కూడా ఆందోళనకరమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా లెబనాన్, ఈజిప్ట్‌లో ఆస్పత్రులన్నీ పాలస్తీనా శరణార్థులతో నిండిపోతున్నాయి. దానితో స్థానిక ప్రజలకు సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. విదేశీ పాస్‌పోర్టులున్న వారు నేరుగా ఈజిప్ట్‌లోకి ప్రవేశిస్తుంటే మరికొంత మంది అక్రమంగా కూడా చొరబడుతున్నారు. వారిని మానవతా దృక్పథంతో నిలువరించలేని పరిస్థితి. ఇరాన్, యెమెన్‌లోకి కూడా పెద్ద సంఖ్యలోనే శరణార్థులు చేరుతున్నట్లు తెలుస్తోంది. కొందరిని బలవంతంగా పంపిస్తుండగా, మరికొందరు పారిపోతున్నారు. ఇలా పాలస్తీనాలోని చాలా ప్రాంతాలు నిర్మానుష్యంగా కొన్ని చోట్ల, శవాల గుట్టలతో కొన్ని చోట్ల కనిపిస్తున్నాయి. హమాస్, ఇజ్రాయెల్ సమరాన్ని అడ్డుకోవడమే ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్యసమితి తక్షణకర్తవ్యం. ఇకనైనా సిసలైన శాంతియత్నాలు జరగాలి, మరింత ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా నిలువరించాలి. ఈ యుద్ధం ప్రాంతీయ సమరంగా మారకుండా అగ్రరాజ్యాలు ప్రయత్నించాలి. ●



గాజా హింసకాండ

# రాజకీయ మార్పు దిశగా మధ్యప్రదేశ్!

ఐ.వి. మురళీకృష్ణ శర్మ

దేశంలో ఆరు నెలల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ముందు నవంబర్ నెలలో నిర్వహించనున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను సెమీ ఫైనల్‌గా భావిస్తున్నారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మిజోరం రాష్ట్రాలలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఐదురాష్ట్రాల్లో మధ్యప్రదేశ్‌లో అధికంగా 230స్థానాలు ఉండడంతో ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై దేశవ్యాప్తంగా ప్రత్యేకదృష్టి ఉంది. ఇక్కడ ముఖాముఖిగా తలపడుతున్న బిజెపి, కాంగ్రెస్ పార్టీలలో గెలిచినవారికి ఈ ఎన్నికలు లోక్‌సభ ఎన్నికల్లో ఉత్సాహాన్నివ్వడం ఖాయం. రాష్ట్రంలో 16 సంవత్సరాలుగా బిజెపి ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రభుత్వాన్ని గద్దెదింపడానికి కాంగ్రెస్ శాయశక్తులా కృషి చేస్తోంది. అనేక ఉచిత హామీలతో ఈ రెండు పార్టీలు హోరాహోరీగా తలపడుతుండగా కాంగ్రెస్‌వైపు మొగ్గుఉన్నట్టు పీపుల్స్ పల్స్ క్షేత్రస్థాయిలో నిర్వహించిన సర్వేలో తేలింది. మధ్యప్రదేశ్‌లో 2003 నుండి (15 నెలలు మినహా) బిజెపి ప్రభుత్వం కొనసాగుతోంది. 2005లో ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన శివరాజ్‌సింగ్‌చౌహాన్ ఆధ్వర్యంలో 2008, 2013లో వరుసగా అధికారంలోకి వచ్చిన బిజెపి 2018లో 108 స్థానాలు సాధించి మెజార్టీకి ఎనిమిదిసీట్ల దూరంలో ఆగిపోయింది. ఆ ఎన్నికల్లో 114 స్థానాలు సాధించిన కాంగ్రెస్ బిఎస్పీ సాయంతో కమల్‌నాథ్ నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. యువనేత జ్యోతిరాదిత్యసింధియా తిరుగుబాటు చేయడంతో 15నెలల వ్యవధిలో 2020లో కాంగ్రెస్ ప్రభుత్వం కుప్పకూలింది. శివరాజ్‌సింగ్ చౌహాన్ నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యారు. ప్రస్తుతం మూడు సంవత్సరాల చౌహాన్‌పాలన తర్వాత నవంబర్ 17న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో రెండు పార్టీలు అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధమయ్యాయి. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి వ్యూహాలు కొంత గందరగోళంగా ఉన్నాయి. గత మూడు పర్యాయాలు 'మామ'గా ముద్దుగా పిల్చుకునే చౌహాన్ నేతృత్వంలో ఎన్నికలకువెళ్లిన ఆ పార్టీ ఇప్పుడు ఆయనను పక్కకుపెడుతున్నట్లు సంకేతాలున్నాయి. దీంతో ఆయన పార్టీ అసమ్మతి నేతలతో ఇంట, కాంగ్రెస్‌తోబయట ఇలా రెండు విధాలా పోరాడాల్సివస్తోంది. 16 సంవత్సరాలుగా చౌహాన్ సిఎంగా పని చేయడంతో ప్రభుత్వవ్యతిరేకత ఏర్పడిందని, ముఖ్యమంత్రి అభ్యర్థి మార్పుతో ఈఎన్నికల్లో గట్టెక్కవచ్చని బిజెపి అధిష్ఠానం వ్యూహాలు రచిస్తోంది. రాష్ట్ర ఎన్నికలపై వస్తున్న పలుసర్వేల్లో ముఖ్యమంత్రి చౌహాన్ పాలనపై 40శాతంమంది సంతృప్తి వ్యక్తం చేయగా, ఆయనకు వ్యతిరేకంగా దాదాపు 35 శాతంపైగా ఉండడంతో ప్రమాదఘంటికలను గుర్తించిన బిజెపి చౌహాన్‌కు ప్రత్యామ్నాయాలను అన్వేషిస్తోంది. 2018ఎన్నికల సమయంలో చౌహాన్ ఒక్కరి నేతృత్వంలోని 'జన ఆశీర్వాద్'యాత్ర నిర్వహించగా ఈసారిఆయనతో సమాంతరంగా ఇతర నేతలతో ఆధ్వర్యంలో కూడా ఐదు యాత్రలు సాగుతున్నాయి. రాష్ట్ర పార్టీ ప్రమేయం లేకుండా అభ్యర్థుల ఎంపికతోపాటు ఎన్నికలనిర్వహణ బాధ్యతలను కూడా పార్టీ కేంద్రమే భుజాన వేసుకుంది. సిఎం చౌహాన్‌పై నమ్మకం సన్నగిల్లిన పార్టీ నరేంద్ర సింగ్ తోమర్, ఫగ్గన్‌సింగ్ కులస్తే, ప్రహ్లాద్ పాటిల్ మొదలగు కేంద్ర మంత్రులతోపాటు ఎనిమిది మంది జాతీయ నేతలను పార్టీఎన్నికల బరిలోకి దింపింది. దీంతో ప్రముఖులు పోటీచేస్తున్న స్థానాలతోపాటు చుట్టుపక్కల నియోజకవర్గాల్లో కూడా ప్రభావం ఉంటుందని పార్టీ నమ్ముతోంది. అంతేకాక చౌహాన్ మాత్రమేకాకుండా పార్టీకి ఇతర ప్రత్యామ్నాయాలు ఉన్నాయనే సంకేతాలు ఇవ్వడానికి బిజెపిప్రయత్నిస్తోంది. ముఖ్యమంత్రి ఎవరనేది కాకుండా ప్రధాని మోడీనిచూసి బిజెపికి ఓటు వేయమని ఆ పార్టీ పెద్దఎత్తున ప్రచారం చేస్తోంది. 'మధ్యప్రదేశ్‌కే మన్‌మే మోడీ' నినాదాన్ని పెద్దఎత్తున ప్రజల మధ్యకు తీసుకెళ్తోంది. మోడీ చరిష్మాపై పార్టీ ఎంత ఆధారపడిందంటే ఆయన గత ఆరునెలల్లో ఏడు పర్యాయాలు రాష్ట్రంలో పర్యటించారు. ఇలాంటి ప్రయోగమే చేసి కర్ణాటక ఎన్నికల్లో విఫలమైన బిజెపి మళ్లీ ఇక్కడ ఇదే ప్రయత్నంచేస్తోంది. అయితే ఇక్కడ ఒక బేధం ఏమిటంటే కర్ణాటకలో బిజెపి సీనియర్ నేత యడ్యూరప్ప ఎన్నికల ప్రచారంలో అంటీముట్టనట్టు ఉన్నారు. ఇక్కడ ముఖ్యమంత్రి అభ్యర్థిత్వంపై ఎన్నివార్తలొస్తున్నా శివరాజ్ సింగ్ చౌహాన్‌మాత్రం తన పనితాను చేసుకుంటూ చెమటోడుస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేకత సాకుతో బిజెపి అధిష్టానం తనకు వ్యతిరేకంగా చర్యలు చేపడుతుందని పసిగట్టిన శివరాజ్‌సింగ్ చౌహాన్ వాతావరణాన్ని పరోక్షంగా తనకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. చౌహాన్ ప్రభావాన్ని తగ్గించాలని పార్టీ కేంద్ర నాయకత్వం భావిస్తున్నా అది పూర్తిగా విజయవంతం కావడం లేదు. 'నేను లేకపోతే నాలాంటి వారు మీకు దొరకరు' అంటూ చౌహాన్ చేసిన వ్యాఖ్యలు పార్టీలో దుమారంలేపాయి. 'లాడ్లీ బెహన్ యోజన' పథకం ద్వారా మహిళల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న చౌహాన్ రాబోయే ఎన్నికల్లో తమను బిజెపి అధిష్టానం విస్మరించే సాహసం చేయదనే విశ్వాసంతో ఉన్నారు. కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో కులగణన అంశాన్ని తెరపైకితేవడంతో ఒబిసిలో కిరార్ సామాజిక వర్గానికి చెందిన తనను పార్టీ ముట్టుకోదనే ధీమాతో చౌహాన్ ఉన్నారు. ప్రభుత్వ వ్యతిరేకత, ముఖ్యమంత్రి అభ్యర్థి మార్పు అంశాలపై బిజెపిలో అంతర్గత చర్చ జరుగుతున్నా, పార్టీమాత్రం అదేమీ లేదని కొట్టిపారేస్తుంది. ప్రభుత్వ వ్యతిరేకతతో సిఎం అభ్యర్థిని మారుస్తారంటే ప్రభుత్వంలోని 33 మంత్రుల్లో 24 మందికి తిరిగి టికెట్లు ఎందుకిస్తారని బిజెపి సమర్థించుకునేందుకు ప్రయత్నిస్తోంది. ప్రభుత్వ పథకాలు, చౌహాన్‌కు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సత్సంబంధాలు ఆయనకు అనుకూలంగా ఉంటాయని చౌహాన్ వర్గంచెబుతోంది. సిఎం చౌహాన్ నేతృత్వంపై బిజెపి పునరాలోచనలో పడిందంటే ఆ పార్టీ ఓటమిని ఒప్పుకున్నట్టేనని, కాంగ్రెస్ నైతికంగా విజయం సాధించినట్టే అని ఆపార్టీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. కాంగ్రెస్ వస్తుంది. సంతోషం తెస్తుంది అనే నినాదంతో ఆ పార్టీ ముందుకెళ్తోంది. గతంలో గ్రూపులకు నిలయమైన కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్, మాజీ సిఎం కమల్‌నాథ్ కలిసికట్టుగా సాగుతుండడం పార్టీకి కలిసొచ్చే అంశం. కమల్‌నాథ్ ప్రభుత్వాన్ని పడగొట్టడంలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఎమ్మెల్యేలు తిరిగి కాంగ్రెస్ గూటికి చేరడంతో ఆపార్టీలో ఉత్సాహాన్ని నింపింది. ఈ పరిణామాలు రాష్ట్రంలో కాంగ్రెస్‌పై చేయి సాధించేలా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలు, రైతుల ఓట్లే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తోంది. కమల్‌నాథ్ ఒబిసిలపైనే ఆధారపడ్డారనే ప్రచారం నేపథ్యంలో కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో 27శాతం ఒబిసి రిజర్వేషన్లను ప్రకటించింది. ప్రభుత్వఉద్యోగులను ఆకట్టుకునేందుకు పాత పింఛన్ పథకాన్ని వర్తింపచేస్తామని కాంగ్రెస్‌హామీ ఇచ్చింది. జర్నలిస్టులకు నెలకు రూ.25వేల గౌరవ వేతనంతో పాటు మెట్రోనగరాల్లో ఇల్లు కట్టిస్తామని ప్రకటించింది. యువతకు నిరుద్యోగ భృతిని రూ. 1500 నుండి రూ.3000 వరకు అందిస్తామని కాంగ్రెస్ హామీఇచ్చింది. 2020లో జ్యోతిరాధిత్య సింధియా పార్టీ ఫిరాయింపు వ్యవహారంతో కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోయాక, ఆగిపోయిన ప్రభుత్వపథకాలను తిరిగి అందచేస్తామని కాంగ్రెస్ చెబుతోంది. పెండింగ్‌లో ఉన్న చేనేత లోన్‌ను పూర్తి చేస్తామని హామీ ఇచ్చింది. బిజెపి ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీలపై అఘాయిత్యాలు, అవినీతిని ఎండగట్టేలా కాంగ్రెస్ ప్రచారం చేస్తోంది. అయితే ఇక్కడ కర్ణాటక తరహాలో పర్సంటేజీల కమిషన్‌అంశానికి ఆదరణ లభించడం కష్టమే. రాష్ట్రంలోని 35 రిజర్వ్‌డ్ స్థానాలపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ప్రధాన దృష్టి పెట్టి ప్రచారంచేస్తూ ఎస్సీ, ఎస్టీఓట్లను రాబట్టేందుకు కృషి చేస్తున్నారు. బిజెపి ప్రభుత్వంపై ఏర్పడిన వ్యతిరేకతతోపాటు కాంగ్రెస్ ఆకర్షణీయమైన హామీలు ఆపార్టీ విజయానికి తోడ్పడేలాఉన్నాయి. కాంగ్రెస్ 'నారీ సమ్మాన్ నిధి' పేరుతోనెలకు రూ.1500 అందిస్తామని ప్రకటించింది. లాడ్లీబహెన్ యోజన కింద రాష్ట్రంలో ప్రస్తుతం 1.32 కోట్ల మహిళలకు అందుతున్న రూ.1250 నెలవారీ ఆర్థికసాయాన్ని క్రమంగా రూ. 3000లకు పెంచుతామని బిజెపి హామీఇచ్చింది. రూ. 500కే గ్యాస్‌సిలిండర్ అందచేస్తామనికాంగ్రెస్ చెబితే రూ.450కే ఇస్తామని బిజెపి ప్రకటించింది. బిజెపి ఆలయాల పునర్నిర్మాణం, సుందరీకరణ కోసం రూ.3000కోట్లు వెచ్చిస్తున్నట్లు చెబితే అందుకు పోటీగా మైనార్టీలకు అనుకూలం అనే ముద్రపోగొట్టుకోవడానికి కాంగ్రెస్ 'నర్మద' పరిక్రమ పరిషత్‌ను ఏర్పాటు చేస్తామనిహామీతో మెజార్టీ ఓట్లపై కూడా దృష్టి సారించింది. నర్మదానది కార్యక్రమంలో పాల్గొన్న ప్రియాంక గాంధీ జై నర్మద, జై బజరంగ్‌బలీ నినాదాలు చేశారు. కమల్‌నాథ్‌తోపాటు రాహుల్‌గాంధీ కూడా దేవాలయాల చుట్టూ తిరుగుతుండడం విశేషం. రెండు జాతీయ పార్టీలే కాకుండా ఆప్, బిఎస్పీ, ఎస్పీ కూడా బరిలోకి దిగుతున్నాయి. ఆప్‌నుండి ఇప్పటికే కేజ్రీవాల్, పంజాబ్ సిఎం భగవంత్ మాన్ ప్రచారం చేశారు. ఉచిత విద్య, వైద్యం, విద్యుత్ అందిస్తామని ఆప్‌ప్రకటించింది. 2018లో రెండుస్థానాలు గెలిచి కీలకపాత్ర పోషించిన బిఎస్పీ మరోమారు సత్తా చాటడానికి సిద్ధమవుతోంది. గతఎన్నికల్లో ఒక్కస్థానం సాధించిన సమాజ్ వాద్‌పార్టీ ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి ద్వారా బరిలోకి దిగాలని ఆశించినా కాంగ్రెస్ సహకరించకపోవడంతో ఎస్పీ ఆగ్రహంగాఉంది. నవంబర్ 17న జరిగే ఓటింగ్‌లో ప్రజలు ఎవరికి పట్టంకడుతారో డిసెంబర్ 2న వెలువడే ఫలితాలే తేలుస్తాయి. ●

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

చంద్రబాబును పరామర్శించిన పవన్‌కల్యాణ్

7న రాష్ట్రానికి రానున్న ప్రధాని మోడీ 8లో

epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

5-11-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 276 పేజీలు : 10+4 వెల : 8.00

పోల్ పోరు

## 16 రోజులు 54 సభలు

### సిఎం కెసిఆర్ ప్రచారయాత్ర

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్4:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్నది. ఈ క్రమంలో బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తూ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలకు హాజరై... అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. తాజాగా సిఎం కెసిఆర్ పక్షం రోజులకు సంబంధించిన ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఖరారైంది. ఈనెల 13 నుంచి 28 వరకు 54 సభలలో పాల్గొననున్నారు. ఈనెల 25న హైదరాబాద్‌లో నిర్వహించే ≫7







జోరు.. జోరుగా

# నామినేషన్లు

## రెండో రోజు 140కి పైగా దాఖలు

### ముఖ్యులలో పోచారం శ్రీధర్‌బాబు, రాజాసింగ్

### కరీంనగర్ జిల్లాలో అధికంగా ముందుకు వచ్చిన 'స్వతంత్రులు'

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్4:** రాష్ట్ర వ్యాప్తంగా నామినేషన్ల పర్వం ఊపందుకుంది. ఒకవైపు పార్టీలు బీ-ఫామ్ ఇచ్చిన అభ్యర్థులు నామినేషన్లు వేస్తుండగా... మరోవైపు సీట్లు దక్కని ఆశావాహులు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో రిటర్నింగ్ అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్ విడుదలతో అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు బలగాన్ని సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే ప్రక్రియ ప్రారంభం కాగా... తొలి రోజు 119 నియోజకవర్గాల్లో 100 నామినేషన్లు దాఖలైనట్లు ఈసీ తెలిపింది.రెండో రోజు 140 మందికి పైగా నామినేషన్లు దాఖలు చేశారు. హైదరాబాద్ గోషామహల్ నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే బిజెపి అభ్యర్థి రాజాసింగ్ నామినేషన్ దాఖలు చేశారు. హంగు అర్భాటం లేకుండా... ద్విచక్ర వాహనంపై వచ్చి నామినేషన్ వేశారు. బుల్లెట్‌పై వెళ్లి నామినేషన్ వేయడంతో దానికి సంబంధించిన ఫోటోలు,వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కరీంనగర్ జిల్లాలో ప్రధాన పార్టీలకు స్వతంత్ర అభ్యర్థుల తాకిడి ఎక్కువగా కనిపిస్తోంది. కరీంనగర్ నియోజకవర్గం నుంచి ఇదివరకే... మూడు నామినేషన్లు రాగా... ఈ రోజు నలుగురు స్వతంత్ర అభ్యర్థులుగా ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్లు వేశారు. పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా.. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ≫7



కోనాయిపల్లి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేసిన సిఎం కెసిఆర్. చిత్రంలో మంత్రి హరీష్

## నామినేషన్ పత్రాలపై ఆలయంలో సంతకాలు 2లో

### కోనాయిపల్లి వెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసిన సిఎం కెసిఆర్

## కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తాం

-కోదండరామ్



**హైదరాబాద్ (అల్వాల్), నవంబరు 4 ప్రభాతవార్త:** నిరంకుశ పాలనకు చరమగీతం పాడడానికి కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేస్తామని టిజెఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆచార్య కోదండరామ్ తెలిపారు. శనివారం అల్వాల్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన ఇప్పటి వరకు లేదని కోడందరామ్ పేర్కొన్నారు. ప్రజలు మనోభాలకు విలువ లేకుండా ఉందన్నారు. ప్రత్యేక ≫7



ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్‌లో జరిగిన సభలో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

## మరో ఐదేళ్లు ఉచిత రేషన్

### దేశమంతా అమలు: ప్రధాని మోడీ

**రాయ్‌పూర్, నవంబరు4:** అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు ముందు శనివారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ సంచలన ప్రకటన చేశారు. ఉచిత రేషన్ పథకాన్ని మరో అయిదేళ్లపాటు పొడిగిస్తున్నట్లు చత్తీస్‌గఢ్‌లోని దుర్గ్‌లో ప్రధానిమోడీ ప్రకటించారు. దేశంలోని 80 కోట్ల మంది పేదలకు ఉచిత రేషన్ అందించే పథకాన్ని వచ్చే అయిదేళ్లపాటు బిజెపి ప్రభుత్వం పొడిగించాలని నిర్ణయించుకున్నట్లు మోడీ తెలిపారు. మోసం తప్ప పేదలకు కాంగ్రెస్ ఎప్పుడూ ఏమీ ఇవ్వలేదని మోడీ అన్నారు. కాంగ్రెస్ ఎప్పుడూ పేదలను గౌరవించలేదని, పేదల బాధలు వారికి ఎప్పుడూ అర్థం కావన్నారు. అందుకే కాంగ్రెస్ అధికారంలో ఉన్నంతకాలం పేదల హక్కులను దోచుకుని తిని నాయకులంతా తమ ఖజానాను నింపుకున్నారంటూ మండిపడ్డారు. 2014లో ప్రభుత్వం వచ్చిన తర్వాత బిజెపి ప్రభుత్వం సంక్షేమానికి పెద్ద పీట వేసిందన్నారు. పేదరికాన్ని నిర్మూలించగలమని విశ్వాసం కలిగించామన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన అయిదేళ్లలో 13.5 కోట్ల మంది ≫7

# మేడిగడ్డ ప్రాజెక్టు గంగపాలు

### కాళేశ్వరంపై సిబిఐ దర్యాప్తు జరపాలి

### ప్రాజెక్టు కమీషన్ల కోసం కక్కుర్తి పడిన కెసిఆర్

### తెలంగాణ ప్రజల పరువుపోయింది..

### బిజెపి నేతలతో కలిసి మేడిగడ్డను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల డబ్బులను కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో కమీషన్లకు కర్కుర్తి పడి జేబులు నింపుకుని ప్రాజెక్టును గంగపాలు చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన అవినీతిపైన సమగ్ర దర్యాప్తు సిబిఐ ద్వార జరిపించాలని కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మంథని నియోజకవర్గంలోని భూపాలపల్లి జిల్లాలోని మేడిగడ్డ ప్రాజెక్టును ఆయన బిజెపి నాయకులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు కుంగిపోయిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మేడిగడ్డ ప్రాజెక్టుపైన సమగ్ర విచారణ జరిపించాలని తాము జలవనరుల శాఖ మంత్రి గజేంద్ర షకావత్‌కు లేఖ రాయటం జరిగిందన్నారు.తాము రాసిన లేఖకు స్పందించిన మంత్రి నేషనల్ డ్యాం సేఫ్టీ నిపుణుల బృందం పంపించినట్లు ఆయన తెలిపారు. ఈ నివేదికపైన కేంద్ర ప్రభుత్వం స్పందించటం జరుగుతుందన్నారు. సిఎం కెసిఆర్ కేవలం కమీషన్లకు కక్కుర్తిపడి ≫7



శనివారం మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద పగుళ్లను బిజెపి నేతలతో కలిసి పరిశీలిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## సిపిఐకి కొత్తగూడెం, ఒక ఎమ్మెల్సీ!

### కాంగ్రెస్‌తో పొత్తు ఖరారు

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ పొత్తు ఖరారైంది. సీపీఐకి ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం ఇవ్వడంతో పాటు ఒక ఎమ్మెల్సీ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రతిపాదించగా.. అందుకు సీపీఐ నేతలు అంగీకరించినట్టు సమాచారం. శుక్రవారం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఉదయం నుంచి రాత్రి 8 గంటల వరకు సుదీర్ఘంగా జరిగింది. సమావేశంలో కాంగ్రెస్‌తో పొత్తుపైనే ఎక్కువ సేపు చర్చించినట్టు తెలిసింది. సమావేశంలో కాంగ్రెస్‌తో పొత్తుకు కనీసం రెండు సీట్లు ఉండాలని అందులో కొత్తగూడెంతోపాటు చెన్నూరు కాకపోతే.. మునుగోడు ఉండేలా చూడాలని కార్యవర్గ సభ్యులు సూచించారు. ఒకవేళ కాంగ్రెస్ అందుకు ఒప్పుకోకపోతే ≫7

# తుది దశకు బిజెపి-జనసేన పొత్తు!



శనివారం హైదరాబాద్‌లో పవన్‌తో భేటీ అయిన కిషన్‌రెడ్డి, లక్ష్మణ్. చిత్రంలో నాదెండ్ల మనోహర్

### పవన్ కల్యాణ్‌తో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్4:** తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి,జనసేన కలిసి పోటీ చేసేందుకు సన్నద్ధమయ్యారు. సీట్ల సర్దుబాటుపై రెండు పార్టీల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శనివారంనాడు పవన్ కళ్యాణ్ నివాసానికి వెళ్లి ఆయనతో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి భేటీ అయ్యారు. జనసేనకు 10 స్థానాలు ఇచ్చేందుకు బిజెపి సిద్ధమైనప్పటికీ, అందులో రెండు సీట్లపై వివాదం నెలకొంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆంధ్ర ప్రాంత ఓటర్లు పెద్ద సంఖ్యలో ఉన్న కూకట్‌పల్లి,శేరిలింగంపల్లి,ఎల్బీనగర్ వంటి స్థానాలను తమకే కేటాయించాలని జనసేన కోరుతుండగా... కూకట్‌పల్లిని జనసేనకు కేటాయించేందుకు బిజెపి నాయకత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్‌తో సరిహద్దులు పంచుకున్న ఖమ్మం,నల్లగొండ జిల్లాల్లో మిగతా స్థానాలను కేటాయించే అవకాశం ఉంది. ఈనెల 7న హైదరాబాద్‌లో ప్రధాని నరేంద్రమోడీ పాల్గొనే సభకు హాజరు కావాలని పవన్ కళ్యాన్‌ను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆహ్వానించారు.



ఘటన జరిగిన రెడీమిక్స్ ప్లాంట్

## రెడీమిక్స్ ప్లాంట్‌లో నుజ్జునుజ్జయిన ఇద్దరు కార్మికులు

### హైదరాబాద్ కోకాపేటలోని ఎఎస్‌బిఎల్ సంస్థలో దుర్ఘటన

**నార్సింగి, నవంబర్ 4 ప్రభాతవార్త:** పుట్టిన ఊళ్లో ఉపాధి కరువై పొట్ట చేతబట్టుకొచ్చిన ఇద్దరు వలస కూలీలు నిర్మాణ సంస్థ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా అతి దారుణంగా మృతి చెందారు. హృదయాలను కదిలించే ఈదుర్ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన మాఝిముర్ము(42), మారంగ్‌బేటా సోరెన్(30)లు హైదరాబాద్ శివారుల్లోని గండిపేట మండలం కోకాపేట్ ప్రాంతానికి వలస వచ్చి ఎఎస్‌బిఎల్ నిర్మాణ సంస్థలో దినసరి కూలీలుగా పని చేస్తున్నారు. ఎప్పటిలాగే శనివారం ఉదయం సైతం నిర్మాణ సంస్థ వద్దకు వచ్చి రెడీమిక్స్ ప్లాంట్ మిక్సర్‌ను శుభ్రం చేస్తుండగా ఆపరేటర్ ఒక్కసారిగా ప్లాంట్ మిషన్‌ను స్టార్ట్ చేశాడు. దీంతో అందులోఉన్న ముర్ము, సోరెన్‌లు నుజ్జునుజ్జు అయ్యి దుర్మరణం చెందారు. ఈ విషయంను బయటకు పొక్కనియ్యకుండా యాజమాన్యం త్వరగా మృతదేహాలను బయటకు తరలించింది. దుర్ఘటనను తెలుసుకున్న దినసరి కూలీల బంధువులు నిర్మాణసంస్థ వద్దకు వచ్చి ఆందోళన చేశారు. బాధితుల కుటుంబాలను ≫7

కాంగ్రెస్‌లోకి

## విజయశాంతి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి?



**హైదరాబాద్, నవంబరు 4 ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో బిజెపికి షాక్‌ల మీద షాక్ తగులుతుంది. బిజెపిలో కీలకంగా ఉన్న నేతలు పార్టీ మారుతున్నారు. అసంతృప్తితో ఉన్న నేతలు ఒక్కొక్కరుగా పార్టీ మారుతున్నారు. ఇప్పటికే సీనియర్ నేతలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామిలు పార్టీ మారారు. అంతకంటే ముందు పలువురు నేతలు పార్టీ మారారు. తాజాగా మరో ఇద్దరు నేతలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు ప్రచారం ≫7

ఢిల్లీ దొరలకు, తెలంగాణ ప్రజలకు మధ్య జరుగుతున్న పోరాటం ఇది..

న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కెటిఆర్

### కాంగ్రెస్‌కు సిఎంలు దొరికారు..

# ఓటర్లే లేరు!



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్4:** కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కాకపోతే రాష్ట్రం అధోగతి పాలవుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. శనివారంనాడు జల విహార్‌లో ఏర్పాటు చేసిన న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అడ్వోకేట్ ట్రస్ట్‌ను రూ.500 కోట్లకు పెంచుతామని, న్యాయవాదులకు వైద్య బీమాను కూడా పెంచుతామని ప్రకటించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో న్యాయవాదుల సేవలను కొనియాడారు. విద్యార్థులతో సమానంగా న్యాయవాదులు పోరాడారని కితాబిచ్చారు. హైదరాబాద్ ఉంటే... అమెరికాలో ఉన్నట్లు ఉందని రజనీకాంత్ అన్నారని,హైదరాబాద్‌లో ఇల్లు కొనుక్కోవాలని అనిపిస్తోందని బిజెపి ఎంపీ సన్నీ డయోల్ అన్నారని గుర్తుచేశారు. హైదరాబాద్‌లో అభివృద్ధి అందరికీ కనిపిస్తోంది గానీ... విపక్షాలకు కనిపించట్లేదని, కెసిఆర్ మళ్లీ గెలవకపోతే పెరుగుతున్న హైదరాబాద్ అభివృద్ధి ఆగిపోతుందని తెలిపారు. కెసిఆర్‌ను ఓడించడానికి అందరూ ఏకమవుతున్నారని,కెసిఆర్ సింహం లాంటివారని, సింగిల్‌గానే వస్తారని పేర్కొన్నారు. తెలంగాణ సిఎం ఎవరు అనేది ప్రజలు నిర్ణయించాలని, మోదీ,రాహుల్ కాదు, ఈ పోరాటం ఢిల్లీ దొరలకు,తెలంగాణ ప్రజలకు మధ్యే జరుగుతోందని తెలిపారు. తెలంగాణ ప్రజలకు పోరాటం కొత్త కాదని, గతంలో నెహ్రూ,ఇందిరతోనూ కొట్లాడరని తెలిపారు. అప్పుడు సోనియాతో... ఇప్పుడు మోడీతో కొట్లాడుతున్నామని తెలిపారు. కాంగ్రెస్‌లో సిఎంలు దొరికారు... కానీ ఓటర్లు దొరకడం లేదన్నారు. జానారెడ్డి ఎన్నికల్లో పోటీ చేయరు. కానీ సిఎం పదవి కావాలి అని ఎద్దేవా చేశారు. తెలంగాణలో సమ్మిళిత వృద్ధి ఉంది.రాష్ట్రంలో ఐటీ ఎగుమతులు రూ.10లక్షల కోట్లకు చేరుకున్నాయి. 24వేల కొత్త పరిశ్రమలు తెలంగాణకు వచ్చాయని, 70లక్షల మంది రైతులకు రైతుబంధు ఇచ్చిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని తెలిపారు. హైదరాబాద్‌లో పెట్టాలనుకున్న ప్యాక్స్‌కాన్ సంస్థను కర్ణాటకలో పెట్టాలని,తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని డికె శివకుమార్ ఆ సంస్థకు లేఖ రాశారు, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో పరిశ్రమలన్నీ కర్ణాటకు పోతాయని మంత్రి విమర్శించారు. దొరల తెలంగాణ కావాల్నా... ప్రజల ≫7

# మైనార్టీల అభివృద్ధికి కృషి చేసేది బిఆర్ఎస్ పార్టీయే

## ముఖ్యమంత్రిగా కెసిఆర్ మూడోసారి ఖాయం
## హోంమంత్రి మహమూద్ అలీ



నర్సాపూర్‌లోని చాముండేశ్వరి కళ్యాణ మండపంలో ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మాట్లాడుతున్న హోంమంత్రి మహమూద్ అలీతోపాటు మదన్‌రెడ్డి, సునీతారెడ్డి

**నర్సాపూర్, నవంబరు 4, ప్రభాతవార్త:** మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీయేనని హోంమంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్‌లోని చాముండేశ్వరి కళ్యాణ మండపంలో నర్సాపూర్ ముస్లిం మైనార్టీల అధ్వర్యంలో నిర్వహించిన ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హోం మంత్రి మహమూద్ అలీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మైనార్టీల అభివృద్ధి కోసం ముఖ్య మంత్రి కెసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని అన్నారు. మైనార్టీ గురుకుల పాఠశాలల ఏర్పాటు, షాదీ ముబారక్ కింద లక్షా116 రూపాయిలు పంపిణీ, రంజాన్ పండగకు వస్త్రాల పంపిణీ, మసీద్‌లలో అజామ్‌లకు వేతనాలు, ముస్లిం పేద విద్యార్థులను విదేవీ చదువులకు పంపడం వంట పథకాలను ప్రవేశపెట్టి ఎంతగానో కృషి చేశారన్నారు. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్ నగరంలో హిందూ ముస్లిం అల్లర్లు జరిగేవన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక 24 టంగల కరెంటు సరఫరా, ఇంటింటికి తాగునీరు. సాగునీరు అందించడం వంటి వాటితోపాటు హైదరాబాద్ నగరంలో తొమ్మిది సంవత్సరాల కాలంలో హిందూ ముస్లిం అల్లర్లు జరగలేదన్నారు. ఇటీవలే శాంతియుతంగా హిందూ ముస్లింలు తమ పండగలను జరుపుకున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందే నేను ముఖ్య మంత్రిని అంటే నేనని రేవంత్‌రెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సంగారెడ్డి జగ్గారెడ్డి గొడవలు పడటం విడ్డూరమన్నారు. ఈ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్ పార్టీల అసత్యపు ప్రచారాలను ప్రజలు ఎవ్వరు నమ్మవద్దన్నారు. మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. నర్సాపూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డిని అత్యధికంగా గెలిపించాలన్నారు. అనంతరం నర్సాపూర్ బిఆర్ఎస్ అభర్థి సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రసుత్త ఎన్నికల్లో తాను నర్సాపూర్ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని మైనార్టీలందరు తనకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర లేబర్‌వేల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్,మైనార్టీ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, హాబీబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# మందుబాబులకు ట్రాఫిక్ బాస్ కౌన్సెలింగ్

● డ్రంకన్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు తప్పవని హెచ్చరిక

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** మద్యం తాగి వాహనాలు నడు పుతూ పట్టుబడ్డ డ్రైవర్లకు సిటీ ట్రాఫిక్ బాస్ గొట్టె సుధీర్‌బాబు తనదైన శైలిలో ఘాటైన హెచ్చరికలతో కూడిన కౌన్సిలింగ్ ఇచ్చారు. మద్యం వల్ల అన్నీ అనర్థాలేనని, మద్యం సేవించి వాహనాలు నడపడం మరింత ప్రమాద కరమని ఆయన ఈ సందర్భంగా మంద లించారు. నగరంలోని గోషామహల్‌లో గల ట్రాఫిక్ శిక్షణా సంస్థలో మద్యం సేవించి పట్టుబడ్డ వంద మందికి వారి కుటుంబ సమక్షంలో జరిగిన కౌన్సిలింగ్‌లో సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా గత ఏడాది లక్షా 53 వేల 947 మంది రోడ్డు ప్రమాదాలలో మరణిం చారని, ప్రపంచంలోనే ఇది అత్యధికమని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు 90 శాతం కారణాలు మానవతప్పిదాలేనని ఆయన వెల్లడించారు. వాహనదారులు ప ద్ధతి ప్రకారం వాహనాలు నడిపితే చాలావరకు ప్రమాదాలను నివారించే వీలుందని ట్రాఫిక్ బాస్ తెలిపారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలు అన్నీఇన్నీ కావని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు మద్యం తాగి వాహనాలు నడిపేవారు కూడా అనేకసార్లు కారకులవుతున్నారని, దీనివల్ల 25 నుంచి 30 ఏళ్లలోపు యువకులు మరణిస్తున్నారని ఇలాంటివి అనేక కుటుంబాలకు తీరని విషాదాన్ని నింపుతున్నాయని సుధీర్ బాబు తెలిపారు. కొన్నిసార్లు వాహనదారులు మరణిస్తుండగా ఇంకొన్నిసార్లు రోడ్డుపై వెళుతుండే ఏతప్పు చేయనివారు మృత్యువాత పడడం లేదా గాయపడడం జరుగుతుందని ఆయన అన్నారు. వాహనదారులు ద్విచక్ర వాహనం నడిపితే హెల్మెట్లు, కార్లు నడిపితే సీట్ బెల్టు తప్పనిసరిగా ధరించాలని, ఇది వారిని ప్రమాదాల నుంచి కాపాడుతుందని ఆయన సూచి ంచారు. వాహనదారులు ఎట్టిపరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఆయన కోరారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడే వారిపై పో లీసు కేసులు నమోదవుతుండడం వల్ల వారు భవిష్యత్తులో ఇబ్బందులకు గురికావాల్సి వుంటుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ డిసిపి 3 శ్రీనివాస్, ఎసిపి ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.




మందుబాబులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ట్రాఫిక్ చీఫ్ సుధీర్‌బాబు

# నా జీవిత చరిత్రను రాసుకున్నా: విహెచ్

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** విద్యార్థిగా,యూత్ కాంగ్రెస్, పిసిసి అధ్యక్షుడిగా, కేంద్ర, రాష్ట్ర మంత్రిగా అనుభవంతో నా జీవిత చరిత్ర రాసు కొన్నానని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు తెలిపారు. 'హన్మంతుడు అందరివాడే' పేరుతో ఈనెల 7న నా జీవిత చరిత్రపై పుస్తకం ఆవిష్కరిస్తున్నామని తెలిపారు. గాంధీభవన్‌లో విలేఖరులతో శనివారం మాట్లాడుతూ పార్టీలు మారకుండా ఉన్న పార్టీలోనే రాజకీయంగా ఎదిగిన నా చరిత్ర తీరు వచ్చేతరం వారికి తెలియాలని ఈ పుస్తకం రాశాను.

నాకు ముఖ్యమంత్రి అవకాశం వచ్చింది వెంటనే చేజారి పోయింది అని తెలిపారు. నాతో కెసిఆర్ చంద్రబాబు కూడా కలిసి పనిచేశారు. సంజయ్ గాంధీ ఆలోచన విధానంపై పాతబస్తీ ప్రజల్లో చైతన్యం నింపేందుకు 50 రోజులు తిరిగాను.రాజీవ్‌గాంధీ నన్ను పిసిసి అధ్యక్షుడిగా చేశారు,. నేను సహాయం చేసిన వారిపై కూడా పుస్తకం రాశాను. రాజకీయ ఎదుగుదలకు నష్టపరిచిన అంశాలను కూడా రాసుకున్నాను. ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ పోరాడినాను రైతుల ఆత్మహత్య ముగ్గురు అమ్మాయిలపై అత్యాచారం జరిగితే పోరాడాను. నాయకుల వెంట తిరిగితే పదవులు రావు ప్రజల్లో, గ్రామాల్లో వుండాలని కార్యకర్తలకు ఉద్బోదించే విధంగా తన పుస్తకరచన వుంటుందని తెలిపారు. ఇందిరాపార్క్ దగ్గర, వెంకటరామిరెడ్డి హాల్‌లో పుస్తకావిష్కరణ 7వ తేదీన మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్‌చౌహాన్ కర్ణాటక మంత్రి బోసురాజు, దీపాదాస్ మున్షి చేతుల మీదుగా జరుగుతుందని తెలిపారు.

# ఎన్‌డిఎస్ఎ నివేదికపై సమాధానానికి ప్రభుత్వం కసరత్తు

## నీటిపారుదల అధికారులతో ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ సమీక్ష

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజికి కుంగు బాటుపై జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటి లేవనెత్తిన అంశాలు, ఆరోపణలపై తగిన వివరాలతో తెలంగాణ ప్రభుత్వం సమాధానం ఇవ్వడానికి కసరత్తు ప్రారంభించింది. శనివారం నీటిపారుదల శాఖ ప్రత్యేక అధికారులతో ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ సమావేశమైనారు.

జాతీయ డ్యామ్ సేఫ్టీ అథార్టీ లక్ష్మీ డ్యామ్ కుంగిన ఆనకట్ట పరిశీలించి రూపొందించిన 43పేజిల నివేదిక లో లోపాలను బహిర్గతం చేసింది. ఈ అంశాలపై ఈఎన్‌సిలు ఇంజనీర్లతో ఆయన చర్చించారు. ఈఎన్‌సి మురళీధర్, అనిల్‌కుమార్, నాగేందర్‌రావు, హరిరాం, వెంకటేశ్వర్లు సిఇలు టెక్నికల్ కన్స ల్టెంట్స్ రామరాజు, సిఎం ఓఎస్‌డి శ్రీధర్ పాండేలు సమీక్షలో పాల్గొన్నారు.

నివేదికలో పొందుపరిచిన అంశాలకు తగిన సమాచారంతో వివరాలను సమాధానంగా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం ఎత్తిపోత పథకంలో నిర్మించిన లక్ష్మీబ్యారేజి ఏడవ బ్లాక్‌లోని 18,19,20,21 పిల్లర్ల వద్ద వంతెన కుంగిపోయింది. వెంటనే అప్రమత్తమైన ఇంజనీర్లు నీటిని కిందికి వదిలినాను. పగుళ్ళుఏర్పడిన ప్రదేశంలో కేంద్ర వాటర్ కమీషన్ ,జాతీయ డ్యామ్ భద్రత అథారీటి అధికారులు సందర్శించారు.

నిర్మాణ లోపం వుందని డిజైన్ ప్రకారం లేదని అందువల్లనే ఇసుక కొట్టుకొని పోయిందని ఎన్‌డిఎస్‌ఎ పేర్కొంది. ఎన్‌డిఎస్‌ఎ పరిశీలన విషయంలో తెలంగాణ ప్రభుత్వం సమాధానం ఇవ్వడానికి కూలంకశంగా సమావేశంలో సమీక్ష చేశారు.

# ఎట్టకేలకు తెలంగాణ ఆర్టీఐగా పేరు మార్పు

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్ర విభజన జరిగి తొమ్మిదేళ్లయినప్పటికీ హైకోర్టులో ఆర్‌టీఐ నిబంధనల పేరు మాత్రం ఏపీ సమాచార హక్కు చట్టం నిబంధనలుగానే ఉన్నాయి. తెలంగాణ న్యాయవాదుల వినతి మేరకు ఎట్టకేలకు పేరు తెలంగాణగ సవరించారు. ఈ మేరకు నవంబర్ 1న గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదలైంది. ఇకపై ఏపీ ఆర్‌టీఐ కాకుండా తెలంగాణ ఆర్‌టీఐ నిబంధనలుగా పిలుస్తారు. ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. హైకోర్టులో సమాచార హక్కు చట్టం నిబంధనలను స్వరాష్ట్రం తెలంగాణ పేర మార్చడం పట్ల న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సిసిఎస్‌కు చిక్కిన సెల్‌ఫోన్ దొంగ

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** నగరంలోని పలు ప్రాంతాలలో ఉదయం పూట వాకింగ్‌కు వెళ్లే వారిని టార్గెట్ చేస్తూ వారి వద్ద వుండే సెల్‌ఫోన్లను దొంగిలిం చే ఓ నేరగాడిని సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి మూడు ఖరీదైన సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సి సిఎస్ డిసిపి శిల్పవల్లి శనివారం మీడియాకు వెల్లడించారు. పాతబ స్తీలోని యాకూత్‌పురాకు చెందిన మహమ్మద్ అబ్దుల్లా (25) అనే పాత నేరగాడు నగరంలోని పార్కుల వద్ద ఉదయం వేళ వాకింగ్‌కు వెళ్లే వారిని టార్గెట్ చేస్తూ వారి చేతుల్లో వుండే సెల్‌ఫోన్లను క్షణాల వ్యవధిలో కొట్టేస్తుంటాడు. ఇతని పై ఇప్పటికే అనేక కేసులుండగా తాజాగా మలక్‌పేట్, చాదర్‌ఘాట్, సరూర్‌నగర్ పోలీసు స్టేషన్ల పరిధుల్లో మూడు సెల్‌ఫోన్ చోరీ కేసులు నమోదయ్యాయి. కాగా ఈ నేరగాడి గురించి సిసిఎస్ ఈస్ట్ జోన్ స్పెషల్ జోన్ క్రైం టీం ఇన్‌స్పెక్టర్ నర్సింలు నేతృత్వంలో నిఘా వేయగా శుక్రవారం రాత్రి చాదర్‌ఘాట్ వద్ద దొరికి పోయాడు. ఈ సందర్భంగా ఇతని వద్ద మూ డు సెల్‌ఫోన్లు, చోరీల సమయంలో వాడిన ద్విచక్ర వాహనం పట్టుబడ్డాయి. పట్టుబడ్డ నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం చాదర్‌ఘాట్ పోలీసులకు అప్పగించారు.

# హెచ్‌ఆర్‌సిలో రెండేళ్లుగా భర్తీకాని పాలకవర్గం

## నియామకంలో ప్రభుత్వ నిర్లక్ష్యం, బాధితులకు అందని న్యాయం

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్ర మానవహక్కుల కమిషన్ (హెచ్‌ఆర్‌సీ) లో రెండేళ్లుగా చైర్మన్, సభ్యులు లేకపోవడంతో బాధితులకు న్యాయం అందటం లేదు. విపక్షాలు,ప్రజాసంఘాలు,న్యాయవాద సంఘాలు ప్రభుత్వానికి చేసిన విన్నపాలను సర్కార్ పట్టించుకోలేదు. సరికదా ..హైకోర్టు ఆదేశాలపై సైతం ప్రభుత్వం సకాలంలో స్పందించకపోవడంతో జాప్యం జరిగింది. ఈలోగా ఎన్నికలు రావడంతో కొత్త ప్రభుత్వం నియామకాలు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందువల్ల వందలాది మంది బాధితుల ఆశలు అరణ్య రోధనగా మిగిలాయి. కమిషన్‌లో చైర్మన్‌తో పాటు ఇద్దరు సభ్యులు ఉంటారు. సభ్యుల్లో ఒకరు జ్యూడీషియల్ సభ్యుడు కాగా ఇంకొకరు నాన్ జ్యూడీషియల్ మెంబర్. గతంలో ఉన్న చైర్మన్, సభ్యుల పదవీ కాలం ముగిసినప్పటికీ ఖాళీలను భర్తీ చేయకపోవడంతో పిటిషన్లను పరిష్కరించేవారు లేకపోవడంతో ఇంచార్జీ కార్యదర్శి వాయిదా వేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. దీంతో కమిషన్‌ను ఆశ్రయించే వారి సంఖ్య తగ్గినట్టు కమిషన్ అధికారి ఒకరు చెప్పారు.

# అందుబాటులో మూడు వరి వంగడాలు

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణలో కొత్తగా మూడు వంగడాలు అందుబాటులోకి వచ్చాయి. జగిత్యాల పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో రూపొందించిన జేసీఎస్ 3202 నువ్వు రకం, పెద్దపల్లి జిల్లా కూనారం వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో రూపొందించిన కేఎన్ఎం 7048 (తెలంగాణ రైస్-6), కేఎన్ఎం 6965 (తెలంగాణ రైస్ 7) రకాలను భారత వ్యవసాయ పరిశోధన మండలి గుర్తించి వాటిని నోటిపై చేసింది.

వరిలో ఈ రెండు రకాలు దొడ్డు గింజ కలిగి ఉండగా, నువ్వు రకం అధిక దిగుబడిని ఇస్తుందని శాస్త్రవేత్తల పరిశోధనలో తేలింది.

# కాళేశ్వరం అవినీతిపై తక్షణమే విచారణ చేపట్టాలి

## వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టుపై జరిగిని అవినీతిపై తక్షణమే విచారణ జరిపించాలని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. పేరుగొప్ప ఊరు దిబ్బ లెక్కుంది. దొరగారి కమీషన్ల కాళేశ్వరం దుస్థితి. నా రక్తం, నా చెమట అన్ని కల్లబొల్లి మాటలు చెప్పి, కట్టింది, ప్రాజెక్టు కాదు పేక మేడ అని బయట పడినందన్నారు. తెలంగాణ ప్రజల సంపద రూ.1.27లక్షల కోట్లు ఎందుకు ఖర్చు పెట్టినట్లు?ఏం ఉద్ధరించినట్లు అంటూ ప్రశ్నించారు. మేడిగడ్డ బ్యారేజ్‌పై డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన రిపోర్టు అన్నారు. మీ అవినీతికి, పనితనానికి నిదర్శనం అన్నారు. 80వేల పుస్తకాలు చదవిన దొరకు ఇంజనీరింగ్ పనితనం ప్రపంచానికి తెలిసిందన్నారు. లోపాలు కళ్ల ముందు కొట్టొచ్చినట్లు కనబడుతుంటే, బీటలు బారడం కామనట, నెర్రెలు రావడం సహజమట అన్నారు. ఇంతకాలం జనాలను మభ్యపెట్టింది చాలు కెసిఆర్ అన్నారు. మీదోపిడి పాపం పండించి, మీ అవినీతికి కాలం చెల్లిందన్నారు. తిన్నదంతా కక్కించే వరకు మిమ్మల్ని వదిలిపెట్టేది లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై వెంటనే ఒక దర్యాప్తు కమిషన్ వేయాలని, జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలన్నారు. మరోసారి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# కాంగ్రెస్ గెలుపుతో వృద్ధికానున్న ప్రజాస్వామిక విలువలు

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజాస్వామిక విలువలతో కూడి పాలన సాగుతుందని సామాన్యులకు పాలన అందుబాటులోకి వస్తుందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లురవి అన్నారు. గాంధీభవన్‌లో శనివవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలో వస్తే దళారీ ప్రభుత్వం వస్తుందని కెసిఆర్ చేసిన వ్యాఖ్యలు ఆయన ఖండించారు. కాంగ్రెస్ గ్రామస్థాయి నుంచి ప్రజాస్వామ్యంను పునరుద్దరణ చేస్తుందని అన్నారు. 10సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా కెసిఆర్ సామాన్యులకు అందుబాటులో లేరని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ టిడిపి హాయాంలో మంత్రులు ప్రజలకు ఉదయం అందుబాటులో వుండేవారని ఆయన గుర్తుచేశారు. ఎమ్మెల్యేలు మంత్రులు ఎంపిలను కలవని ముఖ్యమంత్రి సామాన్యులను ఎలా కలుస్తారు అని అన్నారు. కాంగ్రెస్ వస్తే ఎవరి శాఖలను వారు స్వతంత్రంగా నిర్వహించుకునే మంత్రఉలు వుంటారని కేంద్రీకృతంగా అధికారం వుండదని అన్నారు. రైతుల అంశం వ్యవసాయశాఖ మంత్రి చూస్తాడని శాంతిభద్రతలు హోంమంత్రి చూసుకుంటారని కేవలం ముగ్గురి మధ్య అధికారం పవర్ బందీకాదని చెప్పారు. ఎమ్మెల్యేలు మంత్రులు దిష్టిబొమ్మలుగా మారినారు. కాంగ్రెస్ 70నుంచి 80సీట్లు గెలుచుకుంటుంది. కాంగ్రెస్‌లో చేరడానికి నాయకులు వస్తున్నారు. లోక్‌సత్తా కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చింది. ప్రభుత్వం టైంకు ఉద్యోగులకు జీతాలు చెల్లించడంలేదని ఆరోపించారు. కాళేశ్వరం ఇంజనీర్లు చెప్పిన వినకుండా కెసిఆర్ కట్టారు. పిల్లర్లు కుంగిపోయాయి. సీట్లు ఇవ్వకున్నా షర్మిల, కోదండరామ్ మద్దతు తెలిపారు.

# ధరణిపై సిఎం కెసిఆర్‌ది విషప్రచారం

● టిజెఎస్ అధ్యక్షుడు కోదండరాం

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** ధరణివిషయంలో సిఎం కెసిఆర్ విషయప్రచారం చేస్తున్నారని తెలంగాణ జనసమితి అధ్యక్షులు కోదండరాం మండిపడ్డారు.శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో లీగల్ ఎంపవర్మెంట్, అసిస్టెంట్ ఫర్ ఫార్మర్ సొసైటీ లీఫ్ ఆధ్వర్యంలో భూమి ఎజెండా, తెలంగాణ ఎన్నికలు ప్రజల ఆకాంక్షలు అంశం నిర్వహించిన చర్చ వేదికలో భూచట్టాల న్యాయ నిపుణులు భూమి సునీల్, సుప్రీమ్ కోర్టు సీనియర్ అడ్వకేట్ నీరుప్‌రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం ,సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరిలతోపాటు విద్యావేత్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ ..ధరణి విషయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ విషప్రచారం చేస్తున్నారని ..దాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పరిష్కారం లేని సమస్యల్లో పడేసి ..రైతు ఆత్మహత్యలకు కారణం అయినా ముఖ్యమంత్రికి తగిన బుద్ది చెప్పాలన్నారు. కెసిఆర్ ..ప్రతీది తన చేతుల్లో పెట్టుకోవడం కారణంగానే ..ఎవరిపని వాల్లు చేయకపోవడంతో సమస్యలు పెరిగిపోయాయన్నారు. అడ్డగోలుగా భూసేకరణ జరగుతుందని.. ధరణి సవరించి మెరుగైన వ్యవస్థను తీసుకొచ్చే దిశగా పోరాటం చేస్తామని కోదండరాం చెప్పారు. రైతుకు భూమిమీద హక్కు, రక్షణ ఉండాలని రెవెన్యూ విధానాన్ని సాధించుకోవడానికి మా ప్రయత్నం ఉంటుందని తెలిపారు. ధరణి బాధితుల సంఘాన్ని ఏర్పాటు చేసి హక్కుల పరిరక్షణ కోసం పోరాటం చేస్తామన్నారు. అనంతరం సీనియర్ న్యాయవాది నీరుప్‌రెడ్డి మాట్లాడుతూ ..రైతులు ఫస్ట్ అంటారు. కానీ తెలంగాణలో లాస్ట్ ఉందన్నారు. ప్రజల దగ్గర ఉన్న భూ సమాచారాన్ని ప్రభుత్వం ఎందుకు వాడటం లేదని తెలంగాణ కోసం ఒక భూజీవో తీస్తే..రెవెన్యూ మంత్రి ఎవరో తెలిసేదని అన్నారు. అప్పటి ప్రభుత్వాల్లో రెవెన్యూ కోర్టు, రెవెన్యూ బోర్డు, రెవెన్యూ చట్టాలు ఉండేవని ..ఇప్పుడు అవి లేవని తెలిపారు. దున్నే వాడిదే భూమి అన్నారని ..ఇప్పుడు తెలంగాణలో ఆమాట ఎక్కడ పోయిందని నీరుప్‌రెడ్డి ప్రశ్నించారు.

# సింగరేణి ఉద్యోగులకు ఎన్నికల బాధ్యతలు

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సింగరేణి కాలరీస్ ఉద్యోగులకు బాధ్యతలు అప్పగించనున్నారు. రెవెన్యూర పోలీసు, ప్రభుత్వ ఉపాధ్యాయ, ఉద్యోగులతో పాటు, సింగరేణిలో పనిచేస్తున్న మినిస్టీరియల్, క్లరికల్ సిబ్బందికి ఎన్నికల విధులను నిర్వర్తించేందుకు వీలుగా ఎన్నికల కమిషన్ నుండి సంస్థ యాజమాన్యానికి ఆదేశాలు అందాయి.

జిల్లా ఎన్నికల అధికారుల సూచన మేరకు అవసరాన్ని బట్టి వారికి బాధ్యతలు అప్పగించనున్నారు. సింగరేణి పరిధిలో తెలంగాణలోని ఆరు జిల్లాల్లో బొగ్గు గనులు విస్తరించి ఉన్నాయి. సింగరేణి వ్యాప్తంగా దాదాపు 1.500 మందిని ఎన్నికల విధులకు పంపించాలని సంస్థ యాజమాన్యం నిర్ణయించి నట్లు సమాచారం. ఎన్నికల నిర్వహణకు ఒక్కో ఏరియా నుండి 100 నుండి 120 మందికి బధ్యతలు అప్పగించనున్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగుల వివరాలను ఎన్నికల కమిషన్‌కు అందచేసింది.

# టిఎస్‌పిఎస్‌సి డిపార్టమెంటల్ పరీక్షలు వాయిదా

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 17 నుంచి 25 వరకు జరగాల్సిన డిపార్ట్‌మెంటల్ పరీక్షలను తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) వాయిదా వేసింది. ఇందుకు సంబంధించిన పరీక్షలను డిసెంబర్ 15 నుంచి 23 వరకు నిర్వహించనున్నట్టు కమిషన్ ప్రకటించింది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఇప్పుడు పరీక్షలను నిర్వహించడంలో ఇబ్బందులు ఉన్నాయని.. అధికారులు ఎన్నికల విధుల్లో ఉంటారని.. ఈ నేపథ్యంలో పరీక్షలను నిర్వహించడం సాధ్యం కాదని భావించిన కమిషన్.. పరీక్షలను వాయిదా వేసింది.

నవంబర్‌లో నిర్వహించాల్సిన పరీక్షలను వాయిదా వేసి.. పరీక్షలను డిసెంబర్ 15 నుంచి 23 వరకు నిర్వహించనున్నట్టు ప్రకటించారు.

# 2010 కంటే ముందరి టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆగస్టు 23, 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు 45 సంవత్సరాలు నిండినందున టెట్ మినహాయింపుతో పదోన్నతులు ఇవ్వాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు టీఎస్ యూటీఎఫ్ నేతలు ఎన్‌సీటీఈ ఛైర్మ న్‌కి, మెంబర్ సెక్రటరీ విజ్ఞప్తి చేశారు. 2010 కంటే ముందు నియామక మైన ఉపాధ్యాయులకు 45 సంవత్సరాలు నిండినందున టెట్ నుంచి మినహాయింపుఓ పదోన్నతులు ఇవ్వాలని లేకపోతే ఐదేళ్లలో పాస్ కావాలనే షరతుతో పదోన్నతులకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఎన్‌సీటీఈ ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు.

ఆగస్టు 23, 2010 కంటే ముందు నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ లేకపోవడంతో పదోన్నతులు ఇవ్వకుండా నిలిచి పోవడంతో టీఎస్ యూటీఎఫ్ నేతలు ఎన్‌సీటీఈకి విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదల కలలు సాకారం

● పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**హుస్నాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త :** పేద ప్రజల కళలు సాకారం కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. శనివారం రోజున హుస్నా బాద్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ విజయభేరి యాత్రను పార్టీ నాయకులతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ గ్యారంటీ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్యారంటీ కార్డులో ఉన్న హామీలను ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. హుస్నాబాద్ శాసనసభ్యుని అసమర్థత వల్లే ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. ముఖ్యమంత్రికి సన్నితంగా ఉంటే ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకపోదడం బాదాకరమైన విషయమన్నారు. గతంలో తాను పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రణాలను సైతం లెక్క చేయకుండా పోరాడానని గుర్తు చేశారు.ఇప్పుడు హుస్నాబాద్ ఎమ్మెల్యేగా ప్రజలు ఆశీర్వదిస్తే హుస్నాబాద్ పేరును అసెంబ్లీలో మారుమోగిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి,సింగిల్‌విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య,డిసిసి కార్యదర్శి చిత్తారి రవిందర్,పార్టీ మండల అధ్యక్షులు బంక చందు,కౌన్సిలర్లు చిత్తారి పద్మ,వల్లపు రాజు,పున్న లావణ్యసది, భూక్య సరోజన,ప్రొఫెసర్ వీరన్న నాయక్, అక్కు శ్రీనివాస్,అక్కన్నపేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి,నాయకులు బిక్య,బురుగు కిష్టస్వామి, వెన్న రాజు,బురుగు సతీష్, మైదంశెట్టి వీరన్న, వెంటకస్వామి, కుమార్, విద్యాసాగర్, నగేష్,శ్రీశైలం, పాంద్రాల దామోద ర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

### హుస్నాబాద్ రూరల్‌లో..

మండలంలోని బంజేరుపల్లి, కూచనపల్లి, పందిల్ల, పొట్లపల్లి గ్రామాలలో శనివారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యారెంటీకార్డులు ఇంటింటికి పంచారు.అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ నాయకుల అరాచకాలు ఎక్కువైపోయాయని,ఇక్కడి ప్రజలు ఆశీర్వదిస్తే కొద్ది రోజుల్లోనే ఉన్న సమస్యలని పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి,సింగిల్‌విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య,డిసిసి కార్యదర్శి చిత్తారి రవిందర్,పార్టీ మండల అధ్యక్షులు బంక చందు,నాయకులు బురుగు కిష్టస్వామి, వెన్న రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ విజయభేరి యాత్రలో పాల్గొని మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్‌గౌడ్



నేపాల్‌లో శనివారం భూకంప బాధితులను తరలిస్తున్న భద్రతా దళాలు

# జోరు.. జోరుగా నామినేషన్లు

>> నామినేషన్ వేశారు. పట్టణంలోని మహాలక్ష్మి ఆలయంలో నామినేషన్ పత్రం ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నామినేషన్ వేశారు. హనుమకొండ జిల్లాలో రెండో రోజు నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా సాగింది. వరంగల్ పశ్చిమ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి నామినేషన్ వేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా... ఇల్లందు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా కోరం కనకయ్య నామినేషన్ దాఖలు చేశారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గానికి తొలి నామినేషన్ దాఖలైంది. కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్ అనుచరులతో కలిసి రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి తరఫున నాయకులు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఆర్మూర్ నియోజకవర్గంలో డొంకేశ్వర్ మండలానికి చెందిన న్యాలపట్ల ప్రణయ్‌గౌడ్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. భారీ ర్యాలీగా పార్టీ శ్రేణులతో రిటర్నింగ్ కార్యాలయానికి చేరుకుని నామినేషన్ సమర్పించారు. జుక్కల నియోజకవర్గం నుంచి బిఎస్పీ అభ్యర్థిగా ప్రజ్ఞకుమార్ నామినేషన్ వేసినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు 94 రాజకీయ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కలిపి 2,644 నామినేషన్లు దాఖలు చేశారు. ఈసారి కూడా నామినేషన్లు వేల సంఖ్యలో దాఖలయ్యే అవకాశం ఉంది. ఈసారి షెడ్యూల్ ప్రకటించిన మేరకు ఈనెల 10 వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. అభ్యర్థులు ప్రతి రోజు ఉదయం 11 నుంచి... మధ్యాహ్నం 3 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. ఈనెల 13న నావమినే షన్ల పత్రాల పరిశీలన చేపట్టనుండగా... ఈనెల 15 వరకు ఉపసంహరణకు గడువు విధించారు. నామినేషన్ల దాఖలు సమయంలో అభ్యర్థులు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని ఈసీ స్పష్టం చేసింది. ఒక్కో అభ్యర్థి ఒక్కో నియోజకవర్గం నుంచి గరిష్టంగా నాలుగు నామినేషన్లు వేయవచ్చు. అయితే డిపాజిట్ మాత్రం ఒక దరఖాస్తుకు మాత్రమే తీసుకుంటారు. ఒక అభ్యర్థి రెండుకు మించి నియోజకవర్గాల్లో పోటీ చేయరాదు. నామినేషన్ల ప్రక్రియలో ఈసారి అభ్యర్థులు వారి నేరాల చిట్టాను స్పష్టంగా పేర్కొనాలని ఈసీ కొత్త నిబంధన విధించింది. ఈ నేరాల వివరాలను మూడు దఫాలు వార్తా పత్రికల్లో యథాతథంగా ప్రచురించాలని తెలిపింది. ఒకవేళ అభ్యర్థి జైలులో ఉంటే అక్కడి అధికారుల ఎదుట ప్రమాణం చేసి, వారి ధృవీకరణతో పత్రాలు పంపాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో నామినేషన్ సమర్పించినా అభ్యర్థి ఆ ప్రతిపై సంతకం చేసి నిర్దిష్ట గడువులోగా రిటర్నింగ్ అధికారికి అందించాల్సి ఉంటుంది. విదేశీ ఓటర్లు అక్కణ్ణుంచే నామినేషన్ దాఖలు చేస్తే అక్కడి రాయబార కార్యాలయాలు,కాన్సులేట్ కార్యాలయాల్లో ప్రమాణం చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. అభ్యర్థికి 10 మంది ప్రతిపాదించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతిపాదకులంతా అదే నియోజకవర్గానికి చెందినవారై ఉండాలి. నామినేషన్‌తో పాటు... అభ్యర్థులు సమర్పించిన అఫిడవిట్ పత్రాలన్నీ రిటర్నింగ్ అధికారి నోటీసు బోర్డుపై ఉంచాలి. అభ్యర్థుల అఫిడవిట్‌లను 24 గంటల్లోపు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అఫిడవిట్‌లో ఏవైనా కాళీలుంటే... ఆర్వో సదరు అభ్యర్థులకు నోటీస్ జారీ చేయాల్సి ఉంటుంది. కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసినట్లయితే దాన్ని వెబ్‌సైట్‌లో పొందుపర్చాలి. నామినేషన్ల దాఖలు సమయం నుంచే అభ్యర్థులు చేసే ఖర్చు ఎన్నికల వ్యయం పరిధిలోకి వస్తుంది. అప్పట్నుంచి అన్ని వివరాలు అభ్యర్థి నమోదు చేసి అధికారులకు సమర్పించాల్సి ఉంటుంది.

## రెడీమిక్స్ ప్లాంట్‌లో నుజ్జునుజ్జయిన ఇద్దరు కార్మికులు

>> ఆదుకోవాలని, యాజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి ఇరువురి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. బాధితుల బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## దెబ్బతిన్న భాగాన్ని పునరుద్ధరించేందుకు కట్టుబడి ఉన్నాం

### ఎల్ అండ్ టి కీలక ప్రకటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్4:** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డిజైన్లు,నాణ్యతా ప్రమాణాలకు లోబడే మేడిగడ్డ ఆనకట్టను నిర్మించామని, ఏడో బ్లాక్‌లో దెబ్బతిన్న కొంత భాగాన్ని పునరుద్దరించేందుకు కట్టుబడి ఉన్నామని ఎల్ అండ్ టి సంస్థ ప్రకటించింది. ఆనకట్ట పునరుద్దరణ పనులకు సంబంధించి ఎల్అండ్‌టీ సంస్థ శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డిజైన్లు,నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఆనకట్ట నిర్మించి 2019లో అప్పగించినట్లు పేర్కొంది.

మేడిగడ్డ ఆనకట్ట ఐదుసార్లు వరద సీజన్లను ఎదుర్కొందని తెలిపింది. మేడిగడ్డ అంశం ప్రస్తుతం సంబంధిత అధికార వర్గాల పరిశీలన,విచారణ,చర్చల్లో ఉందని ఎల్ అండ్ టీ వివరించింది. తదుపరి కార్యాచరణపై అధికారులు నిర్ణయానికి వచ్చిన వెంటనే దెబ్బతిన్న భాగాన్ని పునరుద్దరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపింది.

## కాంగ్రెస్‌లోకి విజయశాంతి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి?

>> జరుగుతుంది. పార్టీకి సంబంధించిన సీనియర్ నేతలు ఇలా పార్టీ మారడంపై బిజెపి కేడర్‌లో నిరుత్సాహం నెలకొంది. ఎన్నికల ముందు ఇలా నిర్ణయాలు ప్రకటించడంపై బిజెపిపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఇప్పటికే కొందరు నేతలు కాంగ్రెస్‌లో చేరగా, మరికొందరు బిఆర్ఎస్‌లోకి చేరారు. మరింత మంది నేతలు బిజెపి నుంచి మారేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. గత కొంత కాలంగా బిజెపి సీనియర్ నేతల విజయశాంతి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పార్టీ కార్యక్రమాలు దూరంగా ఉంటున్నారు. కేంద్ర మంత్రులు పర్యటించినప్పటికీ ఈ ఇద్దరు నేతలు దూరంగా ఉన్నారు. అదేవిధంగా పార్టీ నిర్వహించే కార్యక్రమాలను కూడా పట్టించుకోవడం లేదు. మొత్తం మీద పార్టీ మారుతారన్న ఊహాగానాలు వెలువడుతున్నాయి.

గత కొంత కాలంగా విజయశాంతి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈ విషయం బిజెపి నేతలు పట్టించుకోవడం లేదు. దీంతో ఇద్దరి మధ్యగ్యాప్ పెరిగింది. తాజాగా విజయశాంతితో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడినట్లు, పార్టీలో చేరినట్లు ఊహాగానాలు వస్తున్నాయి. అయితే పార్టీలో తగిన ప్రాధాన్యతతో పాటు పదవి ఇస్తామని ఆఫర్ చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో రెండు మూడు రోజుల్లో బిజెపికి బైబై చెప్పి కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉందని అంటున్నారు.

# మరో ఐదేళ్లు ఉచిత రేషన్

>> పేదరికం నుండి బయటపడ్డారని మోడీ అన్నారు. పేదరికం నుంచి బయటపడిన వారే నేడు మోడీకి కోట్లాది దీవెనలు ఇస్తున్నారని తెలిపారు. ప్రతి పేదవాడు తన పేదరికాన్ని అంతమొందించే అతిపెద్ద సైనికుడిగా మారి మోడీకి తోడుగా ఉండేలా కొత్త విధానాలను రూపొందించామన్నారు. బిజెపి ప్రభుత్వం ఎంతో ఓర్పు, నిజాయతీతో పనిచేసింది. మోడీ ప్రజాసేవకుడు, మీ అందరికీ సోదరుడు, అతనో పేదవాడని అభివర్ణించుకున్నాడు. దేశంలోని ఏ ప్రాంతానికి వెళ్లినా పేదలకు ఉచిత రేషన్ అందేలా బిజెపి ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని ప్రధాని అన్నారు. అందుకే వన్ నేషన్, వన్ రేషన్ కార్డ్ సౌకర్యం కల్పించామన్నారు. జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం దేశంలోని 80 కోట్ల మందికి కేంద్ర ప్రభుత్వం ఉచిత రేషన్‌ను అందచేస్తుంది. డిసెంబర్ 2022లో ఈ పథకం ఒక సంవత్సరం పాటు పొడిగించబడింది. ఈ పథకం వల్ల కేంద్ర ప్రభుత్వంపై ఏటా రూ.2 లక్షల కోట్ల అదనపు భారం పడుతోంది. పేదలు రేషన్ కోసం ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. గత యేడాది కేబినెట్ సమావేశం తర్వాత కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ మంత్రి పీయూష్ గోయల్ జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం, ప్రభుత్వం బియ్యం, గోధుమలు, ముతక ధాన్యాలను వరుసగా కిలోకు రూ.3,2,1 చొప్పున అందచేస్తుందని చెప్పారు. డిసెంబర్ 2023 వరకు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతకుముందు సెప్టెంబరు 2022లో ప్రభుత్వం ఈ పథకం గడువును మూడు నెలల పాటు డిసెంబర్ 31 వరకు పొడిగించింది. కొవిడ్ సమయంలో పేద ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ఈ పథకాన్ని తీసుకొచ్చారు. 28 నెలల్లో ప్రభుత్వం పేదలకు ఉచిత రేషన్ కోసం రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు చేసిందన్నారు.

# 16 రోజులు.. 54 సభలు

>> ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొంటారు. 28న గజ్వేల్ సభతో ప్రచారం ముగించనున్నారు. ఈనెల 9న గజ్వేల్, కామారెడ్డిలో సిఎం కెసిఆర్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఇప్పటి వరకు 30 నియోజకవర్గాలలో సభలకు సిఎం హాజరయ్యారు.

ఈనెల 9 వరకు మరో 12 సభలకు హాజరుకానున్నారు. 13న దమ్మపేట, బూర్గంపాడు,నర్సంపేట, 14న పాలకుర్తి,హాలియా,ఇబ్రహీంపట్నం,15న బోధన్,నిజామాబాద్ అర్బన్, ఎల్లారెడ్డి,మెదక్, 16న ఆదిలాబాద్,బోథ్, నిజామాబాద్ రూరల్,నర్సాపూర్,17న కరీంనగర్,చొప్పదండి,హుజూరాబాద్,పరకాల, 18న చేర్యాల, 19న అలంపూర్,కొల్లాపూర్,నాగర్‌కర్నూల్,కల్వకుర్తి, 20న మానకొండూరు, స్టేషన్‌ఘన్‌పూర్,నకిరేకల్,నల్గొండ, 21న మధిర,వైరా,డోర్నకల్,సూర్యాపేట, 22న తాండూర్,కొడంగల్,మహబూబ్‌నగర్,పరిగి,23న మహేశ్వరం,వికారాబాద్,జహీరాబాద్,పటాన్‌చెరు,24న మంచిర్యాల,రామగుండం,ములుగు,భూపాలపల్లి, 25న హైదరాబాద్‌లో బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ, 26న ఖానాపూర్,జగిత్యాల,వేములవాడ, దుబ్బాక, 27న షాద్‌నగర్,చేవెళ్ల,అందోల్,సంగారెడ్డి,28న వరంగల్(ఈస్ట్,వెస్ట్),గజ్వేల్ సభలలో ప్రచారం చేయనున్నారు.



శనివారం మేడిగడ్డ ప్రాజెక్టును బిజెపి నేతలతో కలిసి పరిశీలిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

# మేడిగడ్డ ప్రాజెక్టు గంగపాలు

>> నాణ్యతలేకుండా ప్రాజెక్టును నిర్మాణం చేశారని ఈ ప్రాజెక్టుకు లక్షకోట్ల ప్రజాధనాన్ని వృధా చేసాడన్నారు. కేంద్ర ప్రభుత్వం అడిగిన 27 అంశాలకు సంబంధించిన వివరాలు ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదన్నారు.దీన్ని బట్టి చూస్తే కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి చెప్పకనె కెసిఆర్ చెపుతున్నాడన్నారు. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన వెంటనే కెసిఆర్ కుటుంబం మింగిన అవినీతి సొమ్మును తిరిగి ప్రజలకుచేరే విధంగా చూస్తామన్నారు. అదేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్టు పైన సిబిఐ సంస్థద్వార విచారణ కోరాలని సిబిఐ ద్వార విచారణ జరుగుతే అసలు అవినీతి పరుల బండారం బయట పడుతుందన్నారు. ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రాజెక్ట భవిష్యతు_ అంధకారంలో పడిపోయిందన్నారు. పిల్లర్లకు పగుళ్ల వచ్చి ప్రాజెక్ట రోజురోజుకు కుంగిపోతుందన్నారు. కేవలం మేడిగడ్డ ప్రాజెక్టే కాకుండా దీనికి అనుసంధానమైన అన్నారం సరస్వతీ బ్యారేజీ నుండి కూడ బుంగల ద్వార నీరు లీకేజీ అవుతుందన్నారు. అసలు కాళేశ్వరం ప్రాజెక్ట పూర్తి అవినీతి మయంగా మారిందన్నారు. దీనికి ముఖ్యమంత్రి కెసిఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వం భాద్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇక్కడ ప్రాజెక్టు నిర్మాణం జరిపితే భవిష్యత్తు ఉండదని ఇంజనీర్లు ఎంత చెప్పినా వినకుండా కెసిఆర్ తానే స్వంత నిర్ణయాలు తీసుకుని రికార్డుల కోసం పెద్ద ఇంజనీరులాగా నిర్మాణం చేయించి నేడు కాళేశ్వరం ప్రాజెక్టుకు భవిష్యత్తు లేకుండా పోయిందన్నారు. తొలుత మేడిగడ్డ ప్రాజెక్ట కుంగిన పిల్లర్లను ఆయన బిజెపి ఎన్నికల కమిటి చైర్మన్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, మంథని బిజెపి అభ్యర్థి చందుపట్ల సునీల్‌రెడ్డి, భూపాలపల్లి బిజెపి అభ్యర్థి కీరి_రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

**పోలీసుల భారీ బందోబస్తు**

మేడిగడ్డ బ్యారేజీని పరిశీంచటానికి కేంద్రమంత్రి బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి శనివారం మేడిగడ్డకు రావటంతో పోలీసులు ముందుజాగ్రత్త భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రాహూల్‌గాంధీ మేడిగడ్డకు వచ్చిన సందర్భంగా కార్యకర్తల హంగామా చేయటంతో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని భావింవిన పోలీసులు ముందుజాగ్రత్తగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సిపిఐకి కొత్తగూడెం ఒక ఎమ్మెల్సీ!

>> సీపీఎంతో కలిసి ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలు పోటీ చేసేలా ఆలోచన చేయాలని సమావేశంలో నిర్ణయించారు. అయితే కాంగ్రెస్‌తో మరోసారి చర్చించిన అనంతరం నిర్ణయం తీసుకోవాలని సమావేశంలో అభిప్రాయం వ్యక్తం అయింది. సమావేశం శుక్రవారం రాత్రి 8 గంటల వరకు కొనసాగగా.. రాత్రి పొద్దుపోయాక సీపీఐ నాయకులు టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డితో సమావేశమయ్యారు. సమావేశంలో కొత్తగూడెం సీటు సీపీఐకి ఇవ్వడంతోపాటు ఒక ఎమ్మెల్సీ ఇవ్వడానికి కాంగ్రెస్ అంగీకరించింది. ఈ సమయంలో మునుగోడులో ఫ్రెండ్లీ పోటీ చేయాలని ప్రతిపాదన వచ్చిందని సీపీఐ నేతలు కాంగ్రెస్ వారికి చెప్పగా.. అలా ఎలా పోటీ చేస్తారని అనడంతో ఫ్రెండ్లీ పోటీకి కూడా సీపీఐ దూరం అయినట్టు తెలిసింది. సీపీఐ, కాంగ్రెస్ పార్టీల మధ్య కుదిరిన ఒప్పందంకు సంబంధించి అధికారికంగా కాంగ్రెస్ నేతలు కొందరు సీపీఐ రాష్ట్ర కార్యాలయానికి వచ్చి నేడు(ఆదివారం) అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఆదివారం వీలుకాకపోతే సోమవారం అయినా కాంగ్రెస్ నేతలే సీపీఐ ఆఫీసుకు వచ్చి ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే సీపీఐతో కుదిరిన ఒప్పందం ప్రకారమే సీపీఎంను కూడా ఒప్పించాలని కాంగ్రెస్ ప్రయత్నం చేస్తున్నట్టు తెలుస్తోంది. సీపీఎంకు నల్గొండలోని మిర్యాలగూడ సీటును ఇవ్వడమే కాకుండా వారికి కూడా ఒక ఎమ్మెల్సీ ఇవ్వడానికి కాంగ్రెస్ సిద్ధంగా ఉంది. ఇదే అంశాన్ని వారితో కూడా ఒప్పించాలని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 05-11-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
అష్టమి రా.3.18,
పుష్యమి ఉ.10.29,
వ.మ.12.49-2.37
దు.సా.4.03-4.48
శుభసమయం లేదు, స్వాతి కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వారఫలం

**మేషం :** మధ్యవర్తిత్వం ద్వారా లబ్ది పొందుతారు. ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

**వృషభం :** ముఖ్యమైన కార్యక్రమాలు ఒడిదుడుకులు లేకుండా పూర్తి చేయగలుగుతారు.

**మిథునం :** ఉద్యోగస్తులకు ఈ రోజు చెప్పుకోదగిన మంచి మార్పులను గ్రహస్థితి సూచిస్తోంది.

**కర్కాటకం :** వ్యాపార విస్తరణ కార్యక్రమాలపై దృష్టిని సారిస్తారు. గోప్యంగా వ్యవహరిస్తారు.

**సింహం :** దేవాలయ సందర్శనం చేసుకుంటారు.అన్ని విషయాలు మీ అదుపులో ఉన్నట్లుగా భావిస్తారు.

**కన్య :** తొందరపాటు తనం వల్ల ఒక సందర్భంలో తాత్కాలికంగా ఇబ్బంది పడతారు.

**తుల :** జీవిత భాగస్వామితో సంప్రదింపులు జరిపేటప్పుడు సంయమనం పాటించండి.

**వృశ్చికం :** మిత్రులకు మీ వంతు సహాయాన్ని అందజేస్తారు. ఆరోగ్యం విషయంలో శ్రద్ధఅవసరం

**ధనుస్సు :** అధునాతన సాంకేతిక పరికరాలను ఉపయోగించుకొని లబ్ది పొందుతారు.

**మకరం :** విలువైనకాలాన్ని మీకు అనుకూలంగా మలచుకుంటారు. పొదుపు పథకాలు అవలంబిస్తారు.

**కుంభం :** ముక్కుసూటితనం వల్ల కొన్ని ఇబ్బందులు ఏర్పడినా అవి తాత్కాలికమే అవుతాయి.

**మీనం :** క్రమశిక్షణాయుతమైన మీ పద్ధతుల వలన నేడు లాభపడతారు. సంతాన పురోభివృద్ధి బాగుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తాం

>> రాష్ట్ర సాధన ద్వారా సాధించుకోవాల్సి సామాజిక న్యాయం కనుచూపు మేరలో కనపడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు అభిష్టానికి అనుగుణంగా నడుచుకోవాల్సిన ప్రభుత్వం ఇందుకు తిలోదకాలు ఇచ్చిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించే క్రమంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రగమ ఆంజేయులు, దయాకర్, బైరి రమేష్, హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్ రాజు, గీతాంజలి, లక్ష్మణ్, వెంకటాచారి, ప్రవీణ్, మధు, అవినాష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు సిఎంలు దొరికారు.. ఓటర్లే లేరు!

>> తెలంగాణ కావాల్నా అని మాట్లాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై కెటిఆర్‌పై నిప్పులు చెరిగారు. నిజంగా ఈ రోజు జరుగుతున్న పోరాటం... నవంబర్ 30న ఢిల్లీ దొరలకు,నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు మధ్య జరుగుతున్న పంచాయతీ ఇది అని కెటిఆర్ పేర్కొన్నారు. ఈ ఢిల్లీ దొరల ముందు ఎట్టి పరిస్థితుల్లో కెసిఆర్‌గానీ, బిఆర్ఎస్ పార్టీగానీ తల దించదు. ఎందుకంటే మాకు ఆ చిత్తశుద్ధి ఉందని, తెలంగాణ సాధించిన బిడ్డలుగా రోషం, పౌరుషం ఉందని,ఈ సన్నాసుల ముందు ఎన్నటికీ తల దించమని కెటిఆర్ స్పష్టం చేశారు.

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:04/11/23

DAY - SINGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 398746
2nd Prize Rs.7000/- 70447
3rd Prize Rs.3500/-
02765 10517 11994 33642 43354
47833 60763 61242 67497 91188
4th Prize Rs.200/-
0573 2522 4103 4485 5412 5818 6226
6442 6840 7808
5th Prize Rs.100/-
1921 2432 2764 3262 3347 4551 4753
5062 5869 7897
6th Prize Rs.50/-
0034 1530 2440 3514 4816 6191 8071
0226 1620 2443 3706 4841 6445 8365
0241 1637 2502 3859 4894 6570 8594
0448 1753 2600 4148 4922 6629 8862
0514 1816 2621 4158 5020 6680 8932
0630 1877 2649 4176 5069 6959 9384
0722 1946 2683 4180 5158 7103 9562
0748 1967 2779 4183 5291 7108 9597
0782 2050 2792 4266 5384 7296 9655
0793 2086 3028 4290 5551 7419 9799
1082 2145 3029 4354 5637 7437
1154 2292 3056 4409 5939 7681
1168 2313 3066 4524 5950 7687
1195 2354 3148 4567 6102 7749
1488 2401 3311 4645 6105 7892

DAY - KUIL SERIES Dr No:211
1st Prize Rs.100000/- 462310
2nd Prize Rs.7000/- 88886
3rd Prize Rs.3500/-
12315 13762 43252 51794 53073
63298 67872 78826 79870 83621
4th Prize Rs.200/-
0215 0436 2251 4145 4781 5624 6082
7389 9291 9678
5th Prize Rs.100/-
0145 0369 0540 1180 2740 4440 5036
6611 9702 9814
6th Prize Rs.50/-
0270 1667 3537 5176 6410 7668 9243
0430 1787 3571 5214 6441 7766 9255
0517 1867 3925 5269 6460 7798 9369
0652 2546 4105 5380 6541 7869 9521
0654 2553 4249 5450 6630 7908 9527
0731 2643 4386 5649 6708 8102 9653
0734 2650 4551 5789 6709 8265 9700
0903 2653 4857 5896 6770 8328 9726
1050 2917 4904 6013 6797 8386 9952
1113 3008 4907 6036 6883 8681 9985
1174 3020 4932 6197 6930 8817
1195 3202 5048 6319 7070 8834
1206 3204 5113 6380 7163 8841
1253 3291 5118 6383 7518 9011
1457 3461 5148 6406 7575 9131

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:04/11/23

DAY - ROSA SERIES Dr No:211
1st Prize Rs.100000/- 561592
2nd Prize Rs.7000/- 55676
3rd Prize Rs.3500/-
10114 26350 28930 38240 42080
49068 53788 55111 70583 95368
4th Prize Rs.200/-
0387 1202 1737 2974 5072 5627 5716
6671 9571 9710
5th Prize Rs.100/-
1274 2841 3073 3707 3968 4686 4950
5405 5787 9851
6th Prize Rs.50/-
0129 1835 3161 4486 6014 7655 8787
0145 2122 3220 4492 6097 7724 9049
0161 2170 3259 4507 6175 7751 9103
0173 2271 3296 4520 6212 7822 9221
0422 2323 3408 4556 6492 7919 9261
0618 2400 3510 4591 6511 8008 9343
0662 2513 3526 4635 6519 8015 9431
0946 2820 3650 4691 6549 8083 9446
0957 2847 3765 4968 6781 8117 9628
1058 2891 3791 5002 7065 8429 9990
1135 2906 3792 5198 7088 8432
1404 3005 4202 5580 7206 8455
1568 3099 4228 5600 7272 8516
1601 3132 4369 5756 7550 8605
1802 3138 4430 5867 7562 8641

DAY - DEAR SERIES Dr No:211
1st Prize Rs.100000/- 346873
2nd Prize Rs.7000/- 35683
3rd Prize Rs.3500/-
24331 29261 36929 44719 49555
59845 60757 84010 86156 99875
4th Prize Rs.200/-
0104 1625 2436 2830 4228 4267 5245
6331 9745 9972
5th Prize Rs.100/-
1393 1788 2250 4307 5677 6423 6526
8929 9436 9500
6th Prize Rs.50/-
0048 1351 2339 3903 5093 6695 9346
0049 1408 2491 3987 5266 7008 9460
0069 1472 2516 4068 5369 7250 9479
0237 1609 2710 4139 5514 7425 9534
0333 1694 2762 4140 5568 7629 9559
0356 1792 3241 4166 5613 7892 9578
0395 1891 3273 4253 5618 8001 9603
0618 1912 3359 4313 5633 8030 9755
0670 1958 3401 4432 6032 8032 9869
0965 1980 3425 4472 6206 8070 9904
1062 2128 3462 4600 6303 8550
1072 2202 3494 4723 6305 8761
1106 2208 3699 4749 6337 9049
1179 2258 3748 4929 6604 9079
1333 2304 3853 4964 6667 9151

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:04/11/23

DAY - THANGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 921355
2nd Prize Rs.7000/- 87788
3rd Prize Rs.3500/-
04601 07539 22015 48296 50941
57371 59788 91628 96632 96807
4th Prize Rs.200/-
0365 1356 1863 2667 3851 4281 5673
6246 6796 9161
5th Prize Rs.100/-
2942 3132 5844 6061 6087 7275 7490
7674 8233 8897
6th Prize Rs.50/-
0096 1144 2523 3871 4963 7161 8565
0152 1323 2563 3879 5073 7222 8713
0225 1338 2572 3927 5137 7330 8840
0344 1591 2882 4000 5219 7579 8849
0372 1647 3013 4127 5235 7645 9139
0411 1697 3062 4141 5378 7654 9235
0473 1766 3126 4271 5554 7705 9434
0494 1982 3129 4290 5699 7913 9771
0588 1989 3135 4455 5895 8022 9820
0649 2126 3299 4566 5931 8114 9883
0709 2311 3311 4575 6256 8313
0882 2369 3507 4604 6535 8451
0884 2392 3600 4713 6619 8452
0932 2442 3668 4746 6620 8491
0943 2503 3686 4922 6870 8552

DAY - VAIRAM SERIES Dr No:70
1st Prize Rs.50000/- 728628
2nd Prize Rs.7000/- 24211
3rd Prize Rs.3500/-
08273 10457 23501 23910 33082
53441 60363 61197 82058 94429
4th Prize Rs.200/-
0882 1143 1986 2319 3093 4514 6563
6786 7100 9533
5th Prize Rs.100/-
1414 1985 2875 3025 3195 4888 6089
6461 7212 8411
6th Prize Rs.50/-
0006 2239 3575 5217 6660 7456 8711
0484 2351 3689 5222 6731 7567 8851
0626 2383 3699 5245 6778 7642 9206
0823 2401 3721 5362 6809 7714 9243
0909 2458 3753 5386 6839 7839 9367
0993 2612 3907 5410 6853 7841 9721
1001 2691 4034 5737 6929 7847 9784
1359 2737 4146 5842 7053 7853 9850
1402 2764 4425 5881 7185 7920 9855
1543 2940 4432 6078 7259 7941 9958
1635 3264 4750 6213 7298 8001
1665 3322 4795 6278 7310 8204
1823 3366 4943 6479 7316 8312
1874 3427 5018 6525 7364 8506
2044 3498 5105 6567 7435 8511

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:04/11/23

DAY - NALLANERAM SERIES Dr No:211
1st Prize Rs.50000/- 769250
2nd Prize Rs.7000/- 29243
3rd Prize Rs.3500/-
08038 09971 25029 30656 48306
51136 59385 73737 94264 95749
4th Prize Rs.200/-
0767 1768 2388 2912 3107 3872 5771
6106 8834 9027
5th Prize Rs.100/-
0399 0864 1484 5191 6894 7493 8168
8382 8879 8962
6th Prize Rs.50/-
0261 2076 3459 5159 6436 7929 9073
0324 2081 3536 5317 6442 7977 9096
0515 2177 3644 5348 6456 8023 9130
0602 2283 3689 5502 6638 8116 9206
0692 2379 3742 5579 6857 8308 9221
0700 2438 3805 5658 6949 8383 9316
0780 2485 4271 5675 7018 8401 9386
0805 2608 4302 5751 7062 8431 9725
0812 2671 4417 5887 7367 8451 9731
0910 2897 4478 5963 7391 8534 9839
0945 3218 4501 6095 7430 8571
1220 3288 4711 6112 7527 8738
1371 3355 4829 6175 7586 8811
1575 3358 5001 6285 7642 8919
1831 3415 5102 6296 7647 8966

DAY - MANI SERIES Dr No:70
1st Prize Rs.50000/- 952181
2nd Prize Rs.7000/- 57814
3rd Prize Rs.3500/-
09138 10484 15157 24391 34691
54425 60164 61140 73155 92012
4th Prize Rs.200/-
0078 0382 1271 2609 4153 6396 6673
7921 7967 8485
5th Prize Rs.100/-
1209 2293 2716 3433 4257 5912 6139
6292 7749 8342
6th Prize Rs.50/-
0317 1972 3051 4020 5567 7801 8965
0353 1990 3211 4034 5754 7844 9008
0552 2055 3318 4095 5760 7859 9045
0583 2178 3380 4201 5804 7900 9079
0885 2199 3441 4242 5805 8020 9183
1014 2471 3442 4300 5909 8038 9304
1183 2511 3528 4604 5962 8058 9349
1307 2616 3687 4653 6260 8261 9568
1332 2648 3689 4759 6638 8399 9784
1382 2661 3701 4860 6754 8688 9939
1530 2790 3705 4868 6792 8689
1567 2810 3773 4890 6820 8715
1836 2914 3776 5051 6856 8778
1859 2926 3785 5291 7126 8935
1942 2946 3814 5311 7590 8954

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:04/11/23

DAY - KUMARAN SERIES Dr No:211
1st Prize Rs.50000/- 942763
2nd Prize Rs.7000/- 23746
3rd Prize Rs.3500/-
08458 49328 55737 62114 64427
67334 80331 91703 92556 96925
4th Prize Rs.200/-
1500 1778 2938 3750 4515 5972 6131
7591 8991 9472
5th Prize Rs.100/-
0539 1027 1665 1882 2107 7101 7829
8232 8311 8885
6th Prize Rs.50/-
0079 1930 3215 4842 5944 7439 8851
0242 1953 3273 4845 5964 7620 8882
0307 2115 3412 4921 6009 7673 9064
0312 2209 3716 5032 6076 7759 9376
0569 2339 3862 5220 6244 7830 9479
0763 2511 3911 5265 6504 7867 9548
0892 2691 3946 5455 6544 7988 9563
0947 2854 4066 5468 6598 8029 9796
1130 2868 4071 5499 6613 8230 9828
1230 2873 4171 5517 6653 8443 9847
1314 2899 4365 5521 6821 8535
1322 2906 4395 5569 6835 8550
1379 2914 4482 5579 7027 8593
1650 2997 4558 5774 7234 8689
1695 3199 4686 5875 7298 8806

DAY - VISHNU SERIES Dr No:211
1st Prize Rs.50000/- 637116
2nd Prize Rs.7000/- 48339
3rd Prize Rs.3500/-
24924 44473 51715 66785 67915
68789 78159 80701 95657 97841
4th Prize Rs.200/-
0945 0959 1041 1615 1867 2110 3538
6386 6627 8236
5th Prize Rs.100/-
0281 0708 2924 3080 3089 4170 5689
5939 7197 8794
6th Prize Rs.50/-
0154 1648 3810 5413 6970 8253 9314
0372 1827 4063 5437 7058 8267 9412
0477 1967 4140 5519 7082 8349 9449
0615 1983 4296 5524 7208 8477 9585
0644 2013 4348 5648 7235 8483 9586
0660 2575 4350 5844 7251 8587 9666
0894 2599 4385 5921 7307 8667 9675
0955 2917 4497 6184 7333 8740 9709
1027 3015 4529 6218 7352 8786 9751
1287 3179 4705 6285 7421 8918 9787
1364 3191 4895 6348 7593 8978
1368 3287 4935 6429 7722 9020
1393 3320 4952 6492 7842 9028
1490 3660 5182 6740 7854 9260
1597 3779 5351 6755 8012 9262

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:04/11/23

SWARNALAXMI SERIES Dr No:211
1st Prize Rs.50000/- 831325
2nd Prize Rs.7000/- 42909
3rd Prize Rs.3500/-
18393 29952 31604 42543 53439
64450 86235 86761 97201 97619
4th Prize Rs.200/-
0211 0665 2161 2870 5438 5695 6159
7861 8050 8188
5th Prize Rs.100/-
0425 0906 3048 3051 4714 5304 5891
7597 7937 8094
6th Prize Rs.50/-
0261 2266 3451 5106 6112 7401 8902
0303 2305 3651 5208 6228 7498 8912
0324 2452 3697 5278 6384 7703 9263
0607 2463 3799 5307 6414 7942 9318
0850 2533 3803 5430 6429 7963 9354
1273 2545 3851 5643 6434 8141 9385
1328 2638 3980 5694 6505 8165 9446
1330 2672 4121 5752 6791 8204 9469
1591 2711 4349 5836 6812 8239 9481
1620 2729 4357 5841 6901 8265 9607
1846 2772 4540 5848 7048 8489
1917 2879 4628 5958 7107 8496
1941 2891 5016 5970 7141 8697
2197 3224 5031 5992 7209 8802
2235 3377 5033 6016 7360 8830

DAY - LION SERIES Dr No:70
1st Prize Rs.50000/- 952990
2nd Prize Rs.7000/- 96228
3rd Prize Rs.3500/-
17896 28979 39667 41949 52708
63719 74817 85575 85984 96577
4th Prize Rs.200/-
0488 0985 1043 2493 2992 4231 4358
4701 9021 9935
5th Prize Rs.100/-
0119 0805 1110 2714 5078 7223 7269
8009 8015 8443
6th Prize Rs.50/-
0059 2032 3733 4934 6981 8160 9402
0148 2208 3774 5091 6986 8184 9493
0155 2226 3846 5350 7019 8230 9528
0299 2282 3970 5434 7104 8271 9746
0317 2495 4025 5577 7146 8475 9836
0674 2801 4140 5642 7214 8630 9844
0768 2935 4211 5703 7252 8721 9850
0885 2945 4253 5771 7384 8829 9857
1244 2959 4261 5884 7587 8929 9933
1261 3000 4322 5918 7645 8968 9940
1354 3234 4342 6169 7660 9074
1593 3246 4347 6194 7717 9228
1804 3250 4426 6208 8072 9235
1916 3404 4818 6858 8085 9244
1932 3666 4845 6919 8124 9273


hmda Growing Global
హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
5వ అంతస్తు, స్వర్ణజయంతి కాంప్లెక్స్,సంజీవరెడ్డి నగర్ రోడ్, అమీర్‌పేట,హైదరాబాద్-500082.
నెం.బి5/12/2019 సంక్షిప్త టెండరు ప్రకటన తేదీ:04.11.2023
MM జిల్లా, కూకట్‌పల్లి మండలం, మూసాపేట గ్రామం HMDA భూమిలో మందుగుండు దుకాణాల ఏర్పాటుకు భూమి తాత్కాలిక లీజు.
ఇందుమూలముగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (HMDA) మూసాపేట (గ్రామం) మెట్రోకు ఆనుకొని వున్న బహిరంగ ప్రదేశంలో నవంబర్ 2023 నెలలో మందుగుండు దుకాణాలు నెలకొల్పడానికి లీజు ప్రాతిపదికన దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.
ఆసక్తిగల వ్యక్తులు/సంస్థలు HMDA వెబ్‌సైట్ www.hmda.gov.in నుండి దరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకోనవచ్చును. మరియు దరఖాస్తులు హైదరాబాద్, అమీర్‌పేట, స్వర్ణజయంతి కాంప్లెక్స్, 5వ అంతస్తు, నార్త్ వింగ్, HMDA ఎస్టేట్ కార్యాలయంలో ఉంచిన టెండరు బాక్స్‌లో వేయవచ్చును.
1) డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ మరియు సమయం : 05.11.2023 ఉ.10.30గం.
2) టెండర్ దాఖలుకు చివరి తేదీ మరియు సమయం : 07.11.2023 మ.3.00గం.
3) టెండర్ తెరచు తేదీ మరియు సమయం : 07.11.2023 సా.4.00గం.
సం/-. కార్యదర్శి, HMDA.



GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
NOTICE INVITING TENDER - Reverse Tender

| | | |
|---|---|---|
| 1. | Department Name | : Greater Visakhapatnam Municipal Corporation Visakhapatnam |
| 2. | Tender Number | : 02/2023-24/CE/SE(P2)/EE(PD-IV)/DT.03.11.2023. 1st Call (Open /Reverse Tender) |
| 3. | Tender Subject | : Providing 350 mm dia DI k9 pumping main from church to Govt. Stadium, providing 250 mm dia DI K9 pumping main from Market to old 450 KL GLSR and providing 3 Nos of 37.5 KW clear water pumpsets at Kondapeta sump with 2 (Two)years operation and maintenance for the above work from the date of commencement of scheme (Package-I). |
| 4. | Estimated contract value | : Rs.3,66,14,391/- |
| 5. | Period of Contract | : 06 Months |
| 6. | Transaction fee payable to | : M/s. Vupadhi Techno Service Pvt. Ltd |
| 7. | Bid Document Download Start Date & Time | : 03.11.2023 at 8.00 PM |
| 8. | Bid submission closing Date | : 18.11.2023 at 5.00 PM |
| 9. | Contact Details | : Eepd4gvmc@gmail.com, Cell No.9912872224 |

For Commissioner, GVMC

# చంద్రబాబును పరామర్శించిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్

## ఎపి అభివృద్ధి కోసం మినీ-ఉమ్మడి మేనిఫెస్టో రూపకల్పనపై చర్చ





**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 4:** తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో హైద రాబాద్‌లో శనివారం నాడు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. బెయిల్‌పై విడుదలైన ఆయనను పవన్ కల్యాణ్ పరామర్శించారు. దాదాపు 2 గంటలకు పైగా చంద్రబాబు-పవన్ కల్యాణ్ బేటీ కొనసాగింది. ఈ సమావేశంలో నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. తెలంగాణ ఎన్నికలు, ఏపీలోని తాజా రాజకీయాలపై మాట్లాడారు. ఉమ్మడి మేనిఫెస్టో రూపకల్పన మీద చంద్రబాబు-పవన్ చర్చించారు. వివిధ అంశాలతో మినీ, ఉమ్మడి మేనిఫెస్టో రూపొందించాలని తెలుగుదేశం-జనసేన నిర్ణయం తీసుకోనుంది. తెలుగుదేశం అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ల మధ్య జరిగిన దాదాపు రెండున్నర గంటల భేటీలో ఉమ్మడి మేనిఫెస్టో రూపకల్పన అంశాలే ప్రధానంగా చర్చకు వచ్చాయి. షణ్ముఖ వ్యూహం పేరిట జనసేన తరఫున ఆరు అంశాలను పవన్ కల్యాణ్ చంద్రబాబుకు ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. సంపన్న ఆంధ్రప్రదేశ్ పేరిట వివిధ రంగాలకు ఆర్థిక ప్రోత్సాహం ఇస్తూ పారిశ్రామికంగా ఉద్యోగాల కల్పన దిశగా అభివృద్ధి చేసే ప్రణాళిక రూపకల్పనను సూచించినట్లు సమాచారం. అమరావతి రాజధానిగా కొనసాగిస్తూ విశాఖ, తిరుపతి, విజయవాడలను క్లస్టర్ల వారీగా మహానగరాలుగా అభివృద్ధి చేయాలని ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. బిపిఎల్ కుటుంబాలు ఇళ్ల కట్టుకోవాలన్నా, లేక ఇళ్ల మరమ్మతులకు చేసుకోవాలన్న ఉచితంగా ఇసుక పంపిణీ చేయటం, దాదాపు 30లక్షల భవన నిర్మాణ కార్మికులకు చేయూత ఇచ్చేలా ప్రత్యేక కార్యాచరణపై చర్చించినట్లు సమాచారం. సౌభాగ్య పథకం పేరిట ఏటా లక్ష మంది యువ పారిశ్రామికవేత్తలకు చిరు వ్యాపారాలు, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు నడుపుకునేలా 10 లక్షల రూపాయల చొప్పున సాయం అందించి, తద్వారా కొత్త ఉద్యోగాల కల్పన జరిగేలా ప్రణాళికలను పవన్ కల్యాణ్ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది.

**వ్యవసాయం-బంగారు ఫలసాయం**

వ్యవసాయం-బంగారు ఫలసాయం పేరిట ఉద్యాన రైతులకు 5వేల కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయటంతో పాటు, ఆ పంటలు పండే ప్రాంతాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సహించాలని నిర్ణయించారు. మైనర్ ఇరిగేషన్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సహించి వ్యవసాయ ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రతిపాదించారు. మైనర్ ఇరిగేషన్ రంగాన్ని ప్రోత్సహించి వ్యవసాయ ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రతిపాదించారు. మన ఏపీ మన ఉద్యోగాలు పేరిట ప్రతి ఏటా ఏపీపీఎస్సీ ద్వారా సకాలంలో పోస్టుల భర్తీ చేయటం, ప్రైవేటు రంగంలోనూ ఉపాధి అవకాశాలు కల్పించే చర్యలను పవన్ ప్రతిపాదించారు. సిపిఎస్ రద్దు చేసి పాత పింఛన్ విధానం అమలు హామీకి మేనిఫెస్టోలో చేర్చాలని సూచించినట్లు తెలుస్తోంది. పవన్ కల్యాణ్ చేసిన ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించిన చంద్రబాబు త్వరలో మరోసారి సమావేశమై ఉమ్మడి మేనిఫెస్టో ప్రకటించాలని నిర్ణయించినట్లు సమాచారం.

# మేడిగడ్డ బ్యారేజ్‌పై బిజెపి, కాంగ్రెస్ రాజకీయం

## ● మీట్ ది ప్రెస్‌లో మంత్రి మల్లారెడ్డి



శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీట్‌దిప్రెస్‌లో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** మేడిగడ్డ బ్యారేజ్‌పై బిజెపి, కాంగ్రెస్‌లు రాజకీయం చేస్తున్నాయరని మంత్రి మల్లారెడ్డిమండిపడ్డారు. కిషన్‌రెడ్డి కేంద్రానికి లెటర్‌రాయడం, హుటా హుటిన కేంద్రబృందం రావడం, ఒక్కరోజులోనే రిపోర్టు ఇవ్వడం ఇవన్నీ ఆయా పార్టీల ఎన్నికల స్టంట్స్ అని ఆరోపించారు. శనివారం సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీట్‌దిప్రెస్‌లో మాల్లారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అంటే స్కామ్.. కెసిఆర్ అంటే నీళ్ల అనిఅన్నారు. కులవృత్తులను ఆదుకున్న ఏకైక సీఎం కెసిఆరేనని ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాల్లో దేశంలోనే నెంబర్ 1స్థానంలో ఉందన్నారు. అంతకుముందు 55ఏళ్ల పాలించిన కాంగ్రెస్ దేశానికి ఏం చేసిందని ప్రశ్నించారు..? ముస్లిం, మైనార్టీలను ఓటుబ్యాంకుగానే వాడుకుంటుందని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంతో చిన్నచిన్న కర్మాగారాలు మూతపడి కార్మికులు రోడ్డున పడ్డ విషయాన్ని అందరూ గుర్తించా లన్నారు. మల్కాజ్‌గిరిలో రేవంత్‌రెడ్డి ఎంపిగా గెలిచాక ఇప్పటికీ నియోజక వర్గంలో ముఖం చూపించలేదని పిసిసి అదవిని పైసలు పెట్టికొను ఎమ్మెల్యే సీట్లపై పైరవీలు చేస్తూ మళ్ళీ డబ్బులు వసూలు చేస్తున్నాడని ఆరోపించారు. రేవంత్ తాను సిఎం అవుతానంటూ కలలు కంటున్నాడని అసలు ఆఆవకాశమే లేదన్నారు.

దేశంలోనే నెంబర్‌వన్ నియోజకవర్గం ఏదైనా ఉందంటే అదిమల్లారెడ్డి ప్రాథినిధ్యం వహిస్తున్న మేడ్చల్ అని 13మంది ఛైర్మన్లు, మేయర్లు ఉన్న నియోజకవర్గం తనదేనన్నారు. నియోజకవర్గంలో అన్నిచోట్లరోడ్లు వేశామనిఅయితే ఇంకా చేయాల్సిన పనులు ఉన్నాయన్నారు. దేవుడు తనకు అన్నీఇచ్చాడని అందుకే ప్రజలకు సేవచేసేందుకు రాజకీయాల్లోకి వచ్చానన్నారు. పేదప్రజలకు ఎలాంటి పనులు చేసినా వారు జీవితాంతం గుర్తుపెట్టుకుంటారని పిల్లలకు చదువు చెప్పించేంది..యవతకు ఉద్యోగాలు ఇప్పించేది సిఎం కెసిఆర్ ఒక్కరేనని అందుకే ఈఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించు కుందామని మాల్లారెడ్డి పిలుపునిచ్చారు.

# ఫాక్స్‌కాన్ గ్రూప్‌నకు డికె లేఖ ఫేక్

## ● మార్ఫింగ్ లేఖపై సైబర్ పోలీసులకు డికె శివకుమార్ ఫిర్యాదు

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** ఫాక్స్‌కాన్‌కు కంపెనీని కర్నాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ బెంగుళూర్‌కు ఆహ్వానిస్తూ రాసిన లేఖ తెలంగాణలో రాజకీయ ప్రకంపనలు పుట్టించింది. సామాజిక మాధ్యమాల్లో తిరుగు తున్న కర్నాటక ఉపముఖ్యమంత్రి లేఖను కెటిఆర్ శనివారం ప్రస్తావిస్తూ ఇక్కడి నుంచి సాఫ్ట్‌వేర్ కంపెనీలను తరలించే ప్రమాదంను ఎత్తిచూపారు. తెలంగాణలో త్వరలో తమ ఫ్రెండ్లీ ప్రభుత్వం వస్తుందని ఫాక్స్‌కాన్ కంపెనీ తరలింపుకు ఏలాంటి ఆటంకాలు వుండవని శివకుమార్ రాసిన లేఖలో పేర్కొన్నారని కెటిఆర్ ఆరోపించారు. హైదరాబాద్‌లోని కంపెనీలు బెంగుళూర్‌కు తరలించాలని కర్ణాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ లేఖ రాశారని ఐటి శాఖమంత్రి కెటిఆర్ ఆరోపించగా, నేను ఎవరికి లేఖలు రాయలేదని డికె శివకుమార్ ట్విట్టర్ వేదిక గా స్పందించారు. తెలంగాణలో ఎన్నికలు జరుగుతున్న వేళ ఫాక్స్‌కాన్ గ్రూప్‌కు వచ్చిన లేఖ వివాదస్పద అంశంగా మారింది. ఫాక్స్‌కాన్ గ్రూప్ కోసం లేఖ రాసినట్లు చెబుతున్న మంత్రి కెటిఆర్ వ్యాఖ్యలనడు కర్ణాటక ఉపముఖ్యమంత్రి డికెశివకుమార్ ఖండించారు. ఫాక్స్‌కాన్ గ్రూప్‌నకు లేఖ రాసినట్లు వస్తున్న వార్తలను ఎక్స్ వేదికపై శివకుమార్ తోసిపుచ్చారు. యాపిల్ కంపెనీ ప్లాంట్‌ను బెంగూళూర్‌కు ఆహ్వానించినట్లు లేఖలో పేర్కొన్నారు. తన పేరుతో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నది . ఫేక్ లేఖ అని కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికెశివకుమార్ ఖండించారు. యాపిల్ కంపెనీని బెంగుళూర్‌కు ఆహ్వానించినట్లు సోషల్ మీడియాలో జరిగే ప్రచారం నమ్మకూడదని ఆయన తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నకిలీ లేఖపై సైబర్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైందని ఇది ఫేక్ అంటూ ట్వీట్ చేశారు.

**తప్పుడు ప్రచారంలో దిట్ట**

**మంత్రి కెటిఆర్ : కిరణ్‌కుమార్ రెడ్డి**

కెటిఆర్ ఫాల్స్ ప్రచారంలో నెంబర్ 1 అని కర్నాటక ఉప ముఖ్యమంత్రి ఫాక్స్‌కాన్ కంపెనీకి లేఖరాశారని కాంగ్రెస్‌పై బుదర జల్లే ప్రయత్నం చేస్తున్నారని పిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కాళేశ్వరం అంశంను పక్కదారి పట్టించడానికి ఈ విధమైన తప్పుడు ఆరోపణలతో ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

కెటిఆర్ గ్రామస్థాయి బూత్‌స్థాయి నాయకుడివలే మాట్లాడుతున్నారు. ఫేక్‌న్యూస్ మార్ఫింగ్ చేసి తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు. మేము కర్నాటక సంక్షేమ పథకాలను చూడటానికి ఉస్మానియాలో బస్సుపెడితె కెటిఆర్ ముఖం చాటేశారని విమర్శలు గుప్పించారు. డికె లెటర్ హెడ్‌ను ట్యాంపర్ చేసిన కేసు కూడా పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రతిష్ఠదిగజార్చే పనిలో కెటిఆర్ వున్నారని ఆరోపించారు.

# తమ్ముడూ... అన్నీ తెలిసి అటు ఎందుకు వెళ్లావు?

## మంత్రి కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన రాకేశ్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 4:** ఇటీవల బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పదవికి, ఆ పార్టీకి రాజీనామా చేసిన ఏనుగు రాకేశ్‌రెడ్డి శనివారం తెలంగాణ భవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. రాకేశ్‌రెడ్డికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి కెటిఆర్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కడియం శ్రీహరి, జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. వరంగల్ వెస్ట్ నుంచి బిజెపి టికెట్ ఆశించారు. రాకేశ్‌రెడ్డి తనకు టిక్కెట్ దక్కకపోవడంతో ఆయన రెండు రోజుల క్రితం పార్టీకి, పదవులకు రాజీనామా చేశారు. ఆ తర్వాత రాకేశ్‌రెడ్డిని కడియం శ్రీహరి ఆయన నివాసంలో కలిసి, బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. దీంతో శనివారంనాడు ఆయన అధికార పార్టీ బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ... ఇప్పుడు తమ్ముడు రాకేశ్ మాట్లాడుతుండగా తాను మనసులో ఓ మాట అనుకున్నానని, కెసిఆర్ ప్రవేశపెట్టిన అన్ని స్కీములను ఆయన చెప్పాడని కెసిఆర్ ఎంతో చేశాడని చెప్పాడని, కానీ అన్నీ తెలిసి ఇన్ని రోజులు అటు(బిజెపి) ఎందుకు ఉన్నావు తమ్ముడు? అని నవ్వుతూ అడిగారు. అన్నీ తెలుసు... మనసులో ప్రేమ ఉంది... కాకపోతే రాజకీయం కాబట్టి అటు ఉండాలి కాబట్టి... విమర్శలు చేయాలి కాబట్టి చేశాడు' అంటూ భుజం తట్టాడు. బిజెపిలో పదేళ్ల ఉండి ఆ పార్టీ కోసం ఎంత గట్టిగా పనిచేశావో రేపటి రోజు ఇక్కడ (బిఆర్ఎస్ కోసం) అంతకంటే ఎక్కువ పనిచేయాలని రాకేశ్‌రెడ్డికి కెటిఆర్ సూచించారు. పార్టీ కోసం ఓ సైనికుడిలా పని చేయాలన్నారు. తాను ఉడుతా భక్తిలా పనిచేస్తానని రాకేశ్‌రెడ్డి మంచి మాట చెప్పారని పేర్కొన్నారు. ఎవరైనా మొదట కార్యకర్తలమే అన్నారు. తాను కూడా రాకేశ్‌రెడ్డిలా 2004లో అమెరికాల ఉద్యోగానికి రాజీనామా చేసి, ఇక్కడే ఉద్యోగం సంపాదించు కొన్నానని, నెలకు తనను నాలుగున్నర లక్షలు వస్తుండెనన్నారు. అదే సమయంలో కరీంనగర్ నుంచి కెసిఆర్ రాజీనామా చేశారని, ఆ సమయంలో ఓ తెలంగాణ బిడ్డగా తాను తన ఉద్యోగానికి రాజీనామా చేసి ఉడుతా భక్తిగా కెసిఆర్ కోసం ప్రచారం చేశానన్నారు. ప్రజల దయతో కెసిఆర్ గెలిచారని, ఆ తర్వాత తెలంగాణ వచ్చిందన్నారు.

# కామారెడ్డిలో 8న రేవంత్ నామినేషన్

## కొడంగల్‌లో 6న నామినేషన్ దాఖలు

## నిజామాబాద్ అర్బన్ నుంచి షబ్బీర్‌అలీ పోటీ

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కామారెడ్డి నుంచి పోటీ చేసేందుకు అస్త్రశస్త్రాలను సమకూర్చుకుం టున్నారు. కామారెడ్డి నుంచి ఈనెల 8న నామినేషన్ పత్రాలు దాఖలు చేసేందుకు రేవంత్ రెడ్డి ముహూర్తం నిర్ణయించుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గజ్వేల్ తో పాటు కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు.

కామారెడ్డిలో గంప గోవర్థన్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కెసిఆర్‌ను కామారెడ్డి నుంచి పోటీ చేయాలని గోవర్ధన్ కోరడంతో గజ్వేల్ తోపాటు ఇక్కడ కూడా పోటీ చేసేందుకు ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారు. ఇక్కడ నుంచి మైనార్టీ కాంగ్రెస్ నాయకుడు మాజీమంత్రి షబ్బీర్ అలీ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయాల్సివుండాల్సింది. అయితే ఆయన కెసిఆర్ రావడంతో పోటీ నుంచి తప్పుకున్నారు.

కామారెడ్డిలో మరొక మారు ఓటమి చెందకూడదని ఆయన ఎల్లారెడ్డి స్థానంను కోరినారు. దీనితో కామారెడ్డిలో రేవంత్ రెడ్డి పోటీ చేయడానికి సన్నదమైనారు. కాంగ్రెస్ అదిష్ఠానం కూడా బిఆర్ఎస్ అగ్రనేతలకు పోటీగా బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా రేవంత్ రెడ్డి కామారెడ్డిలో ఈనెల 8న నామినేషన్ వేయబోతున్నారు. బిఆర్ఎస్ నుంచి కెసిఆర్, కాంగ్రెస్ నుంచి రేవంత్ ఇద్దరు స్టాల్‌వార్ట్స్ పోటీ చేయడంతో దేశం చూపు ఇపుడు కామారెడ్డిపై వుంది. ఇదే సమయంలో రేవంత్ రెడ్డి కొడంగల్‌లో కూడా పోటీ చేస్తున్నారు. ఆయన సొంత నియోజకవర్గం కొడంగల్‌లో 2018లో ఓటమి పాలయ్యారు.

కాగా, ఆయన కొడంగల్‌లో సోమవారం నామినేషన్ వేయనున్నారు. కామారెడ్డిలో పోటీ చేయకుండా తప్పుకున్న షబ్బీర్ అలీకి నిజామాబాద్ అర్బన్ నుంచి పోటీ చేసేందుకు అవకాశం ఇచ్చారు.

కామారెడ్డి నుంచి షబ్బీర్ అలీ నిజామాబాద్ అర్బన్‌కు వలస రావడంతో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్ అవకాశం కోల్పోయారు. మహేశ్‌కుమార్ గౌడ్ కూడా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొంటారు.

# 7న రాష్ట్రానికి రానున్న ప్రధాని మోడీ

## ఎల్‌బి స్టేడియంలో బహిరంగ సభ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 4:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలంగాణ పర్యటన ఖరారైంది. నవంబర్ 7న రాష్ట్రానికి ప్రధాని రానున్నారు. ఎల్బీ స్టేడియంలో బిజెపి అధ్వర్యంలో నిర్వహించే బీసీ సభలో పాల్గొననున్నారు. ప్రధాని ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో 7న సాయంత్రం 5.05 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా ఎల్బీ స్టేడియానికి వచ్చి... 5.30 నుంచి 6.10 గంటల వరకు బీసీ బహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తారు. సభ ముగించుకుని 6.35కి బేగంపేట విమానాశ్రయం నుంచి తిరిగి ఢిల్లీకి పయనమవుతారు. ఎల్బీస్టేడియంలో నిర్వహించే సభను బిజెపి ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. లక్ష మందితో సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. సభ ఏర్పాట్లను బిజెపి ప్రతినిధుల బృందం పరిశీలించింది.

# రికార్డు సృష్టించిన ఎస్‌బిఐ లాభాలు

## రెండో త్రైమాసికంలో రూ.16,099.58 కోట్ల నికర లాభం

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లాభాలను సాధించడంలో రికార్డు సృష్టిస్తోంది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబరుతో ముగిసిన రెండో త్రైమాసికంలో 16,099.58 కోట్ల రూపాయల మేర నికర లాభాన్ని ప్రకటించింది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో గత ఏడాది ఇదే త్రైమాసికంలో 14,752 కోట్ల రూపాయల నికర లాభంతో పోలిస్తే ఈ సారి 9.13 శాతం వృద్ధిని నమోదు చేసింది. అలాగే మొత్తం ఆదాయం సైతం సమీక్షా త్రైమాసికంలో 88,733 కోట్ల రూపాయల నుండి 1.12 లక్షల కోట్ల రూపాయలకు పెరిగింది. ఇదే సమయంలో స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 3.52 నుండి 2.55 శాతానికి తగ్గింది. కాగా జూన్ నెలతో ముగిసిన మొదటి త్రైమాసికానికిగాను 16,884 కోట్ల రూపాయల నికర లాభంతో సరికొత్త రికార్డు నెలకొల్పింది. గత ఆర్థిక సంవత్సరం 2022-23లో ఇదే కాలానికి 6,068 కోట్ల రూపాయల మేర నికర లాభం రాగా, దాంతో పోలిస్తే ఈ ఏడాది దాని కంటే రెండింతలకు పైగా 178 శాతం చొప్పున నికర లాభంలో వృద్ధి కనపరచింది. తొలి త్రైమాసికం కాలానికి గాను బ్యాంక్ ఏకీకృత నికర లాభం 18,537 కోట్ల రూపాయలు కాగా, ఆదాయం 1,32,333 కోట్ల రూపాయలుగా నమోదైంది. ఈ ఏడాది ఏప్రిల్ నుండి జూన్ నెల వరకూ బ్యాంక్ మొత్తం ఆదాయం 1,08,039 కోట్ల రూపాయలకు పెరిగింది. గత ఏడాది ఇదే కాలానికి గడించిన రాబడి 74,989 కోట్ల రూపాయలుగా నమోదైంది. ఇక బ్యాంక్ స్థూల వడ్డీ ఆదాయం 95,075 కోట్ల రూపాయలకు చేరింది.

# ముఖ్యమంత్రి కెసిఆర్ ఆర్థిక ఉగ్రవాది

## కెసిఆర్ ధన దాహానికి కాళేశ్వరం బలి

## నిర్మాణ లోపాలపై నోరు మెదపని కెసిఆర్

## మోడీ మేడిగడ్డను సందర్శించాలి

## టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ ఆర్థిక ఉగ్రవాది అతని కుటుంబం ఆర్థిక ఉగ్రవాదం కుటుంబం కేంద్ర ప్రభుత్వం తక్షణమే కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్‌పై విచారణజరుపాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ మొత్తంగా తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ధన దాహంకు బలైపోయిందని రేవంత్ ఆరోపించారు. తెలంగాణ సమాజం ఉలిక్కిపడేలా చేసిన మేడిగడ్డ బ్యారేజి నిర్మాణ లోపాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారులపై నెట్టే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. బిజెపికి బిఆర్ఎస్ ప్రొటెక్షన్ మనీ ఇస్తుండటంతో కెసిఆర్ కుటుంబం ఆర్థిక ఉగ్రవాదం తలపెట్టినా జోక్యం చేసుకోవడంలేదని ఆరోపించారు. డిజైన్‌కు అనుగుణంగా మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణం జరుగలేదని అన్నారు. కాళేశ్వరం నిర్మాణంకు కర్త కర్మ క్రియ అన్ని కెసిఆర్ అని ఆయన అన్నారు. తక్షణమే మోదీ మేడిగడ్డను సందర్శించి కుంగిన ప్రాజెక్టు పరిసరాలను పరిశీలించాలి. ప్రధాని ఎన్నికల ప్రచారంకు వస్తున్నాడు కానీ ప్రాజెక్టును మాత్రం చూడటానికి రావడంలేదు అని రేవంత్ ఎద్దేవా చేశారు. అవినీతి వాసన పడదంటున్న మోదీ ఈ కంపును ఎలా భరిస్తున్నారని ప్రశ్నించారు. జరిగిన లోపాలపై విచారణజరుపాలని ఆయన కేంద్రంను డిమాండ్ చేశారు. కేంద్ర జలశక్తి మంత్రి షెకావత్ దీనిపై స్పందించాలి. కేంద్రప్రభుత్వం సిట్టింగ్ జడ్జీ పర్యవేక్షణలో విచారణ కమిటీ వేయాలి. సంపూర్ణ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాలి. సంబంధిత శాఖల మంత్రులైన హరీష్ రావు కెసిఆర్ ను పదవుల నుంచి తొలగించాలని అన్నారు. కాళేశ్వరం నిర్మాణం తన మేధస్సుతో జరిగిందని ఇన్నాళ్ళు ప్రచారం చేసినకెసిఆర్ ఇపుడు అధికారులను బలి చేయకూడదు. ఇది చిన్న పొరపాటు కాదు ప్రజల ఆర్థికజీవనంపై తీవ్ర ప్రతికూల పభావం చూపే తీవ్ర అంశం అని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు నిర్మాణ అంచనా వ్యయం 38500 కోట్లు నుంచి లక్షా 51వవేలకు పెంచారని ఆయన ఆరోపించారు. టెండర్లలో 80వే లకోట్లు చూపినారు. ఇప్పటి వరకు లక్షా 2వవేల కోట్లు ఖర్చుచేశారు. నిర్మాణంలో నాణ్యత పాటిస్తే ఈ లోపాలు తలెత్తే అవకాశం లేకుండా పోయేది. వేల కోట్ల నష్టంజరిగినా కేంద్రప్రభుత్వం సిబిఐ విచారణ ఎందుకు వేయడంలేదు. రాష్ట్రప్రభుత్వంఎందుకు నివేదిక విడుదల చేయడంలేదని అన్నారు. కేంద్రప్రభుత్వం కూడా సాంకేతిక నిపుణులతో కమిటీ వేయాలి. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును, ఆనాటి ఇరిగేషన్ మంత్రిహరీష్‌రావును వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మేం విచారణ చేస్తాం . బాధ్యులనుజైలుకుపంపుతాం. కోదండరామ్‌ను తెలంగాణ ద్రోహిగా కెసిఆర్ అభివర్ణించడం తగదని ఆయనపై ఇష్టంవచ్చినట్లు మాట్లాడే బిఆర్ఎస్ నేతలను చెప్పుతో కొడతారని టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. కోదండరామ్ కాంగ్రెస్ కోసం పోటీ చేయకపోతే కెఎ పాల్ బిఆర్ఎస్ కోసమే పోటీచేయడంలేదా అని రేవంత్ మండి పడ్డారు.

# సాగులో సాంకేతిక ఆవిష్కరణలకు కసరత్తు

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణలోని వ్యవసాయ రంగంలో సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు గాను అగ్రికల్చర్ డేటా మేనేజ్‌మెంట్ పాలసీని రూపొందించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. వ్యవసాయం, భూ పరిపాలన, నీటిపారుదల, ప్రణాళిక విభాగాలతోపాటు, వ్యవసాయ యూనివర్సిటీ వంటి విభాగాల సమాచారం ఒకే చోట లభించేలా ఈ పాలసీ విధివిధానాలు ఉంటాయి. వివిధ ప్రభుత్వ విభాగాల భాగస్వామ్యంతో రైతులు, భూములు వివరాలు, వాతావరణం, భూసారం, చీడపీడలు తదితర అన్ని అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందుబాటులోకి తెచ్చేలా అగ్రి కల్చర్ డేటా మేనేజ్‌మెంట్ పాలసీ ఉంటుందని అధికారవర్గాలు వెల్లడించాయి.

# మేడిగడ్డ ఏడో బ్లాక్ పనులు మొదలు పెట్టారు!

## అన్నారం సందర్శించిన నిపుణుల బృందం

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలో కీలకమైన మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి ఏడో బ్లాక్ 20 నెంబర్ పియర్ మరమ్మతు పనులు మొదలు పెట్టడానికి కాపర్ డ్యామ్ నిర్మాణం పనులు శనివారం మొదలు పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం. ప్రాణహిత నుంచి బ్యారేజికి నీటి ప్రవాహం అత్యధికంగా ఉండటంలో నీటిని మళ్లించినా కూడా నీటి మట్టంలో ఏమాత్రం మార్పు రావడంలేదు. మేడిగడ్డ పూర్తి నీటి నిలువ సామర్థ్యం 16.17 టిఎంసిలు ఎగువనుంచి 26,350 క్యూసెక్కుల ప్రవాహం ఉంది. దిగువకు 61 గేట్లుఎత్తి 22590 కూసెక్కుల నీరు వదులు తున్నారు.

మరోవైపు నదీ కాపర్ గ్యాం పనులు కొనసాగుతున్నాయి. అన్నారం సరస్వతి బ్యారేజీ బుంగను ఇసుక రాళ్ళతో కూడిన సంచులు వేసి పూడ్చిడానికి ప్రయత్నం కొనసాగుతున్నా అది అంతగా సఫలం అవడంలేదని తెలిసింది. దీనితో రెండు పియర్స్ వద్ద బుంగలు మరమ్మతు కోసం ఢిల్లీ నడుంచని నిపుణలు రానున్నట్లు సమాచారం 2020లో ఇలాంటి పరిస్తితతి ఎదురుకాగా పాలియూరిథిన్ గ్రౌటింగ్ ద్వారా బుంగలను పూడ్చారు.


ఈ సారి కూడా ఇదే పద్ధతి అవలంభించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. మేడిగడ్డ బ్యారేజిపై నుంచి వాహనాల రాకపోకలు నిలివేశారు. చత్తీస్‌ఘడ్, తెలంగాణ మధ్య గత పది రోజులుగా ఈ బ్యారేజిపై అనుమతి ఇవ్వడంలేదు.

# మొదలైన ఎన్నికల సంగ్రామం






- ఎన్నికల వ్యూహాలతో నేతలు బిజీబిజీ
- నామినేషన్ల తరువాత ప్రచారం మరింత వేగం
- ఇంకా పూర్తి కాని అభ్యర్థుల ఎంపిక
- బిఫారాలు ఇచ్చేసిన బిఆర్ఎస్




(న్యూస్‌నెట్‌వర్క్ ప్రభాతవార్త)

తెలంగాణలో ఎన్నికల నగారా మోగింది. నామినేషన్ల పర్వం కూడా మొదలైంది. ఎక్కడ చూసినా ఎన్నికల సందడి కనిపి స్తోంది. ఇప్పటి వరకు అభ్యర్థుల పేర్ల ఖరారులో కేవలం భారతీయ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) మాత్రమే ముందంజలో ఉంది. దాదాపుగా అందరికీ బిఫారాలు కూడా ఇచ్చేశారు. అయితే మైనారి టీల ప్రాబ ల్యం ఉన్న ఓల్డ్ సిటీలో బి ఫారాల అందజేత ప్రక్రియ ఇంకా మొదలు కాలేదు. ఇక గోషామహల్ స్థానం కూడా ఎవరికి కేటాయిస్తారో తేలలేదు. కాంగ్రెస్ పార్టీ రెండు విడతలుగా వంద మంది అభ్యర్థులను ప్రకటించింది. మరో 19 స్థానాల్లో అభ్యర్థుల పేర్లు ప్రకటించాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీతో వామపక్షాలకు పొత్తు ఉంటుందని భావించినప్పటికీ అది సఫలీకృతం కాలేదు. దీనితో అభ్యర్థుల పేర్లు లేకుండా 17 స్థానాల్లో పోటీ చేస్తున్నట్లు సిపిఎం ప్రకటించింది. స్థానాల జాబితా కూడా వెల్లడిచేసింది. అయితే సిపిఐ నుంచి ఎటువంటి ప్రకటన వెలువడలేదు. ఏదో ఒక పార్టీతో పొత్తు పెట్టుకుని పోటీలో దిగడం ద్వారా తోకపార్టీగా విమర్శలు వినపిస్తున్న తరుణంలో స్వయంగా రంగంలో దిగడంతో కేడర్ ఆనందంలో ఉంది. బిజెపి జనసేన పొత్తు విషయం కూడా ఇంకా తేలాల్సి ఉంది. దీనితో బిజెపి జాబితా కూడా అసంపూర్తిగానే మిగిలిపోయింది. ఈ ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు వైఎస్ షర్మిల ప్రకటించారు. ఆమె పార్టీకి ఎన్నికల కమిషన్ బైనాక్లియర్ గుర్తు కూడా ఇచ్చింది. అయితే అనూహ్యంగా ఆమె ఈ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని ప్రకటిం చింది. అయితే కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నట్లు ఆమె స్పష్టం చేసింది. ఇక తెలంగాణ పోరాటంలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ కోదండరామ్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికలలో పాల్గొనడం లేదని చెప్పడంతో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ రాజీనామా చేశారు.

ఐపిఎస్‌కు రాజీనామా చేసి రాజకీయ ఆరంగేట్రం చేసిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బహుజన సమాజ్ పార్టీలో చేరారు. ఈ ఎన్నికల్లో తమ సత్తా చూపుతామని పేర్కొంటున్నారు. 1995 బ్యాచ్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్ రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ గురుకులాల కార్యదర్శిగా ఉన్న తరుణంలో ప్రజలతో ఎక్కువ సన్నిహితం ఏర్పడింది. పూర్వ విద్యార్థులతో స్వేరో సంస్థను స్థాపించి గురుకులాల అభివృద్ధికి పాటుపడ్డారు. ప్రస్తుతం ఎన్నికల ప్రచారంలో ఆయన బిజీబిజీగా గడుపుతున్నారు.

సుమారు ఆరు నెలల క్రితం వరకు నువ్వానేనా అన్నట్లు ఉన్న బిఆర్ఎస్, బిజెపీల వైరం క్రమంగా బిఆర్ఎస్ కాంగ్రెస్‌కు మారింది. ముఖ్యంగా కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో ఆ ప్రభావం తెలంగాణపై పడింది. అప్పటి వరకు స్థబ్దుగా ఉన్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఒక్కసారి ఊపందుకుంది. ముఖ్యంగా నాలుగు నెలల నుంచి పార్టీలో కొంత మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ఈ పార్టీలోకి వస్తారని భావించిన అనేక మంది నేతలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపారు. ప్రస్తుతం వలసల జోరు భారీగా సాగుతున్నా ఆశించిన మేరకు బిజెపీలో చేరికలు జరగడం లేదు. పైగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వంటి వారు ఈ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి చేరడమే కాకుండా టికెట్ కూడా సంపాదించుకున్నారు. సంవత్సరం క్రితం ఉన్న వేగం బిజెపిలో చాలా తగ్గిందని ఆ పార్టీ వర్గాలే బహిరంగంగా పేర్కొంటున్నాయి. సుమారు రెండు నెలలుగా జరిగిన కీలక పరిణామాలతో ఒక్కసారిగా బిఆర్ఎస్‌ను ఢీకొట్టడానికి కాంగ్రెస్ సిద్ధ పడింది. బిఆర్ఎస్ నాయకులతో పాటు ఆ ఎపార్టీ జాతీయ అధ్యక్షుడు కేసిఆర్ కూడా తమకు కాంగ్రెస్‌తోనే పోటీ అని ప్రకటించారు. వివిధ సంస్థలు, గ్రూపులు చేసిన సర్వేలలో కూడా తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల మధ్యే పోటీ ఉంటుందని తేలింది. అయితే కొన్ని సర్వేల్లో బిఆర్ఎస్ 75 స్థానాలు సాధిస్తాయని పేర్కొంటే మరికొన్ని కాంగ్రెస్‌కు 65 స్థానాలు అవలీలగా వస్తాయని స్పష్టం చేశాయి. దీనితో రెండు పార్టీల మధ్య ఉత్కంఠభరిత పోరు ప్రారంభమైంది. బిఆర్ఎస్ అధినేత రోజుకు మూడు సభల చొప్పున ప్రచారం నిర్వహిస్తు న్నారు, ఆయనకు తోడుగా మంత్రులు కేటిఆర్, హరీష్‌రావులు క్షేత్రస్థాయిలో రాష్ట్రంలో పర్యటన చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్‌గాంధీలు ప్రచారం నిర్వహిస్తున్నారు, ప్రియాంక గాంధీ కూడా రాష్ట్రానికి వచ్చి ప్రచారంలో పాల్గొననున్నారు. తెలంగాణకు ప్రత్యేక రాష్ట్రం సోనియా గాంధీ ప్రకటించారని, ఆమె ప్రచారంలో పాల్గొంటే మరింత బలం ఏర్పడుతుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి, అయితే ఇప్పటి వరకు ఆమె ప్రచారానికి సంబంధించి ఎటువంటి ప్రకటన వెలువడలేదు. బిజెపీ నుంచి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పార్టీ జాతీయ కార్యదర్శి, ఎంపి బండి సంజయ్ కుమార్ లు ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, మంత్రి అమిత్‌షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాలు ఇప్పటికే ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. త్వరలోనే నాలుగైదు రోజుల పాటు మోడీ, అమిత్‌షాలు వరుస ప్రచారాలను నిర్వహించే అవకాశం ఉంది. బిఆర్ఎస్ పార్టీ బిఫారాలు కూడా ఇచ్చేయడంతో అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో నిమగ్నమై ఉన్నారు. నామినేషన్ల గడువు ఈనెల పదవ తేదీతో ముగుస్తుంది, ఆ తరువాత నుంచి ఎన్నికల ప్రచారం జోరందు కోనుంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో సమావేశాలు, సభలు నిర్వహిస్తు న్నారు. అభ్యర్థులు ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. మజ్లీస్ పార్టీ ఈ ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించే అవకాశాలు కనిపిస్తు న్నాయి. సుమారు 45 స్థానాల్లో మైనారిటీలు బలంగా ఉన్నారు. పాతబస్తీలో తిరుగులేని పట్టు కలిగి ఉన్న ఎంఐఎం ఈసారి కూడా అదే స్థాయిలో స్థానాలు గెలుచు కుంటుందని భావిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయి మద్దతును ప్రకటిస్తున్నట్లు పార్టీ జాతీయ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ ప్రకటించారు. ఎంఐఎం బరిలో ఉన్న స్థానాల్లో తమ అభ్యర్థులకే ఓట్లు వేయాలని, లేని ప్రాంతాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. మరోపక్క



ఎన్నికలకు సంబంధించి ప్రత్యేక అధికారులు రంగంలో దిగారు, నగదు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరలివెళ్లకుండా చర్యలు తీసుకున్నారు. పెద్ద సంఖ్యలో చెక్‌పోస్టులు ఏర్పాటుచేశారు. రాష్ట్ర, జిల్లా సరిహద్దుల్లో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగిసిన తరువాత ప్రచార హోరు పెరిగే అవకాశం ఉంది.

## గణనీయంగా పెరిగిన ఓటర్లు

### తుది జాబితా తరువాత 4.71లక్షల కొత్త ఓటర్లు

**హైదరాబాద్ - ప్రభాతవార్త నెట్‌వర్క్:** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్న సమయంలో కొత్త ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. అనేక కారణాల వల్ల తుది జాబితాలో పేర్లు గల్లంతు అయిన వారు, కొత్తగా ఓటు అర్హత పొందిన వారు ఈనెల రోజుల్లో దరఖాస్తులు చేసుకున్నారు. దీనితో రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య మూడు కోట్ల ఇరవై రెండు లక్షల నాలుగు వేల 148కి చేరింది. ఎన్నికల కమిషన్ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల రోజుల్లో సుమారు నాలుగు లక్షల 71 వేల 421 మంది కొత్తగా ఓటర్లుగా చేరారు. అక్టోబరు నెలలో తుది ఓటర్ల జాబితా వెల్లడి చేసినప్పుడు కేవలం మూడు కోట్ల 17 లక్షల 32 వేల 727 మంది ఓటర్లు ఉన్నారు. ఓటరు నమోదుకు అక్టోబరు నెల 31గా నిర్ణయిం చింది. మార్పులు చేర్పులతో పాటు కొత్త ఓటర్ల నమోదుకు కూడా అవకాశం కల్పించింది. సుమారు పది లక్షల వరకు దరఖాస్తులు వచ్చాయి. కేవలం ఓటు నమోదు దరఖాస్తులను మాత్రమే పరిగణనలోకి తతీసుకుని అర్హులైన వారికిఓటు హక్కు కల్పించింది. మిగిలిన దర ఖాస్తులను ఈనెల పదో తేదీ వరకు పరిష్కరిస్తామని అధికారులు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఓటర్లలో 30 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్కులే అత్యధికంగా ఉన్నారు. మొత్తం ఓటర్లలో 2 కోట్ల మంది వరకు ఆ వయస్సు వారే ఉన్నారు. 60 సంవత్సరాలు దాటిన వారు కేవలం 41 లక్షల 93 వేల 534 మంది, 41 నుంచి 60 సంవత్సరాల మధ్య వారు కోటీ 8 లక్షల మూడు వేల 759 మంది ఉన్నారు. గత నెలలో ఎన్నికల షెడ్యూల్ వెలువడింది. అప్పటి నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. రాష్ట్రంలోని అధికార యంత్రాంగం పూర్తిగా ఎన్నికల సంఘం పరిధిలోకి వెళ్లిపోయింది. రాష్ట్రంలో ఎన్నికల అధికారుల బృందాలు పర్యటించి పోలింగ్ బూత్‌లను, ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటుచేయడంలో నిమగ్న మయ్యారు. పోలింగ్ ప్రశాంతంగా జరగడంతో పాటు ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు వేయడానికి కావల్సిన వాతావరణాన్ని కల్పించేందుకు రంగం సిద్ధం చేశారు. రాష్ట్రంలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు అవకాశం లేకుండా నగదు రవాణకు అరికట్టే ప్రయత్నాలు ప్రారంభించారు. ఇందులో భాగంగా పలు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటుచేశారు. ముఖ్యంగా జిల్లా, రాష్ట్ర సరిహద్దుల్లో ఏర్పాటుచేసిన చెక్‌పోస్టులో రేయింబవళ్లు పనిచేసేలా చర్యలు తీసుకున్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేసి లెక్కలు చూపని నగదు 50 వేలకు మించి ఉంటే అదుపులో తీసుకుని ఆదాయపన్ను శాఖ అధికారలుకు బదిలీ చేస్తున్నారు. ఈ నగదుకు సంబంధించి సరైనా ఆధారాలు చూపినట్లు అయితే ఆదాయపన్ను శాఖ అధికారులు సదరు నగదుకు తిరిగి ఆయా వ్యక్తులకు అందిస్తారు.




ఓటర్ల వివరాలు

| | |
|---|---|
| పురుషులు | 1,60,97,014 |
| మహిళలు | 1,60,89,156 |
| ఇతరులు | 2,583 |
| సర్వీసు ఓటర్లు | 15,395 |
| మొత్తం | 3,22,04,148 |

## నర్సాపూర్ అసెంబ్లీ గెలుపు ఎవరిని వరించునో..

### త్రిముఖ పోటీలో పార్టీల ప్రచారం జోరు

**నర్సాపూర్, కౌడిపల్లి - (ప్రభాతవార్త):** తెలంగాణా రాష్ట్రంలోనే మెదక్ జిల్లా నర్సా పూర్ నియోజకవర్గానికి ఒక ప్రముఖ మైన పాత్ర ఉందని విశ్లేషకులు, ఓటర్లు,మేధావులకు తెలిసిన విష యమే. గడిచిన 40 ఎళ్ళలో నర్సా పూర్ చరిత్ర చూసుకున్నట్లైతే ఎక్కువ శాతం అగ్రవర్గాలవారే ఎమ్మెల్యేలుగా గెలుపొందిన దాఖ లాలు గలవు., గత 10 సంవత్సరాలు బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా చిలుముల మదన్‌రెడ్డి బారీ మెజార్టీతో గెలుపొంది నర్సా పూర్ నియోజకవర్గాన్ని ఎలిన విషయం విధితమే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నర్సా పూర్ నియోజక వర్గాన్ని 15



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి | బిజెపి పార్టీ అభ్యర్థి ఎర్రగొల్ల మురళీయాదవ్ | బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీతా లక్ష్మారెడ్డి

సంవత్సరాలు(మూడుసార్లు) ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుండి సునీతాలక్ష్మారెడ్డి గెలిచి 2 సార్లు రాష్ట్ర మంత్రి పదవులను చేపట్టిన విషయం కూడ ప్రజలకు తెల్సిందే. కాగా ప్రస్తుతం జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోనే నర్సా పూర్ నియోజకవర్గం పైన అందిరి దృష్టి ఉందని తెలుస్తుంది. నర్సా పూర్ నియోజవర్గంలో ఈఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి మూడు పార్టీ లనుండి అభర్థులు బరిలో నిలువగా త్రిముఖ పోటీ నెలకొంది. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా వాకిటి సునీతాలక్ష్మా రెడ్డికి నర్సా పూర్ టికెట్టు కేటాయించగా సునీతాలక్ష్మారెడ్డి ఎన్నికల బరిలో నిలిచి ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి విస్తృత ప్రచా రం కొనసాగిస్తున్నారు. అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ తరపున ఈ ఎన్నికల బరిలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డికి టికెట్టు కేటాయించగా ఈ ఎన్నికల బరిలో నిలిచి తనదైన శైలీలో ప్రాచారం సాగిస్తున్నారు. బిజెపి పార్టీ తరపున బిసి అభ్యర్థిగా ఎర్రగొల్ల మురళీయాదవ్‌కు టికెట్టును ఖరారు చేయగా మళీయాదవ్ ఈ ఎన్నికల బరిలో నిలిచి నియోజకవర్గంలో తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ కాంగ్రెస్, బిజెపి పార్టీలలో అస మ్మతి పోరు నడుస్తున్నటికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి, బిజెపి పార్టీ అభ్యర్థి ఎర్రగొల్ల మురళీయాదవ్ అభ్యర్థులు తమ పార్టీల అధిష్టానం ఆదేశాలకనుగుంగా తమదైన శైలిలో ఓటర్లను ప్రబావితం చేసేవిదంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి నియోజకవర్గంలోని అన్నిమండలాల్లో పర్యటి స్తు బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభి వృద్ధి కార్యక్రమాలను, ప్రజా సంక్షేమ పథకాల ను ప్రజలకు వివరిస్తు తన ప్రచారాన్ని నిర్వహి స్తున్నారు. అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి నియోజక వర్గంలో నిత్యం పర్యటిస్తు కాంగ్రెస్ మెనిఫెస్టోలో ఆరుగ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తు తన ప్రచారం సాగిస్తున్నారు. అదేవిదంగా బిజెపి అభ్యర్థి ఎర్రగొల్ల మురళీయాదవ్ బిసి వర్గానికి చెందిన వాడినని చెబుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తు గొల్లకుర్మ సంఘాలను తన వైపు తిప్పుకునే విధంగా ప్రచారం కొనసాగిస్తున్నారు. నియోజకవర్గంలో మూడు ప్రధాన పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు త్రిముఖ పార్టీల అభ్యర్థులు ఓటర్లను ప్రభావితం చేసుకోవడానికి తమ దైన శైలిలో ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు. ఏది ఏమైనప్పటికి రాష్ట్ర వ్యాప్తంగా ఆయా పార్టీల అధిష్టానం నేడు జరుగబోయె నర్సా పూర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో గెలుపు ఎవరిని వరిస్తుందోనని ప్రత్యేక దృష్టిని పెట్టారని మేధావుల అబిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్నికల వ్యయంపై అధికాయుల నిఘా

**హైదరాబాద్ - ప్రభాతవార్త నెట్‌వర్క్:** ఎన్నికల నామి నేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో ఎన్నికల సంఘం అభ్యర్థులు చేస్తున్న వ్యయంపై నిఘా పెంచింది. నిర్ధేశించిన మేరకు మాత్రమే అభ్యర్థులు ఖర్చు చేయాలి. ప్రచార సమయంలో ఎన్ని వాహనాలు ఉన్నాయి. ఎంతమంది కార్యకర్తలు వెంట ఉన్నారన్న అంశంపై లెక్కలు కడుతోంది. ఇప్పటికే టిఫిన్‌కు, బిర్యానీకి, భోజనాలకు ధరలు నిర్ణయించింది. 50 మంది కార్యకర్తలు అభ్యర్థి వెంట ప్రచారంలో ఉంటే ఏమేరకు ఖర్చు అవుతుందన్న వివరాలను సేక రించే పనిలో ఎన్నికల అధికారులు నిమగ్నం అయ్యారు. ప్రధానం గా పోస్టర్లు, గోడలపై రాతలు. ప్రచార వాహనాలు, ఎన్నికల కార్యాలయాలు వంటివి ఏమేరకు ఉన్నాయన్న లెక్కలను తెలు స్తోంది. సభలు. సమావేశాలు నిర్వహిస్తే అయ్యే వ్యయాన్ని కూడా అభ్యర్థుల ఖాతాలో వేయడం జరుగుతుంది. నిర్ధేశించిన మొత్తం దాటినట్లు అయితే ఆయా అభ్యర్థులకు నోటీసులు ఇవ్వడానికి అధి కారులు సిద్దంగా ఉన్నారు. అదేవిధంగా విద్యాసంస్థలు, ప్రార్థనాల యాల్లో ఎట్టిపరిస్థితుల్లోను ప్రచారం నిర్వహించకూడదని స్పష్టం చేసింది. అదేవిధంగా ఎన్నికల ప్రసంగాలు ప్రత్యర్థికి వ్యక్తిగతంగా ఉండకూడదని, అవమానికి గురిచేసే విధంగా, పార్టీ ప్రతిష్టను భంగపరిచే విధంగా ప్రసంగాలు చేయకూడదని హెచ్చరికలు జారీ చేసింది. ర్యాలీలు నిర్వహించే సమయంలో తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలి. ఆయా ర్యాలీల్లో, సభల్లో ఏమేరకు ప్రజలు, కార్యకర్తలు పాల్గొంటారన్న విషయాలను ముందుగానే తెలపాలని ఎన్నికల సంఘం నిబంధనలు విధించింది.


## గజ్వేల్‌లో పోరు రసవత్తరం






**గజ్వేల్ - (ప్రభాతవార్త):** ఉమ్మడి మెదక్ జిల్లాలో సంచల న రాజకీయాలకు గజ్వేల్ కేంద్ర బింధువు అనే పేరు ఉంది. ఇక్కడ గెలిచే నాయకులు రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయిలో ఉంటారని, గజ్వేల్‌లో ఏ పార్టీ విజయం సాధించినా అదే పార్టీ రాష్ట్రంలో అధికారం లోకి వస్తుందనే సెంటిమెంట్ ఉన్నది. సిఎం కెసిఆర్ తెలం గాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గజ్వేల్‌ను ఎంచుకోగా అప్పుడు గజ్వేల్, వర్గల్, జగదేవ్ పూర్, ములుగు, కొండపాక, తూప్రాన్ మండలాలుగా ఉన్నాయి. 2014లో సిఎంకెసిఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగారు. రాష్ట్రం ఏర్పడిన మొదటిసారి ఎన్నికల్లో సిఎం కెసిఆర్ 19,218 ఓట్ల మెజార్టీతో గెలుపొందగా, 2018లో రెండోసారి ఎన్నికలు జరుగగా కెసిఆర్ గజ్వేల్ నుండే పోటీ చేయడంతో 58,290 ఓట్ల మెజార్టీతో గెలుపొందగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు. అధికారంలోకి వచ్చిన అనంతరం గజ్వేల్ నియోజక వర్గంలో నూతనంగా మర్కుక్, మనోహరాబాద్, కుకునూర్ పల్లి మండలాలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం తిరిగి ఇదే నియోజకవర్గం నుంచి ముఖ్య మంత్రి కేసీఆర్ బరిలోకి దిగారు. అప్పట్లో ఆయనకు ప్రత్యర్థిగా ఉన్న వంటేరు ప్రతాప్‌రెడ్డి ప్రస్తుతం కాంగ్రెస్‌కు వీడ్కోలు పలికి బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతు న్నారు. కేసీఆర్‌పై ఈటెల రాజేందర్ బిజెపినుంచి రంగంలోఉన్నారు. తెలంగాణ ఉద్యమం ఆవిర్భావం నుంచి కేసీఆర్‌తో నడిచిన ఈటెల ఆపార్టీ నుంచి బయటకు వచ్చారు. అనంత రం హుజురాబాద్‌ఎన్నికల్లో విజయం సాధించి కేసీఆర్‌కు పక్కలో బళ్లెంలా తయారయ్యా రు. ఈఎన్నికల్లో కేసీఆర్‌తో తలపడి తాడోపేడో తేల్చుకునేందుకు ఈటెల సిద్దంగాఉన్నారు.

- బరిలో ముగ్గురూ హేమాహేమీలే
- రాష్ట్ర ప్రజల చూపు గజ్వేల్ వైపే
- గజ్వేల్‌లో సెంటిమెంట్ కొనసాగేనా?



### గజ్వేల్‌తో సెంటిమెంట్ ఇలా ఉంది..

1952 సంవత్సరంలో పిడిఎఫ్ అభ్యర్థిగా వాసుదేవరావు గెలు పొందగా, 1957లో జిబి.ముత్యాల రావు పిడిఎఫ్ అభ్యర్థిగా గెలు పొందారు. 1958 లో జరిగిన ఉప ఎన్నికల్లో ఆర్.నర్సింహ్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీచేసి గెలుపొందారు. 1962లో స్వతంత్ర అభ్యర్థిగా సైదయ్య గెలుపొందగా తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. 1967, 72, 78 సంవత్సరాలలో జరిగిన ఎన్ని కల్లో సైతం సైదయ్య కాంగ్రెస్ పార్టీ నుండి పోటీచేసి గెలుపొందగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చింది. ఇదిలావుండగా 1983లో స్వతంత్ర అభ్యర్థి అల్లం సాయిలు విజయం సాధించి టిడిపిలో చేరగా, 1985లో జరిగిన ఉప ఎన్నికల్లో బెజ్జం సంజీవ రావులు గెలు పొందగా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేజిక్కించు కుంది. 1989లో డాక్టర్ జె.గీతారెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున గజ్వేల్ నుండి పోటీచేసి గెలుపొందగా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. 1994లో డాక్టర్ విజయరామారావు, 1999లో బెజ్జం సంజీవరావులు టిడిపి నుండి గెలుపొందగా రాష్ట్రం లో టిడిపి అధికారంలోకి వచ్చింది. 2004లో డాక్టర్ జె.గీతారెడ్డి, 2009లో తూంకుంట నర్సారెడ్డిలు కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందగా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. దీన్ని బట్టి చూస్తే గజ్వేల్ నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థి అయితే గెలుపొందుతారో రాష్ట్రంలో అదే పార్టీ అధికారంలోకి వస్తుందనే సెంటిమెంట్ కొనసాగుతుంది.



### గజ్వేల్ బరిలో ముగ్గురూ హేమహేమీలు

ప్రస్తుతం నవంబర్ నెలాఖరులో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పోటీ పడుతున్న అభ్యర్థులు ముగ్గురు హేమాహేమీలేనని ప్రజలు అనుకుంటున్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, కాంగ్రెస్ పార్టీ నుండి తూంకుంట నర్సారెడ్డి, బిజెపి నుండి ఈటెల రాజేందర్‌లు పోటీలో ఉన్నారు. హేమాహేమీలు గజ్వేల్ నియోజకవర్గ బరిలో నిలబడడంతో ప్రజలు ఎవరికి వత్తాసు పలకాలో అయో మయ పరిస్థితిలో ఉన్నారు. గతంలో కెసిఆర్ గజ్వేల్ నుండి రెండు పర్యాయాలు గెలిచి మూడోసారి పోటీ చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి గతంలో ఈటెల రాజేందర్‌ను కేబినెట్ హోదా నుండి బర్తరఫ్ చేసి హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో ఓడించడానికి అధికార బలం, ధన బలం ప్రయోగించారన్న ఆగ్రహంతో రగిలిపోతూ సిఎం కెసిఆర్‌పై ఈటెల రాజేందర్ బిజెపి అభ్యర్థిగా పోటీకి దిగారు. కాగా గతంలో కెసిఆర్‌పై కాంగ్రెస్ పార్టీ నుండి పోటీచేసిన తూంకుంట నర్సారెడ్డి మరోసారి కాంగ్రెస్ పార్టీ నుండే పోటీలోకి దిగారు. సిఎం కెసిఆర్ చేసిన అభివృద్ధితోనే గెలుస్తారని ఆ పార్టీ శ్రేణులు భావిస్తుండగా స్థానికంగా ప్రజల మనిషిగా ఉంటున్న నర్సారెడ్డి గెలుపు ఖాయమని కాంగ్రెస్ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. బిజెపి అధికారంలోకి వస్తే బిసి ముఖ్యమంత్రి అని చెప్పడంతో ఈటెల రాజేందర్‌కు సిఎం పదవి వచ్చే అవకాశం ఉన్నదనే ప్రచారం కొనసాగుతుంది. ఏదిఏమైనా గజ్వేల్ నియోజకవర్గంలో ముగ్గురి మధ్య పోటీ రసవత్తరంగా ఉంటుందని చెప్పొచ్చు.

ఆట

# నేడు భారత్ -సౌతాఫ్రికా మ్యాచ్

## ఈడెన్ గార్డెన్ వేదికగా మధ్యాహ్నం

## 2 గంటలకు మ్యాచ్ ప్రారంభం

**కోల్‌కతా:** ఇప్పటికే సెమీస్‌కు చేరిన టీంఇండియా జట్టు సౌతాఫ్రికాతో మరోపోరుకు సిద్ధమైంది. ఆదివారం కోల్‌కతాలోని ఈడెన్‌గార్డెన్‌లో ఇరుజట్లు తలపడనున్నాయి. ఇప్పటికే ఆడిన అన్నిమ్యాచ్‌లలో గెలిచి టాప్‌లో ఉన్న టీమిండియా మంచి జోరుమీదుంది. అటు సౌతాఫ్రికా సైతం మంచి ప్రదర్శన కనబరుస్తుంది. ఈమ్యాచ్‌కోసం ప్రపంచ క్రికెట్ అభిమానులు ఎంతో ఉత్సాహం ,ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇదిలా ఉంటే ఇండియా -సౌతాఫ్రికా మ్యాచ్ రసవత్తరంగా సాగనుంది. గతవరల్డ్‌కప్‌లో గెలుపోటములు చూసుకుంటే ఆడిన 3మ్యాచ్‌లలో టీమిండియా రెండు గెలుపొందగా..ఒకటి సౌతాఫ్రికా విజయం సాధించింది. అయితే ఈడెన్ గార్డెన్ వేదికగా జరుగుతున్న ఈమ్యాచ్‌లో అందరి చూపు కోహ్లీపైనే పడింది. ఎందుకంటే ఆయన బర్త్‌డే కాబట్టి. ఈనేపథ్యంలో స్టేడియంలోకి వచ్చే అందరికీ కోహ్లీ మాస్కులు ఇస్తారని అందుకు ఇప్పటికే 70వేల మాస్కులను బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ తెప్పించినట్లు తెలుస్తుంది.

**బూమ్రాకు రెస్ట్..**

ఈమ్యాచ్‌లో ఇండియా పలు మార్పులతో బరిలోకి దిగే అవకాశాలు కనిపిస్తుంది. ఇప్పటికే సెమీస్‌కు చేరడంతో పలువురు కీలక ఆటగాళ్లకు రెస్ట్ ఇచ్చే ఆలోచనలలో రోహిత్ శర్మ ఉన్నట్లు తెలుస్తుంది. భారత్ బౌలింగ్ దళాన్ని ముందుండి నడిపిస్తున్న పేసర్ బూమ్రాకు ఈమ్యాచ్‌లో రెస్ట్ ఇచ్చే ఛాన్సులు కనిపిస్తున్నాయి. అటు వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌కు కూడా కాస్త విశ్రాంతి ఇవ్వాలని జట్టుమేనేజ్‌మెంట్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఇదే జరిగితే బుమ్రా స్థానంలో అశ్విన్, రాహుల్ స్థానంలో ఇషాన్‌కిషన్‌లు ఆదే అవకాశంఉంది.





# వరుణుడు తెచ్చిన గెలుపు

## పాకిస్థాన్ -న్యూజిలాండ్ మ్యాచ్‌కు వర్షం అంతరాయం

## డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో పాకిస్థాన్ విజయం

**బెంగళూరు:** ప్రపంచకప్‌లో పాకిస్థాన్ నాలుగో విజయాన్ని అందుకుని సెమీస్ ఆశలు సజీవంగా ఉంచుకుంది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో పాక్‌డక్‌వర్త్ లూయిస్ ప్రకారం 21పరుగుల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన కివీస్ నిర్ణీత 50ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 401 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈకొండంత లక్ష్యఛేదనలో పాకిస్థాన్ ధీటుగా బదులిచ్చింది. 21.3 ఓవర్ల ఆట ముగిసిన తర్వాత వర్షం రావడంతో మ్యాచ్‌ను నిలిపివేశారు. కొద్దిసేపటి తర్వాత వరుణుడు శాంతించడంతో పాక్ లక్ష్యాన్ని 41 ఓవర్లలో 341 కుదించి ఆటను కొనసాగించారు. 25.3ఓవర్ల ఆట పూర్తయిన తర్వాత మరోసారి వర్షం అంతరాయం కలిగించింది. అప్పటికీ పాకిస్థాన్ 200/1 స్కోర్ చేసింది. డక్‌వర్త్ లూయిస్ ప్రకారం పాక్ 25.3 ఓవర్లకు 179 పరుగులు చేయాలి. ఈలెక్కల పాకిస్థాన్ అప్పటికే 21 పరుగుల ముందంజలో ఉండటంతో ఆజట్టును విజేతగా ప్రకటించారు. పాక్‌ఆటగాళ్లలో ఓపెనర్ ఫకార్ జమాన్ (126: 81బంతుల్లో 8ఫోర్లు,11సిక్స్‌లు) దూకుడుగా ఆడి సెంచరీ పూర్తి చేసుకున్నాడు. బాబర్ అజామ్ (66: 63బంతుల్లో 6ఫోరున్ల ,2సిక్స్‌లు ) ఆఫ్‌సెంచరీ చేశాడు. అబ్దుల్లా షఫీక్ (4) ఇన్నింగ్స్ ఆరంభంలోనే ఔటైనా..వీరిద్దరూ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించారు. ముఖ్యంగా ఫకార్ జమాన్ ఫోర్లు, సిక్సర్లతో కివీస్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. అతడు 63బంతుల్లోనే సెంచరీ చేశాడు. ఈక్రమంలోనే ప్రపంచకప్‌లో పాక్ తరపున వేగవంతమైన సెంచరీ చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. కొద్దిసేపటికే ఇష్ సోధీ బౌలింగ్‌లో బాబర్ వరుసగా రెండు ఫోర్లుతో ఆఫ్ సెంచరీ చేశాడు. సోధీ వేసిన తర్వాతి ఓవర్‌లో ఫకార్ జామాన్ రెండు, బాబర్ ఒక సిక్స్ బాదారు. కాసేపటికే వర్షం వల్ల మ్యాచ్ నిలిచిపోయింది. రచిన్ రవీంద్ర (108: 94బంతుల్లోన్ల 15ఫోర్లు, ఒకసిక్స్ )కెప్టెన్ కేన్ విలియమ్సన్ (95: 79బంతుల్లోన్ల ,10ఫోర్లు, 2సిక్స్‌లు) దంచికొట్టడంతో భారీ స్కోర్ చేసింది. ప్రపంచకప్‌లో కివీస్‌దే అత్యధిక స్కోరు. ఓపెనర్ డేవాన్ కాన్వే (35), మార్క్ చాప్‌మన్ (39), డారిల్ మిచెల్ (29) పరుగులు చేయగా..చివర్లో గ్లెన్ ఫిలిప్స్(41: 25బంతుల్లో 4ఫోర్లు ,2సిక్స్‌లు ),మిచెల్ శాంట్నర్ (26: 17బంతుల్లో 2సిక్స్‌లు)మెరుపులు మెరపించడు. పాక్‌బౌలర్లలో మహ్మద్ వసీమ్ 3,హసన్ అలీ, ఇఫ్తికార్ అహ్మద్ ,హారిస్ రవూఫ్ ఒక్కో వికెట్ పడగొట్టారు.



## డిఫెండింగ్ ఛాంపియన్‌ను

# చిత్తుచేసిన ఆస్ట్రేలియా

## ఇంగ్లాండ్‌పై 33పరుగులతో తేడాతో గెలుపు

**అహ్మదాబాద్:** భారత్ వేదికగా జరగుతున్న వన్డే ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లాండ్ జట్టు పోరాటం ముగిసింది. శనివారం ఆస్ట్రేలియాతో జరిఇన మ్యాచ్‌లో బట్లర్ సేన 33పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఫలితంగా అధికారికంగా సెమీస్‌రేస్ నుంచి తప్పుకుంది. అసీస్ నిర్దేశించిన 287 పరుగుల లక్ష్యఛేదనలో ..ఇంగ్లీష్ బ్యాటర్లు 253 పరుగులకే కుప్పకులారు. ఇంగ్లాండ్ జట్టుకు ఇది వరుసగా ఐదో ఓటమి కావడం గమనార్హం. ఆస్ట్రేలియా నిర్దేశించిన 287 పరుగుల సాధారణ లక్ష్యాన్ని ఇంగ్లాండ్ ఛేదించలేకపోయింది. బెన్‌స్టోక్ (64), డేవిడ్ మలాన్ (50), హాఫ్‌సెంచరీలు చేయగా..మెయిన్ అలీ (40) పర్వాలేదనిపించారు. జానీ బెయిర్ స్టో (0), జోరూట్ (13), జోరూట్ (13) జోస్ బట్లర్ (1), లివింగ్ స్టోన్ (2) మరోసారి విఫలమయ్యారు. ఆఖరిలో అదిల్ రషీద్ (20), క్రిస్ వోక్స్ (32) జోడి పోరాడినా..ఇంగ్లాండ్‌కు ఓటమి తప్పలేదు.

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన అసీస్ 49.3ఓవర్లలో 286 పరుగుల వద్ద ఆలౌట్ అయ్యింది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో మార్నస్ లబూషేన్ (71: 83బంతుల్లో 7ఫోర్లు ), కామెరూన్ (47: 52 బంతుల్లోన్ల 5ఫోర్లు), స్టీవ్ స్మిత్ (44) రాణించారు. ఇంగ్లాండ్ బౌలర్లలో క్రిస్‌వోక్స్ 4వికెట్లు తీయగా ..మార్క్‌వుడ్, ఆదిల్ రషీద్ చెరో 2వికెటున్ల పడగొట్టారు.

# అమెరికాలో ఇన్సులిన్‌తో 17 మందిని చంపిన నర్సు

**వాషింగ్టన్, నవంబరు 4:** సాధారణంగా ఇన్సులిన్ ఇంజెక్షన్లను డయాబెటిస్ వ్యాధి ఉన్నవారి ప్రాణాలు కాపాడేందుకు ఉపయోగిస్తాం. కానీ అమెరికాకు చెందిన ఓ నర్సు మాత్రం మనుషల ప్రాణాలు తీసేందుకు ఉపయోగించింది. మోతాదుకు మించి ఇన్సులిన్ ఇవ్వడం మూలంగా 17 మంది పేషెంట్ల మరణాలకు కారణమైంది. పెన్సిల్వేనియాకు చెందిన హీథర్ ప్రెస్‌డీ (41) ఇన్సులిన్‌తో 19 మందిని చంపడానికి ప్రయత్నించినట్లు ఒప్పుకుంది.

ఈ యేడాది మరో ఇద్దరి మరణాల్లో ఆమెపై ఇప్పటికే ఆరోపణలు వచ్చాయి. నర్సింగ్‌హోమ్ మరణాలకు సంబంధించి ఆమెను పోలీసులు అరెస్టు చేశారు. మే నెలలో, హీథర్ ప్రెస్‌డీ అనే నర్సు తన సంరక్షణలో ఉన్న ముగ్గురు రోగులను చంపాలని భావించినట్లు అంగీకరించింది. ఆమెపై రెండు హత్యలు, ఒక హత్యాయత్నం ఆరోపణలతో అరెస్ట్ చేశారు. పెన్సిల్వేనియా అటార్నీ జనరల్ ఆఫీస్ ప్రకారం, ఆమె రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5 రిహాబిటేషన్ సెంటర్లలో 19 మందిని చంపడానికి ప్రయత్నించినట్లు అంగీరించింది. మొత్తం మీద 17 మంది పేషెంట్లు ప్రెస్‌డీ ఆధ్వర్యంలో మరణించినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ 17 మంది ఎలా మరణించారనే కారణాల్ని గుర్తించలేకపోయినప్పటికీ హత్యాయత్నం ఆరోపణలు దాఖలు చేయబడ్డాయి. 2 హత్యలు, 17 హత్యాయత్నాలు, 19 మంది ప్రాణాలను నిర్లక్ష్యం చేయడం వంటి కేసులు నమోదయ్యాయి. మరణించిన వారు 43 నుంచి 104 యేళ్ల వయసు ఉన్నవారే. మొత్తం 22 మంది రోగులపై ఆమె దుర్మార్గంగా వ్యవహరించిందని ఆరోపించబడింది. ఒక నర్సు తన రోగుల పట్ల శ్రద్ధ వహిస్తుందని నమ్ముతారు. కానీ ఉద్దేశపూర్వకంగా ఇలా హాని చేయడాన్ని అర్థం చేసుకోవడం చాలా కష్టమని అటార్నీ జనరల్ హెన్నీ అన్నారు.

# మణిపుర్ ప్రభుత్వానికి కొత్త సమస్య

## ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ ఎమ్మెల్యేల తిరుగుబాటు

**ఇంఫాల్, నవంబర్ 4:** ఈ యేడాది మే నెలలో మణిపూర్‌లో చెలరేగిన అల్లర్లు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. రిజర్వేషన్ల విషయంలో రెండు వర్గాల మధ్య నెలకొన్న ఉద్రిక్తత పెద్ద వివాదంగా మారింది. కుల హింస మంటల్లో ఆ రాష్ట్రం తగలబడిపోతోంది. ఈ వివాదమే ఆ రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వానికి పెద్ద తలనొప్పిగా మారితే ఇప్పుడు ఆ ప్రభుత్వాన్ని మరింత ఇరకాటంలో పడేసే మరో కొత్త సమస్య వచ్చిపడింది. మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ ప్రభుత్వంలోని కుకీ వర్గానికి చెందిన 10 మంది మంత్రులు, ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేశారు. బీరేన్‌సింగ్ నాయకత్వాన్ని ముక్తకంఠంతో ఖండించిన వాళ్లు పార్టీకి శ్రేణికి దూరంగా ప్రత్యేక రాష్ట్రం కావాలని డిమాండ్ చేశారు. కాంగ్‌పోక్సి జిల్లాకు చెందిన యునైటెడ్ పీపుల్స్ ఫ్రంట్, కుకి నేషనల్ ఆర్గనైజేషన్ అనే రెండు కుకీ సంస్థలు శాంతి చర్చల కోసం మధ్యవర్తులుగా కేంద్రం పంపిన ఎకె మిశ్రా, హోంమంత్రిత్వశాఖ అధికారులను కలిశాయి. రాష్ట్రంలోని కుకీ ప్రాబల్యం ఉన్న జిల్లాలో ప్రత్యేక పరిపాలన ఉండాలని ఆ రెండు సంస్థలు కోరాయి. ఆ తర్వాత 10 మంది కుకీ నేతల సంతకంతో కూడిన ప్రకటన వెలువడింది. వీరిలో ఇద్దరు మంత్రులు, ఇద్దరు కుకీ పీపుల్స్ అలయన్స్, ఒక స్వతంత్ర ఎమ్మెల్యే సహా ఏడుగురు బిజెపికి చెందిన వారున్నారు. భారత రాజ్యాంగం ప్రకారం తమకు ప్రత్యేక అడ్మినిస్ట్రేషన్ ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్రం మమ్మల్ని రక్షించడంలో ఘోరంగా విఫలమైంది. కాబట్టి మేము భారత రాజ్యాంగం ప్రకారం యూనియన్ ఆఫ్ ఇండియా నుండి ప్రత్యేక అడ్మినిస్ట్రేషన్ డిమాండ్ చేస్తున్నాం. మేము ప్రశాంతంఅ ఉండాలనుకుంటున్నాం అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎస్‌బిఐ లాభం రూ.16వేల కోట్లు

**న్యూఢిల్లీ, నవంబర్ 4:** త్రైమాసిక ఫలితాల్లో ఎస్‌బీఐ రాణించింది. రూ.16వేల కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గతేడాది కంటే 9 శాతం వృద్ధి నమోదైంది. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెరుగైన త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.16,099.58 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.14.7 52 కోట్ల నికర లాభంతో పోలిస్తే 9.13 శాతం వృద్ధిని నమోదు చేసింది. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.18,356 కోట్లతో పోలిస్తే లాభం స్వల్పంగా తగ్గింది. స్టాండ్‌లోన్ పద్ధతిన నికర లాభం రూ.13,264 కోట్ల నుంచి రూ. 14,330 .02కోట్లకు పెరిగింది. దేశంలో ఐదోవంతు మార్కెట్ వాటాను కలిగి ఉన్న ఎస్‌బిఐ మొత్తం ఆదాయం సైతం సమీక్షా త్రైమాసికంలో రూ. 88,733 కోట్ల నుంచి రూ.1.12 లక్షల కోట్లకు పెరిగింది. స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 3.52 నుంచి 2.55 శాతానికి తగ్గింది. తొలి త్రైమాసికంలో ఎన్‌పిఏలు 2.76 శాతంగా ఉన్నాయి. కేపిటల్ అడిక్ట్స్ 14.28 శాతంగా ఉంది. శుక్రవారం మార్కెట్ ముగిసే సమయానికి ఎస్‌బీఐ షేర్లు ఎన్‌ఎస్‌ఈలో 1శాతం లాభంతో రూ.578.15 వద్ద ముగిశాయి.



# ఎయిరిండియా నుంచి 30 కొత్త విమానాలు

**ముంబై, నవంబరు 4:** భారత విమాన రంగంలో కొత్త చరిత్ర సృష్టించేందుకు టాటా గ్రూప్ అవిశ్రాంతంగా పనిచేస్తోంది. తమ మహారాజా ఎయిరిండియాను తిరిగి కొనుగోలు చేసిన తర్వాత భారీగా ఫ్లీట్ సంఖ్యను పెంచుతోంది. ఈ క్రమంలోనే ఏవియేషన్ కంపెనీ ఎయిండియా వచ్చే ఆరు నెలల్లో 30కి పైగా కొత్త విమానాలను ప్రవేశపెట్టనుంది. కంపెనీ వారానికి 400 విమానాల సర్వీసులను సైతం జోడించవచ్చు. దేశం వెలుపల నాలుగు కొత్త గమ్య స్థానాలకు విమానాలను ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతం ఉన్న నెట్‌వర్క్, ఫ్లీట్‌ను విస్తరించేందుకు చేస్తున్న ప్రయత్నాల గురించి సమాచారాన్ని అందజేస్తూ టాటా గ్రూప్ ఎయిర్‌లైన్స్ ఉత్తర అమెరికా, యూరప్, ఆగ్నేయాసియాలో అంతర్జాతీయ విస్తరణకు ప్రణాళికలు వేసినట్లు ప్రకటించింది. వింటర్ కార్యక్రమంలో భాగంగా మార్చి 2024 నాటికి దేశీయ-అంతర్జాతీ నెట్‌వర్క్‌కు 400కంటే ఎక్కువ వారపు విమానాలను జోడించాలని భావిస్తున్నట్లు ఎయిర్ ఇండియా తెలిపింది. ఈ ఏడాది శీతాకాలపు షెడ్యూల్ అక్టోబర్ 29 నేంచి వచ్చే ఏడాది మార్చి 30వరకు అమల్లో ఉంటుంది. రాబోయే ఆరు నెలల్లో ప్రతిపాదిత కొత్త ఎయిర్‌క్రాఫ్ట్ ఇండక్షన్ ఆధారంగా, ఎయిర్ ఇండియా అనేక దేశీయ మార్గాల్లో200 వారానికి పైగా విమానాలను, అంతర్జాతీయ నెట్‌వర్క్‌లో 200 వారానికి పైగా విమానాలను జోడించాలని లక్ష్యంగా పెట్టుకుంది. వీటిలో 80కి పైగా వారపు విమానాలు ఇప్పటికే సర్వీసులు అందజేస్తున్నాయి. ఇప్పటి నుంచి మార్చి 2024 మధ్య కాలంలో ఎయిర్ ఇండియా 30 కంటే ఎక్కువ వైడ్-బాడీ, నారోబాడీ విమానాలను తన ఫ్లీట్‌లో చేరుకోవాలని భావిస్తున్నట్లు విమానాలు ఉండనున్నాయి. అలాగేఎయిర్ ఇండియా ఈ ఏడాది ఎయిర్ బస్, బోయింగ్ నుంచి 470 కొత్త విమానాలను ఆర్డర్ చేసింది.



# పర్సనల్ లోన్స్‌పై పెరిగిన ఆర్‌బిఐ నిఘా

**న్యూఢిల్లీ, నవంబర్ 4:** దేశంలో ప్రస్తుతం ప్రజల్లో డబ్బును దాచుకోవటం కంటే రుణాలు తీసుకుంటున్న ధోరణి పెరుగుతోంది. ఇటీవల వెలువడిన అనేక నివేదికలు సైతం ఇదే విషయాన్ని చెబుతున్నాయి. ప్రస్తుతం పెరుగుతున్న మొండి బకాయిలపై రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కొంత ఆందోళనగా ఉంది. అయితే ఈ క్రమంలో మధ్య, చిన్న విలువలు కలిగిన పర్సనల్ లోన్స్‌పై ఎక్కువ నిఘా ఉంచాల్సిందిగా ట్రాన్స్ యూనియన్ సిఐబిఐఎల్ నివేదిక నొక్కి చెప్పింది. జనవరి 2022 నుంచి జూన్ 2023 మధ్యకాలంలో మొత్తం రిటైల్ రుణాల్లో నాలుగింట ఒక వంతు చిన్న పర్సనల్ లోన్స్ ఉన్నాయని వెల్లడించింది. ఈ రుణాల్లో ఎక్కువ భాగం రూ.50,000 కంటే తక్కువ విలువైవిగా పేర్కొనటం జరిగింది. ఇదే క్రమంలో జూన్ 2023 త్రైమాసికంగా చిన్న పర్సనల్ లోన్స్ విభాగంలో కొత్త రుణాలు తీసుకున్న సగానికి పైగా కస్టమర్లు ఇప్పటికే నాలుగు రుణాలను కలిగి ఉన్నట్లు వెల్లడైంది. గత నెలలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ ఆర్థిక స్థిరత్వానికి సంబంధించిన నష్టాలను ప్రస్తావిస్తూ సెక్యూర్డ్ రుణాలపై మరింత శ్రద్ధ వహించాలని బ్యాంకులను కోరారు. ఇందులో భాగంగా రుణ సంస్థలు తమన అంతర్గత పర్యవేక్షణ మేకానిజమ్‌లను బలోపేతం చేయాలని సూచించారు. దీనివల్ల ఇబ్బందుల్లో పడకుండా ముందుగానే నియంత్రించవచ్చని సూచించారు. పర్సనల్ లోన్స్, క్రెడిట్ కార్డ్‌లు మినహా అన్నిరకాల రుణ డిఫాల్ట్‌లలో మెరుగదల ఉన్నట్లు తాజా డేటా వెల్లడించింది. వ్యక్తిగత రుణాలలో డిఫాల్ట్ ఖాతాలు గత సంవత్సరం 0.44 శాతం నుంచి 0.84 శాతానికి పెరిగాయి. క్రెడిట్ కార్డ్ డిఫాల్ట్‌లు 1.46 శాతం నుంచి 1.63 శాతానికి పెరిగాయి. అయితే ఆస్తి డిఫాల్ట్‌లపై రుణం మెరుగుపడి 3.19శాతం నుంచి 2.18 శాతానికి తగ్గింది.




# రెండు బ్యాంకులకు ఆర్‌బిఐ పెనాల్టీ

**న్యూఢిల్లీ, నవంబర్ 4:** దేశంలో బ్యాంకింగ్ విధానాన్ని పూర్తిగా రెగ్యులేట్ చేసే రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నిరంతర పర్యవేక్షిస్తూనే ఉంది. ఈ క్రమంలో నిబంధనలు ఉల్లంఘిస్తున్న బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలపై కఠిన చర్యలను తీసుకుంటోంది. తాజాగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఫెడరల్ బ్యాంక్, కొసమట్టం ఫైనాన్స్, మెర్సిడెస్ బెంజ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియాలపై భారీ మొత్తంలో పెనాల్టీని విధించినట్లు ప్రకటించింది. కొన్ని రెగ్యులేటరీ నిబంధనలను పాటించనందుకు ప్రభుత్వ యాజమాన్యంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్‌పై రూ.72లక్షలు, ప్రైవేట్ రంగ ఫెడ రల్ బ్యాంక్‌పై రూ.30లక్షలు చొప్పున జరిమానా విధించింది. అలాగే కేవైసీ నిబంధనలు పాటించనందుకు సెంట్రల్ రిజర్వ్‌బ్యాంక్ మెర్సిడెస్-బెంజ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా ప్రైమేట్ లిమిటెడ్‌పై జరిమానా విధించింది. ఎన్‌బిఎఫ్‌సిలపై కూడా జరిమానా రిజర్వ్ బ్యాంక్ కొసమట్టమ్‌కు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ కొన్ని నిబంధనలు పాటించిందుకు జరిమానా విధించింది. వ్యవస్థాత్మకంగా ముఖ్యమైన నాన్-డిపాజిట్ టేకింగ్ కంపెనీలు, డిపాజిట్ టేకింగ్ కంపెనీలు (రిజర్వ్‌బ్యాంక్) మార్గదర్శకాలు 2016 ప్రకారం కొట్టా ఫైనాన్క్స లిమిటెడ్ రూ.13.38 లక్షల జరిమానా విధించబడింది. రిజర్వ్‌బ్యాంక్ అధికారిక ప్రకటన ప్రకారం పంజాబ్ నేషన్ బ్యాంక్ రుణాలపై వడ్డీ రేటు, కస్టమర్ సేవకు సంబంధించిన కొన్ని కేవైసీ నిబంధనలను ఉల్లంఘించింది. రెగ్యులేటరీ సమ్మతిలో లోపాలపై పెనాల్టీ ఆధారపడి ఉంటుందని రిజర్వు బ్యాంక్ పేర్కొంది.




వాణిజ్యం

# ఇన్ఫోసిస్‌లో సైబర్ దాడుల కలకలం

**వాషింగ్టన్,నవంబర్ 4:** ప్రముఖ టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్‌లో కలకలం రేగింది. నవంబర్ 3న అమెరికా ఇన్ఫోసిస్ యూనిట్ 'ఇన్ఫోసిస్ మెకాకామిష్ సిస్టమ్స్‌లో సైబర్ దాడి జరిగినట్లు తెలుస్తోంది. దీంతో సంస్థలోని కొన్ని యాప్స్, కంప్యూటర్ల తీరు సరిగా లేదని తెలిపింది. అయితే, సంస్థలో ఏం జరిగిందనే అంశంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సమస్యను పరిష్కరించడానికి సైబర్ సెక్యూరిటీ కంపెనీతో కలసి పనిచేస్తున్నామని, సిస్టమ్‌లు, డేటాపై ఎంతమేరకు ప్రభావం చూపిందనే అంశంపై దర్యాప్తు చేస్తున్న ఇన్ఫోసిస్ వెల్లడించింది. 'డేటా రక్షణ, సైబర్ సెక్యూరిటీ మాకు అంత్యంత ముఖ్యమైనవి. మేము దీన్ని పరిష్కరించడానికి ప్రముఖ సైబర్ సెక్యూరిటీ ఉత్పత్తుల ప్రొవైడర్‌తో కలిసి పని చేస్తున్నాము. సిస్టమ్‌లు, డేటాపై ఎలంటి ప్రతికూల ప్రభావం ఏర్పడే అవకాశం ఉందనే అంశాన్ని నిర్ధారించేందుకు స్వతంత్ర దర్యాప్తును కూడా ప్రారంభించాము అని కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఇన్ఫోసిస్ పేర్కొంది.




# అంబానీకి మరోసారి బెదరింపులు

**ముంబై, నవంబర్ 4:** ముఖేష్ అంబానీకి బెదరింపులు మెయిల్స్ కొనసాగుతున్నాయి. గతంలో మాదిరిగానే మాదిరిగానే అక్టోబర్ 31, నవంబర్ 1న మరో రెండు మెయిల్స్ వచ్చాయని పోలీసులు వెల్లడించారు. ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ బెదరింపులు మెయిల్స్ కొనసాగుతున్నాయి. అడిగినంత ఇవ్వకపోతే తీవ్ర పరిమాణాలు ఎదుర్కోవాల్సి వస్తుందంటూ తాజాగా ఆ మెయిల్స్‌లో నిందితుడు పేర్కొన్నాడు. గతంలో మెయిల్ చేసిన షాదాబ్ ఖాన్ అనే వ్యక్తిన ఉంచి ఈసారి కూడా మెయిల్స్ వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. అక్టోబర్ 31న ఈ రెండు మెయిల్స్ వచ్చినట్లు తెలిపారు. ముఖేష్ అంబానీకి తొలుత అక్టోబర్ 27న ఓ మెయిల్ వచ్చింది. రూ.29 కోట్లు ఇవ్వాలని, లేకపోతే అంబానీని అంత మొందిస్తామని అందులో నిందితుడు పేర్కొన్నాడు. ఆ తర్వాత మరో రెండు సందర్భాల్లోనూ ఈ తరహా మెయిల్స్ వచ్చాయి. తొలుత రూ.20కోట్లు ఇవ్వాలని పేర్కొన్న నిందితుడు, ఆ మొత్తాన్ని దుండగుడు పెంచుకుంటూ పోతున్నాడని పోలీసులు తెలిపారు. ముఖేష్ అంబానీ సెక్యూరిటీ ఇన్‌ఛార్జి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుర్తు తెలియని వ్యక్తిపై ముంబై పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. గతేడాది సైతం ఇలా అంబానీని, ఆయన కుటుంబాన్ని అంత మొందిస్తామంటూ గుర్తు తెలియని వ్యక్తులు రిలయన్స్ ఫౌండేషన్ నిర్వహిస్తున్నా హాస్పిటల్‌కు ఫోన్ చేసి బెదిరించారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.